ముహూర్తం

శ్రీ విళంబి నామ సంవత్సరం, ఉత్తరాయణం,
హేమంత ఋతువు, పుష్యమాసం;
తిథి: బహుళ ఏకాదశి రా.7.15 వరకు,
అనంతరం ద్వాదశి; నక్షత్రం: జ్యేష్ఠ రా.8.58 వరకు,
అనంతరం మూల; అమృతకాలం: మ.12.05
నుండి 1.45 వరకు; వర్జ్యం: లేదు;
దుర్ముహూర్తం: ఉ.10.00 నుండి 10.48 వరకు,
తదుపరి మ.2.48 నుండి 3.36 వరకు;
రాహుకాలం: మ.1.30 నుండి 3.00 వరకు;
యమగండం: ఉ.6.00 నుండి 7.30 వరకు

Estd 1938

# ఆంధ్రప్రభ

www.prabhanews.com Journalism first!





సంపుటి: 64 • సంచిక: 17 • గురువారం 31 జనవరి 2019 • విజయవాడ • పేజీలు: 22 • వెల: 5.00 • Published from: Vijayawada | Kurnool | Hyderabad | Guntur | Rajahmundry | Visakhapatnam | Tirupati | Karimnagar | Suryapet | Anantapur | Nellore | Nizamabad


## విభజన హామీల సాధనకు

# అంతిమ పోరాటం!



- 1 నుండి 13 వరకు నిరసనలు
- 11న ఢిల్లీలో ఆందోళనలు
- 12న రాష్ట్రపతి కోవింద్‌తో భేటీ
- హోదా, విభజన హామీల సాధనకు ప్రత్యేక కమిటీ
- ఉద్యమకారులపై కేసుల ఎత్తివేత
- అఖిలపక్ష సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయాలు

**అమరావతి, ఆంధ్రప్రభ :** రాష్ట్రానికి ప్రత్యేకహోదా, విభజన హామీల సాధనకు హస్తినలో అంతిమపోరాటం చేయాలని, ఫిబ్రవరి 1వ తేదీ నుండి 13వ తేదీ వరకూ రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు, ఆందోళనలు చేపట్టాలని బుధవారం సచివాయలయంలో సీఎం చంద్రబాబు సారథ్యంలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అఖిలపక్ష సమావేశానికి ప్రధాన రాజకీయ పార్టీలు వైసీపీ, కాంగ్రెస్, బీజేపీ, జనసేన, వామపక్షాలు గైర్హాజరయ్యాయి. అయితే, ప్రత్యేక హోదా సాధన సమితి అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్, బీఎస్పీ, ఎస్పీ, ప్రజాశాంతి పార్టీ, నవతరం, ఆమ్ ఆద్మీ, సచివాలయ ఉద్యోగులు, ఎన్జీవోలు, గెజిటెడ్ అధికారులు, రెవెన్యూ సంఘాల నేతలు సమావేశంలో పాల్గొన్నారు. మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమైన ఈ సమావేశం రాత్రి 9 గంటల వరకు సుదీర్ఘంగా సాగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, భవిష్యత్ ప్రణాళిక కోసమే అఖిలపక్ష సమావేశం ఏర్పాటుచేసినట్లు చెప్పారు. రాజకీయ లబ్ధి చూసుకుని సమావేశానికి కొన్ని పార్టీలు హాజరు కాలేదేమోనన్నారు. తాను చేయాల్సిందంతా చేశానని, కేంద్ర ప్రభుత్వంపై వత్తిడికి ఇప్పటికే రెండుసార్లు అఖిపక్ష భేటీ నిర్వహించామని, హోదా సహా చట్టాల అంశాల అమలుకు విశ్వప్రయత్నాలు చేశామని తెలిపారు. లోటు బడ్జెట్‌లోభర్తీ చేయాల్సిన మొత్తం కూడా ఇంతవరకూ కేంద్ర ప్రభుత్వం సరిగా ఇవ్వలేదన్నారు. విభజన జరిగినప్పుడు రాజకీయ పక్షాలు వివిధ రకాల నిర్ణయాలు తీసుకున్నాయన్నారు. ప్రజా, ఉద్యోగ సంఘాలన్నీ రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాటాలు చేశాయన్నారు. ఒడిస్సా అభ్యంతరం లేదని చెప్పినా విశాఖకు రైల్వే జోన్ ఇవ్వకుండా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. పోర్టుల విషయంలో కూడా కేంద్రం లాభాలకే ప్రాధాన్యతనిచ్చిందన్నారు. కేంద్రం సహకరించి ఉంటే దేశాభివృద్ధికి మరింత భాగస్వాములయ్యేవారమని, సహకరించకపోగా ఏపీ ప్రజల పొట్టగొడుతున్నారంటూ ధ్వజమెత్తారు. 60 సంవత్సరాల శ్రమను వదులుకొని వచ్చిన ఏపీ ప్రజలను ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్రానికి లేదా అని ప్రశ్నించారు. ఏపీని ఆదుకోని కేంద్రానికి పన్నులెందుకు కట్టాలని ప్రశ్నించారు. ఏపీకి రావల్సిన హక్కుల సాధనలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. ఇది 5 కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవానికి సంబంధించిన విషయమని, ఎక్కడి దాకా అయినా వెళ్లి పోరాటం చేస్తామని సీఎం చంద్రబాబు ఉద్రేకంగా అన్నారు. మిగులు బడ్జెట్ రాష్ట్రాని కంటే ఏపీ రాష్ట్ర ఉద్యోగులకు ఎక్కువ ప్రయోజనాలు కల్పిస్తున్నామన్నారు. మంచి వృద్ధిరేటు సాధించి అన్ని రంగాల్లో విజయం సాధించగలిగామన్నారు. ఇది సమష్టి విజయమని చెప్పారు. హైదరాబాద్‌ను వదిలి రావడానికి ఉద్యోగులకు

3వ పేజీలో...

## ఎదురీతలోనూ

# ఎనలేని ప్రగతి!



- అధినేత అంకితభావమే కారణం
- ప్రామాణికత లేని విభజన
- ఆస్తుల పంపకాల్లోనూ అన్యాయమే
- కేంద్రం కలిసిరాకున్నా... మొక్కవోని విశ్వాసం
- అప్పులు అంటగట్టినా... అబ్బుర పరచే వృద్ధిరేటు
- ఆద్యంతం ఆకట్టుకున్న గవర్నర్ నరసింహన్ ప్రసంగం

**అమరావతి, ఆంధ్రప్రభ:** రాష్ట్రప్రభుత్వానికి కేంద్రం సహకరించకపోయినా స్పష్టమైన వృద్ధిరేటును నమోదు చేసుకోవడమే ఏపీ అభివృద్ధికి నిదర్శనమని రాష్ట్ర గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ పేర్కొన్నారు. "రాష్ట్ర పునర్విభజన చట్టం ఫలితంగా అనేక అంశాలు ఈ రోజు వరకూ నెరవేరలేదు.. విభజన రాష్ట్ర ప్రజలు అనేక కష్టాలకు గురిచేసింది. విభజనలో ఎటువంటి హేతుబద్ధత లేదు. ప్రజలతో వారి ప్రతినిధులతో సంప్రదింపులూ లేవు.. విభజన సమస్యలపై నేను మాట్లాడటం ఇదే తొలిసారి కాదు.. రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించడం కూడా ఇదే మొదటిసారి కాదు.. గత ఏడాది బడ్జెట్ సమావేశాల్లోనూ ఈ అంశాలను ప్రస్తావించిన విషయాన్ని గౌరవ సభ్యులకు గుర్తు చేస్తున్నానంటూ.." రాష్ట్ర

7వ పేజీలో...



## నేటి నుంచి పార్లమెంట్

- మోడీ ప్రభుత్వానికి చివరి బడ్జెట్
- పార్లమెంటు సమావేశాలకు సహకరించండి
- అఖిలపక్ష భేటీ నిర్వహించిన స్పీకర్
- ఏపీకి న్యాయం చేయాలని కోరిన టీడీపీ పక్ష నేత తోట నరసింహం



**న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ :** నేటి నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. బుధవారం ఉదయం 11 గంటలకు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో ఉభయ సభలనుద్దేశించి ప్రసంగించనున్నారు. అనంతరం సభ గురువారానికి వాయిదా పడనుంది. ఫిబ్రవరి 1, గురువారం కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. నరేంద్రమోడీ ప్రభుత్వానికి ఈ బడ్జెట్

3వ పేజీలో...



## 10న వస్తున్న ప్రధాని మోడీ

- 10న గుంటూరు, 16న విశాఖలో పర్యటన
- మూడు దఫాలుగా అమిత్‌షా రాక
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా వెల్లడి

**అమరావతి, ఆంధ్రప్రభ:** ప్రధాని నరేంద్ర మోడీ ఫిబ్రవరి నెలలో రెండుసార్లు రాష్ట్ర పర్యటనకు రానున్నట్లు భాజపా అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ తెలిపారు. ప్రధాని మోదీ 10న గుంటూరు, 16న విశాఖపట్టణంలో పర్యటించనున్నారన్నారని ఆయన వెల్లడించారు. అలాగే భాజపా జాతీయ అధ్యక్షుడు అమిత్ షా రాష్ట్ర పర్యటన కూడా ఖరారైందని, ఆయన 4న విజయనగరం, 21న రాజమండ్రి, 26న ఒంగోలు పట్టణాల్లో పర్యటించి శక్తికేంద్రాల నిర్వహకులతో ప్రత్యేకంగా సమావేశమవుతారని కన్నాచెప్పారు. విజయవాడలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కన్నా మాట్లాడుతూ రాష్ట్రంలోని 25 పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలోని

2వ పేజీలో...

## రియల్ భూమ్ తగ్గించాం!



- నోట్ల రద్దుతో యువతకు సొంతింటి కల సాకారం
- అందుబాటు ధరల్లో అందరికీ ఇళ్లు
- ఉడాన్‌తో సామాన్యులకు గగనయానం
- నాలుగున్నర ఏళ్లలో అద్భుత ప్రగతి సాధించాం
- సూరత్ పర్యటనలో ప్రధాని మోడీ

5 లో



## అంబానీ కోసం ఎయిర్‌ఫోర్స్‌నే అమ్మేశారు!

- ప్రధానిపై రాహుల్ తీవ్ర విమర్శలు

5 లో

## భూగర్భ బొగ్గు గనుల్లోకి మహిళలు!

- పనిచేసేందుకు అనుమతించిన కేంద్రం



**న్యూఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వం మరో కీలకమైన నిర్ణయం తీసుకుంది. భూగర్భ బొగ్గు గనుల్లో పనిచేసేందుకు మహిళలకు అనుమతి ఇవ్వాలని కార్మిక మంత్రిత్వశాఖ నిర్ణయించింది. భూగర్భ గనుల్లో పగటిపూట, ఓపెన్ కాస్ట్ గనుల్లో రోజంతా పని చేసే వెసులుబాటును మహిళలకు కల్పించనుంది. లింగసమానత్వం, మహిళలకు ఉద్యోగ అవకాశాలు పెంపొందించే లక్ష్యంతో మొదటిసారిగా ప్రభుత్వం ఈ నిర్ణయం

3వ పేజీలో...




## కోట్ల వరమా... కలవరమా!?

- కొత్త చేరికలతో సీమలో మారుతున్న సమీకరణలు
- ఆశావహుల్లో అసంతృప్తి సెగలు
- అధిష్టానాన్ని ఎదిరించలేని నైజం
- ఎన్నికల వేళ ఎటూ తేల్చుకోలేని గందరగోళం
- కోట్ల మూడు కోరికలతో ముంచుకొస్తున్న ముసలం
- కత్తిమీద సాము కానున్న కర్నూలు సీట్ల సర్దుబాటు
- చంద్రన్న తీర్పుకోసం ఎదురుచూపులు



3 లో



మొదటి రిజిస్ట్రేషన్ పొందిన ముప్పాళ్ల కల్పన దంపతులు

## ఏపీ 39 ఆన్‌రోడ్!

- దేశంలోనే తొలిసారిగా వాహనాలకు ఒకే సిరీస్
- ప్రారంభించిన మంత్రి అచ్చెన్నాయుడు

3 లో

## అమరావతిలో శ్రీనివాసం భూకర్షణం నేడే

- 7 ఎకరాల్లో రూ.150 కోట్లతో నిర్మాణం
- టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్



**తిరుపతి, ప్రభన్యూస్ బ్యూరో :** రాజధాని అమరావతిలో శ్రీవారి నూతన ఆలయ నిర్మాణార్థం జనవరి 31వ తేదీలోగా రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా భూకర్షణం, బీజావాపనం శాస్త్రోక్తంగా నిర్వహించనున్నట్లు టీటీడీ ఈవో అనిల్‌కుమార్‌సింఘాల్ వెల్లడించారు. అమరావతిలోని వెంకటపాళెంలో ఆలయ నిర్మాణ ప్రాంతంలో జరుగుతున్న ఏర్పాట్లను బుధవారం తిరుపతి జేఈవో పోలా భాస్కర్, సివిఎస్వో గోపినాథ్‌జెట్టితో కలిసి ఈవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవో మీడియాతో మాట్లాడుతూ గురువారం ఉదయం

2వ పేజీలో...

# అమరావతిలో శ్రీనివాసం

# భూకర్షణం నేడే



(మొదటిపేజీ తరువాయి)

9.15 నుండి 9.40 గంటల మధ్య మీన లగ్నంలో శాస్త్రోక్తంగా భూకర్షణం జరుగుతుందన్నారు. పదిరోజులపాటు వైదిక కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ఫిబ్ర వరి 10 నుండి ఆలయ నిర్మాణం ప్రారంభమవుతుందన్నారు. ముఖ్యమంత్రి ఆదేశా ల మేరకు సీఆర్డీఏ కేటాయించిన 25 ఎకరాల స్థలంలో 7 ఎకరాల్లో రూ. 150 కోట్ల వ్యయంతో రాతి కట్టడంతో శ్రీవారి ఆలయం నిర్మించనున్నట్లు తెలిపారు. టెండర్లు పూర్తయ్యాయని, రెండు సంవత్సరాల కాలంలో ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని వెల్లడించారు. మిగిలిన 18 ఎకరాల స్థలంలో మాస్టర్ ప్లాన్ రూపొందించి అభివృద్ధి పనులు చేపడతామన్నారు. ధర్మ ప్రచారంలో భాగంగా పెద్ద పట్టణాలు, పుణ్యక్షేత్రాల్లో ఆలయాల నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఇందులో భాగంగా హర్యానా రాష్ట్రం కురుక్షేత్రలో రూ. 34.60 కోట్లతో తమిళ నాడు రాష్ట్రంలోని కన్యాకుమారిలో రూ. 22.50 కోట్లతో శ్రీవారి ఆలయాలు నిర్మించామని తెలిపారు. ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో శ్రీవారి ఆలయ నిర్మాణానికి రూ. 7.5 కోట్లు కేటాయించామన్నారు. అదేవిధంగా విశాఖపట్నంలో రూ. 7.90 కోట్లతో, ఏజెన్సీ ప్రాంతాలైన శ్రీకాకుళం జిల్లా సీతంపేట, విజయనగరం జిల్లా పార్వతీపురం, తూర్పుగోదావరి జిల్లా రంప చోడవరం ప్రాంతాల్లో మొత్తం కలిపి రూ. 13.50 కోట్లతో శ్రీవారి ఆలయ నిర్మాణ పనులు జరుగుతున్నాయని చెప్పారు. చెన్నైలో రూ. 5.75 కోట్లతో శ్రీపద్మావతి అమ్మవారి ఆలయ నిర్మాణం జరుగుతోందన్నారు. భూకర్షణం కార్యక్రమం కోసం రాష్ట్రంలోని 13 జిల్లాల నుండి శ్రీవారి సేవకులు, భజనమండళ్ల సభ్యులు, భజన కళాకారులు పాల్గొంటున్నారన్నారు. భూకర్షణం కార్యక్రమాన్ని భక్తులందరూ వీక్షించేలా స్క్రీన్లు ఏర్పాటు చేశామన్నారు. అంతకు ముందు టీటీడీ తిరుపతి జేఈవో పోలా భాస్కర్ మీడియాతో మాట్లాడుతూ భూకర్షణం కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. బుధవారం చతుర్వేద పారాయణం, గోపూజ, శ్రీవారి నూతన ఆలయ ప్రదేశంలో వాస్తుహోమం, యాగశాల కార్యక్రమాలు జరిగాయన్నారు. గురువారం ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 12.30 గండల వరకు శ్రీనివాసకళ్యాణం వైభవంగా జరగనుందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, లోక కళ్యాణం కోసం ఫిబ్రవరి 7 నుంచి 10వ తేదీవరకు అష్టోత్తర శతకుండాత్మక శ్రీనివాస మహాయాగ కార్యక్రమాలు నిర్వహిస్తారని వివరించారు. కార్యక్రమంలో టీటీడీ చీఫ్ ఇంజనీర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్ఈలు వెంకటేశ్వర్లు, రాములు, డిఎఫ్ఓ ఫణికుమార్ నాయుడు, ఎస్టేట్ ఆఫీసర్ విజయసారథి, డిప్యూటీ ఈవో రాజేంద్రుడు పాల్గొన్నారు.





## ఆంధ్ర జాతీయ విద్యాపరిషత్ ఆస్తుల అన్యాక్రాంతం

- ఏటా రూ. కోటి ఆదాయం కోల్పోతున్న విద్యా సంస్థ
- ఆస్తులు స్వాధీనం చేసుకోవాలని సీఎంకు మధు లేఖ



**అమరావతి, ఆంధ్రప్రభ:** మచిలీపట్నంలోని ఆంధ్ర జాతీయ విద్యా పరిషత్ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని, ఆ సంస్థలో జరుగుతున్న అవినీతిపై విచారణ జరిపించాలని సీపీఎం రాష్ట్రకార్యదర్శి పెనుమల్లి మధు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఒక లేఖ రాశారు. స్వదేశీ విద్యను ప్రోత్స హించడానికి నాటి స్వాతంత్ర్య పోరాట యోధులు కోపల్లి హను మంతరావు, ముట్నూరు కృష్ణారావు, డా. గోకరాజు పట్టాభి సీతారామయ్యలు 1910లో మచిలీపట్నంలో ఆంధ్ర జాతీయ కళాశాలను స్థాపించారన్నారు. అనేక కష్టనష్టాలకు ఓర్చి ఆంధ్ర జాతీయ విద్యా పరిషత్ అనే విద్యా సంస్థను ఏర్పాటు చేశారని, ఈ సంస్థ గాంధీ, అనిబిసెంట్, బిపిన్ చంద్రపాల్, సర్వేపల్లి రాధాకృష్ణలాంటి ప్రముఖుల ప్రశంసలు అందుకుందని మధు గుర్తు చేశారు.

అలాంటి ప్రతిష్ఠ కలిగిన ఈ కళాశాల మారిన పరిస్థితుల్లో అక్రమార్కుల బారిన పడిందని, ఆ సంస్థ ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విద్యాసంస్థకు 34 ఎకరాల కళాశాల ప్రాంగణంతో పాటు 257 ఎకరాల వ్యవసాయ భూమి ఉందని, వీటి ద్వారా ఏటా రూ. కోటి ఆదాయం వస్తుందని అయితే ఈ డబ్బును కళాశాల అభివృద్ధికి ఖర్చు చేయడం లేదని వారు ఆరోపించారు.

ఇలాంటి పరిస్థితుల్లో జాతీయ విద్యాపరిషత్ ఆధ్వర్యంలో నడపబడుతున్న విద్యాసంస్థలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ముఖ్యమంత్రికి రాసిన లేఖలో మధు విజ్ఞప్తి చేశారు.

# 10న వస్తున్న ప్రధాని మోడీ

(మొదటిపేజీ తరువాయి)

శక్తి కేంద్రాల నిర్వాహకులతో అమిత్ షా సమావేశం కానున్నట్లు పేర్కొన్నారు. తొలి రోజు శ్రీకాకుళం జిల్లాలో ప్రారంభమయ్యే బస్సు యాత్రను అమిత్ షా ప్రారంభిస్తారని చెప్పారు.

### బాబుకు భయమెందుకు?

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యక్తులు, వ్యవస్థలకు భయపడుతున్నారని కన్నా ఆరోపించారు. ఏ తప్పు చేయనప్పుడు తాను హైకోర్టులో వేసిన పిటిషన్‌కు భయపడాల్సిన అవసరం ఏముందని ఆయన ప్రశ్నించారు. కియా మోటార్ల పరిశ్రమ ప్రారంభోత్సవ సమయంలో కూడా చంద్రబాబు పాత అబద్ధాలనే వల్లెవేసినట్లు చెప్పారు. ప్రత్యేక ప్యాకేజీకి అంగీకరించిన సమయంలో హోదాపై ఆందోళనను వ్యతిరేకించిన మంత్రి లోకేష్ మాటలను ఒక్కసారి మననం చేసుకోవాలని కన్నా హితవు పలికారు. ప్యాకేజీకి అంగీకరించడం వలనే కియా మోటార్ల పరిశ్రమ, ఉపాధి హామీ కింద రూ. 16వేల కోట్ల నిధులు వచ్చాయంటూ అప్పట్లో లోకేష్ చెప్పినట్లుగా పత్రికల్లో ప్రచురితమైన కథనాలను చూపించారు. పోలవరం ప్రాజెక్టుకు వంద శాతం



కేంద్రం నిధులు ఇస్తుంటే ప్రభుత్వ, ప్రజల సొమ్ముతో గ్రామీణ ప్రాంత రైతులను తీసుకెళ్లి తానే నిర్మిస్తున్నట్లు చంద్రబాబు నాయుడు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారంటూ మండిపడ్డారు.

కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం లక్షల కోట్ల నిధులను రాష్ట్రానికి ఇస్తుంటే తనదైన శైలిలో దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇటీవల కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ చేసిన సవాల్‌కు స్పందించకపోవడాన్ని బట్టే సీఎం చిత్తశుద్ధి స్పష్టమవుతోందని చెప్పారు. అఖిలపక్ష సమావేశానికి అన్ని రాజకీయ పార్టీలు దూరంగా ఉండటాన్ని బట్టే చంద్రబాబు నాయుడు విశ్వసనీయత ఏపాటిదో స్పష్టమవుతోందని కన్నా పేర్కొన్నారు. ప్రత్యేకహోదా ముగిసిన అధ్యాయమని చెప్పిన కన్నా, రాష్ట్ర విభజన సమయంలో మాదిరిగానే ప్రజలను వంచించేందుకు బంద్‌లు, ధర్నాల పేరిట కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నట్లు ఆరోపించారు.

### నిఘా పెడతాం

కేంద్రం విడుదల చేసే నిధులు దుర్వినియోగం కాకుండా బీజేపీ నిఘా పెడుతుందని జాతీయ అధికార ప్రతినిధి, రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు హెచ్చరించారు. గతంలో మాదిరి కాకుండా కరవుకు కేంద్రం ఇచ్చిన రూ.900 కోట్లనైనా సక్రమంగా వినియోగించాలని ఆయన అన్నారు. ఎక్కడ ఖర్చు పెట్టారో చెప్పకుండా వినియోగ పత్రాలు ఇస్తామంటూ డ్రామాలు ఆడటం బాబుకు సహజమేనని, ఇకపై కేంద్ర ప్రభుత్వ శాఖలకు లేఖలు రాయడంతో పాటు తాము కూడా నిఘా పెట్టనున్నామన్నారు. విలేకరుల సమావేశంలో బీజేపీ ఉపాధ్యక్షుడు తురగా నాగభూషణం, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సునీల్ ఇస్కా, కోశాధికారి సన్యాసిరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉపరాష్ట్రపతికి ఢిల్లీ ఆంధ్రా స్కూల్ టీచర్ల కృతజ్ఞతలు

- వెంకయ్యనాయుడు చొరవతో 46 పోస్టుల క్రమబద్ధీకరణ



**న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ:** ఢిల్లీలోని తెలుగువారికి నాణ్యమైన విద్యాబోధన అందజేయాలన్న ఉద్దేశంతో ఏర్పాటైన ఆంధ్రా ఎడ్యుకేషన్ సొసైటీకి చెందిన పాఠశాలల్లో 46 మంది ఉపాధ్యాయుల పోస్టులను క్రమబద్ధీకరించడంలో చొరవ చూపిన భారత ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడుకు వారంతా కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం ఉపరాష్ట్రపతిని ఆయన నివాసంలో కలుసుకున్న ఆంధ్రా ఎడ్యుకేషన్ సొసైటీ పాలకమండలి సభ్యులు, 46 మంది ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ పోస్టుల క్రమబద్ధీకరణను ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ ఆమోదించారని తెలిపారు. ఈ విషయంలో వెంకయ్యనాయుడు చొరవ మరువరానిదని హర్షాతిరేకలు వ్యక్తం చేశారు. ఈ చర్యతో ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన రూ. 3కోట్ల జీతాలను ఇక నుంచి ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వమే అందజేస్తుందని వెల్లడించారు. రెగ్యులరైజ్ చేసిన 46 మంది ఉపాధ్యాయుల్లో 10 మంది తెలుగువారున్నారని, వారిలో ఐదుగురు తెలుగు భాషా బోధకులని తెలిపారు. గత 10 నెలలుగా పెండింగ్‌లో ఉన్న ఈ అంశం గురించి తాము వెంకయ్య నాయుడు దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందిస్తూ ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌తో మాట్లాడి అవసరమైన అనుమతులు ఇప్పించారని వివరించారు.

ఈ సమస్య పరిష్కారం అయినందుకు సంతోషం వ్యక్తం చేసిన ఉపరాష్ట్రపతి, దేశ రాజధాని ఢిల్లీలో నివసిస్తున్న తెలుగు వారికి సేవలు అందించేందుకు 70 ఏళ్ళ క్రితం దుర్గాభాయ్ దేశ్‌ముఖ్ స్థాపించిందని గుర్తుచేస్తూ, సొసైటీ సభ్యులకు అభినందనలు తెలిపారు.

దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఇక్కడ ఉన్నారని, వారికి విలువలతో కూడిన విద్యను అందించడంతో పాటు, మాతృభాషను ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమానికి ఆంధ్రా ఎడ్యుకేషన్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎమ్.ఆర్. మూర్తి, ప్రధాన కార్యదర్శి కే. ఈశ్వర ప్రసాద్, పాలక మండలి సభ్యులు మరియు టీచర్లు హాజరయ్యారు. మొత్తం 7,800 మంది విద్యార్థులు, 300 మంది ఉపాధ్యాయులతో దేశరాజధానిలో ఆంధ్రా ఎడ్యుకేషన్ సొసైటీ 5 విద్యాసంస్థలను నిర్వహిస్తోంది.

# కేంద్రం పథకాల వల్లే నవ్యాంధ్రకు అవార్డులు

- బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు



**అమరావతి, ఆంధ్రప్రభ:** గవర్నర్‌ప్రసంగం వాస్తవాలకు దూరంగా ఉందని బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు మండిపడ్డారు. బుధవారం శాసనసభలో గవర్నర్ ప్రసంగం ముగిసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ గవర్నర్ ప్రసంగం ప్రారంభ సమయంలో సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్లు అనే ఎన్టీఆర్ మాట ప్రస్తావించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రసంగంలో ఆమాట తొలగించి మాట్లాడితే గవర్నర్ హోదాకు హుందాగా ఉండేదన్నారు. గవర్నర్ మాట్లాడిన 99అంశాల్లో కేంద్రం సహకరిస్తుందనేది తేటతెల్లమైందని అన్నారు. కేంద్రం ద్వారా ఉపాధి హామీ, పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, విద్యా, హెల్త్ ఇలా అన్ని అంశాల్లో కేంద్రం అవార్డులు వస్తున్నాయని టిడిపి నేతలే చెబుతున్నారని, కానీ కేంద్రం ఏమీ చేయటం లేదని ముఖ్యమంత్రి చెప్పడం అసత్యమని, కేంద్ర పథకాలను రాష్ట్రంలో అమలుచేయటంతోనే అవార్డులు వస్తున్నాయని సోము వీర్రాజు స్పష్టంచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కాపుల విషయంలో జీరోగా మిగిలిపోతారని, మోదీ అగ్రవర్ణ పేదలకు చేసిన చట్టంలో 5శాతం కాపులకు ఇచ్చేవిధంగా రేపు అసెంబ్లీలో తీర్మానం చేస్తే ఆ ఘనత మోడీదేనన్నారు. ఒకవేళ కాపులను బీసీ-ఎఫ్‌లో చేర్చితే అది చంద్రబాబు ఖ్యాతి అవుతుందన్నారు.

### తప్పుల తడక..!: బీజేపీ ఎమ్మెల్సీ మాధవ్



గవర్నర్ ప్రసంగం తప్పుల తడకగా ఉందని, కేంద్రం మోసం చేసింది, కుట్రలు చేసిందన్న మాటలు వాడటం బాధాకరమని బీజేపీ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్ అన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా కేంద్రం రాష్ట్రానికి రూ.20వేల కోట్లు ఇచ్చిందని, వీటితోపాటు 2014-18 వరకు రూ.1.58లక్షల కోట్లు రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చిందన్నారు. కాపులను బీసీల్లో చేర్చుతామని వాళ్లకు ఇచ్చిన హామీని నెరవేర్చలేదని, కాపులతోపాటు ఎస్సీ, ఎస్టీ బీసీ వర్గాలను మభ్యపెట్టే విధంగా చేశారని ఆగ్రహించారు.

# అవసరం కోసం అఖిలపక్షమా?

- చంద్రబాబుకు వైకాపా నేత పేర్ని సూటి ప్రశ్న

**అమరావతి, ఆంధ్రప్రభ :** రాష్ట్రం సమస్యలు ఎదుర్కొంటున్న సమయంలో గానీ, కీలక నిర్ణయాలు తీసుకునేప్పుడుగానీ అఖిలపక్షం ఏర్పాటు చేయకుండా ఇప్పుడు అఖిలపక్షాన్ని పిలవడంలో ఆంతర్యమేమిటని, అసలు అఖిలపక్షాన్ని ఏర్పాటుచేసే అర్హత చంద్రబాబుకు ఉందా అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పేర్ని నాని ప్రశ్నించారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, 2014లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి నేటి వరకూ ఎన్నడూ లేని కొత్త వరవడిని ప్రవేశపెట్టి ప్రజల తనను వెలివేస్తారనే ఉద్దేశంతో చంద్రబాబు ప్రత్యేక హోదాపై అఖిలపక్షాన్ని ఏర్పాటుచేసి దానికి ఎవరూ రాకపోతే విపరీత వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. వైయస్ జగన్‌మోహన్ రెడ్డి జైల్లో కూర్చోడానికైనా ఇష్టపడతారుగానీ, అఖిలపక్షానికి రావడంలేదని అంటున్నారన్నారు.

రాజధానికి పేరు పెట్టే సమయంలోనూ, ఎక్కడ పెట్టాలని నిర్ణయించే సమయంలోనూ అఖిలపక్షాన్ని ఎందుకు పిలవలేదని పేర్ని ప్రశ్నించారు. అఖిలపక్షం అవసరమున్నప్పుడు ఏర్పాటు చేయకుండా ఫిబ్రవరి 25 తరువాత ఎన్నికల నోటిఫికేషన్ వస్తున్న తరుణంలో రాజకీయ అవసరం కోసమే ఏర్పాటుచేశారని విమర్శించారు. ఈ పరిస్థితుల్లోనే రాష్ట్రంలోని అన్ని



రాజకీయ పార్టీలు ఈ అఖిలపక్షాన్ని బహిష్కరించాయన్నారు. రానున్న రోజుల్లో తెలుగుదేశం ప్రభుత్వాన్ని ప్రజలు కూడా బహిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు.





# తెలంగాణలో ప్రతిపక్షాల బలం పెరిగింది

- ఎన్నికలు ముందు సర్వే ఫలితాలు చెప్పను
- తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వీవీప్యాట్ స్లిప్పులు లెక్కించాలి
- చంద్రబాబు సహా అందరినీ కలుస్తా
- మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్



**న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ:** తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో ప్రతిపక్షాల బలం పెరిగిందని మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ఓటింగ్‌తో పోల్చి చూస్తే ఈ ఎన్నికల్లో విపక్షాలు మెరుగయ్యాయని అభిప్రాయపడ్డారు. బుధవారం ఆయన ఏపీ భవన్‌లో విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌పై అనేక అనుమానాలున్నాయని అన్నారు. ప్రజల అనుమానాలను నివృత్తి చేసేందుకు వీవీ ప్యాట్లను లెక్కించాలని డిమాండ్ చేశారు. మరోవైపు రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ముందస్తు సర్వే ఫలితాలను ప్రకటించనని స్పష్టం చేశారు. ఎవరు ఒత్తిడి చేసినా ఫలితాలు వెల్లడించనని తేల్చిచెప్పారు. తెలంగాణలో వచ్చిన ఫలితాలపై చాలా విశ్లేషణ చేశానని, కొందరు ఈవీఎంలు టాంపరింగ్ చేశారని ఆరోపిస్తున్నారని చెప్పారు. అయితే పోలింగ్ శాతం చెప్పటానికి ఈసీకి ఎందుకు చాలా సమయం పట్టిందని ప్రశ్నించారు. ఈ అంశంలో అనుమానాలు తొలగించేందుకు ఎన్నికల సంఘం వీవీప్యాట్లను లెక్క పెట్టాలని డిమాండ్ చేశారు. పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీకంటే, విపక్షాల సీట్ల శాతం కంటే ఓట్ల శాతం చాలా పెరిగిందని విశ్లేషించారు. తాను ఎవరి ఒత్తిడితోనో అబద్ధాలు చెప్పడం లేదన్నారు. ఎన్నికల్లో అన్ని సరిగ్గానే జరిగాయని రుజువు చేస్తే క్షమాపణ చెప్తానని అన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వచ్చిన తరువాత పంచాయితీ ఎన్నికల్లో పార్టీలే ఉండవని అన్నారనీ, అయితే అలా జరుగలేదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ని చాలా సందర్భాల్లో కలిశానని, అందరితోనూ కలుస్తానని అన్నారు. తిరిగి రాజకీయాల్లోకి వస్తే తప్పకుండా అందరికి చెప్తానని అన్నారు. తాను తెలంగాణ నుండి పోటీ చేసే అవకాశం ఉందని, దానిఇరి ఇప్పటికీ కట్టుబడి ఉన్నానని అన్నారు.

# ప్రజల సంతృప్తే ప్రభుత్వ లక్ష్యం

- మంత్రి ఎన్ఎండీ ఫరూక్



**అమరావతి, ఆంధ్రప్రభ:** రాష్ట్ర ప్రజల సంతృప్తి, సంక్షేమమే లక్ష్యంగా టీడీపీ ప్రభుత్వం దేశానికే ఆదర్శవంతమైన సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పేర్కొన్నారు. బుధవారం వెలగపూడిలోని అసెంబ్లీ వేదికగా రాష్ట్ర గవర్నర్ నరసింహన్ చేసిన ప్రసంగంపై ఆయన స్పందిస్తూ గత నాలుగున్నర సంవత్సరాలుగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పాలన గురించి గవర్నర్ వివరించి చెప్పడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల సర్వతోముఖాభివృద్ధి చిత్తశుద్ధితో కృషి చేస్తున్న టీడీపీ ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.1.15 లక్షల కోట్లను సంక్షేమానికి ఖర్చు చేసిందన్నారు. ముఖ్యంగా మైనారిటీల సమగ్రాభివృద్ధికి పెద్దపీట వేస్తూ మునుపెన్నడూ లేని విధంగా రూ.1,101.90 కోట్లను గత ఏడాది కేటాయించడం జరిగిందని, అలాగే మైనారిటీలకు ప్రత్యేక సబ్‌ప్లాన్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం జరిగిందన్నారు.

# ఓర్వలేకే విమర్శలు : విప్ పల్లె



**అమరావతి, ఆంధ్రప్రభ:** కేంద్రం సహాయ నిరాకరణ చేస్తున్నా మొక్కవోని ధైర్యంతో అభివృద్ధి, సంక్షేమాలే లక్ష్యాలుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతర శ్రమతో నవ్యాంధ్రను అభివృద్ధిపథంలో పరుగులు పెట్టిస్తున్న వైనాన్ని చూసి ఓర్వలేక వైసీపీ, బీజేపీలు చౌకబారు విమర్శలకు దిగుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వ విప్ పల్లె రఘునాథరెడ్డి బుధవారం తెలియజేశారు. రెండంకెల వ్యవసాయ వృద్ధిరేటుతో, ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో దేశంలోనే నెంబర్ వన్‌గా ఉంటున్న ఏపీవైపు యావత్ ప్రపంచం చూస్తోందన్నారు. గవర్నర్ చేసిన ప్రసంగానికి వక్రభాష్యాలు చెబుతూ లక్షల జీతాలను తీసుకొంటూ చట్టసభలకు రాని వైసీపీ నేతలు, హోదాను, విభజన హామీలపై కేంద్రాన్ని నిలదీయలేని రాష్ట్ర బీజేపీ నేతలు చేస్తున్న ఆరోపణలకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని తెలిపారు.

# రైతులను దగా చేసిన మోడీ

- ఏపీ రైతు సంఘం

**అమరావతి, ఆంధ్రప్రభ:** గత లోక్‌సభ ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే రైతులకు మేలుచేసే వ్యవసాయ శాస్త్ర వేత్త స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేయడంతోపాటు ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటుచేస్తామన్న ప్రధాని మోడీ ఆ వాగ్దానాలను తుంగలో తొక్కారని ఏపీ రైతు సంఘం మండిపడింది. నవ్యాంధ్రకు ప్రత్యేక హోదా కల్పిస్తామని ఇచ్చిన హామీని ఎలా విస్మరించారో విభజన హామీలన్నింటిని కూడా మోడీ ప్రభుత్వం అదే విధంగా అమలు చేయకుండా తెలుగు ప్రజలను దగా చేసిందని ఏపీ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కె.వి.వి.ప్రసాద్ ధ్వజమెత్తారు. కిసాన్ సభ జాతీయ ఉపాధ్యక్షుడు రావుల వెంకయ్య, రైతు సంఘం నేత పి.రామచంద్రయ్యతో కలసి బుధవారం ఆయన ఈ మేరకు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. ఈ నేపథ్యంలో ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా ఫిబ్రవరి 1వ తేదీన నిర్వహిస్తున్న బంద్ కు తమ సంఘం మద్దతునిస్తోందని, రాష్ట్రానికి అన్యాయం చేసిన మోడీ ప్రభుత్వాన్ని, బీజేపీని వచ్చే ఎన్నికల్లో రాష్ట్రప్రజలు తిరస్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# అలిపిరి వద్ద ఉద్రిక్తత

ఆంధ్ర ప్రత్యేక హోదా కోసం ఓ మహిళ బ్లేడ్‌తో కోసుకున్న వైనం



**తిరుపతి, ప్రభ న్యూస్ బ్యూరో:** తిరుపతికి చెందిన దేవిరెడ్డి పద్మావతి అనే మహిళ బుధవారం తిరుపతి అలిపిరి వద్ద ప్రత్యేక హోదా కోసం తన చేతిని బ్లేడ్‌తో కోసుకుని గాయప రచుకుంది. ఈ సంఘటన ప్రచార మాధ్యమాల్లో ప్రాధాన్యతను సంతరించుకుంది. వాస్తవానికి ఈమె గతంలో కూడా అలిపిరివద్ద ప్రత్యేక హోదా కోసం పొర్లుదండాల కార్యక్రమం చేపట్టారు. ఇదిలా వుండగా బుధవారం అలిపిరి వద్దవున్న గరుడాళ్వార్ విగ్రహం వద్ద ప్రత్యేక హోదా పేరుతో మట్టికుండ, నీళ్లతో ప్రదర్శన చేశారు. అటుతర్వాత తిరుపతి ఎమ్మెల్యే సుగుణమ్మ అల్లుడు సంజయ్ ఆ ప్రాంతానికి రాగా ఆమె అకస్మాత్తుగా బ్లేడుతో చేయి కోసుకుని రక్తగాయాలు చేసుకుంది. దీంతో వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఇదిలా వుండగా ఈ కార్యక్రమం ఆమె కావాలనే చేసిందా లేక ప్రచారం కోసం చేసిందా అనేది అర్థం కావడంలేదని పలువురు పేర్కొంటున్నారు. అందులోను ఈ కార్యక్రమంలో కనీసం ఓ పదిమంది లేకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది.

# అంతిమ పోరాటం!



(మొదటిపేజీ తరువాయి)

కొంచెం బాధగా ఉందని, అయితే 5 ఏళ్లు ఆగితే అమరావతి హైదరాబాద్ కంటే మిన్నగా ఉంటుందన్నారు.

**నిధుల విడుదలలో వివక్ష**

రాష్ట్రానికి రావల్సిన నిధుల మంజూరులో కేంద్రప్రభుత్వం వివక్షచూపుతుందని సీఎం ధ్వజమెత్తారు. పోలవరానికి రూ. 4 వేల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ముందస్తుగా వ్యయం చేసిందని, అయితే ఇంతవరకూ కేంద్ర ప్రభుత్వం ఆ సొమ్మును చెల్లించ లేదన్నారు. పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టు గా ప్రకటించి పెరిగిన అంచనా వ్యయాన్ని భరిస్తా మని అప్పటి ప్రధాన మంత్రి మన్‌మోహన్ సింగ్ చివరి మంత్రి మండలి సమావేశంలో ఆమోదించిన వషయాన్ని సీఎం ఈ సందర్భంగా గుర్తుచేశారు. అలాగే కడప స్టీల్ ప్లాంట్ పెట్టకుండా నాలుగేళ్లు జాప్యం చేశారని ఆరోపించారు. టాస్క్ ఫోర్స్ సమా వేశాల పేరుతో వాయిదాలు వేయడంతో చివరికి మనమే స్వంతంగా పెట్టుకోవాల్సిన దుస్థితి నెలకొం దంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు బీజేపీతో పొత్తు పెట్టుకున్నందున టీడీపీ మేని ఫెస్టోలోని రైతు రుణ మాఫీ విషయంలో కేంద్రానికి కూడా బాధ్యత ఉందని చెప్పారు. అయితే, కేంద్రం ఏపీకి తీవ్ర అన్యాయం చేసిందని, కక్ష సాధింపు చర్య చేపట్టిందనే దానికి జయప్రకాష్ నివేదిక ప్రామాణిక గ్రంథమని సీఎం అన్నారు. మన వన రులు స్వయం కృషి ద్వారానే ఏపీ అభివృద్ధి చుందుతుందని తెలిపారు. పెట్రో కెమికల్ కారిడార్ చట్టంలో పెట్టి కూడా ఇవ్వలేదని అన్నారు. ఓర్వకల్లులో రాష్ట్రమే స్వంత గా విమానాశ్రయం కట్టుకోవ డం జరిగిందన్నారు.

**కేసులతో కక్ష సాధింపు**

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంపై కుట్ర లు, కుతంత్రాలు పన్నుతుందని, ఈ నేపథ్యంలోనే హైకోర్టులో రాష్ట్ర ప్రభు త్వంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణతో కేసు వేయించారని సీఎం మండి పడ్డారు. దొంగ దెబ్బ తీసేందుకే కన్నాతో కేసు వేయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ దొడ్డి దారిలో వస్తుందని, ఈడీని ప్రయోగించి తప్పుడు కేసులు పెట్టేందు కు సిద్ధమయ్యారని ఆరోపించారు. గజ తుఫాన్ సమయంలో కేంద్రం నిర్లక్ష్యాన్ని మధురై ప్రజలు మరచిపోలేరన్నారు. మోడీ పర్యటనలో నల్ల జెండాలు, బెలూన్లతో నిరసన తెలిపారన్నారు. స్వేచ్ఛగా అభిప్రాయాలు చెప్పకుండా కేసులు పెడుతున్నారంటూ ఆరోపించారు.

**గవర్నర్ వ్యాఖ్యలు విడ్డూరం: చలసాని శ్రీనివాస్**

హోదా సాధన, విభజన హామీల సమితి అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ, బందులు ఎవరు చేయాలో ఎవరు చేయక _డదో గవర్నర్ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజలు ఏమి చేయాలో ఆయన నిర్ణయిస్తే అదే గవర్నర్ వ్యవస్థకు చీకటి రోజన్నారు. 1వ తేదీ తలపెట్టిన బంద్ రాష్ట్ర ప్రయోజనాలకు ముఖ్యమన్నారు. ఆరోజున ఎలాంటి విధ్వంసాలు జరగకుండా శాంతియుతంగా ఆందోళన చేస్తామన్నారు. ప్రస్తుతం ముఖ్యమైన ఘట్టంలో ఉన్నామని, ఇది సమైక్యంగా చేయాల్సిన ఉద్యమమన్నారు. ఢిల్లీలో చేపట్టే దీక్షకు రావాలని జగన్, పవన్‌లను ఆహ్వానించాలని ఆయన ముఖ్యమంత్రికి సూచించారు. నమ్మక ద్రోహం, నయవంచన చేసిన మోడీ దగ్గరకు వెళ్లడం ఇష్టం లేదని, రాష్ట్రపతి వద్దకు అఖిలపక్షంతో వెళ్లాలని కోరారు. ముఖ్యమంత్రి ఢిల్లీ దీక్షమీద అందరూ శ్రద్ధ పెట్టాలన్నారు.

### హోదా ఉద్యమకారులపై కేసులు ఎత్తివేస్తాం

ప్రత్యేక హోదా కోసం పోరాడిన వారిపై కేసులు ఎత్తివేస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు. గురువారం జరుగనున్న కేబినెట్ సమావేశంలో ఈమేరకు నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. అవసరమైతే ప్రత్యేకంగా జీవో విడుదల చేస్తామన్నారు. తటస్థ వర్గాలను కలుపుకుని హోదా ఉద్యమం చేపట్టాలని పిలుపునిచ్చారు. కోపం, ఆక్రోశం తనకూ ఉందని, అది దారితప్పితే రాష్ట్రం మరో పంజాబ్‌గా మారేదన్నారు. అందుకే నవనిర్మాణ దీక్షలతో ప్రజల ఆవేశాన్ని అర్థవంతమైన దారిలో పెట్టానని చంద్రబాబు పేర్కొన్నారు. ఏపీ పట్ల కేంద్రం వ్యవహరిస్తున్న తీరుకు నిరశనగా రాష్ట్ర వ్యాప్తంగా నిరశనలు, ఆందోళనలను చేపట్టనున్నట్లు సీఎం వెల్లడించారు. ఫిబ్రవరి 1వ తేదీ నుండి 13 వరకూ జరిగే ఆందోళనలకు కార్యాచరణ రూపొందించాలని అఖిలపక్ష నేతలను కోరారు. ఫిబ్రవరి 1న జరిగే రాష్ట్ర బంద్‌కు సంఘీభావం ప్రకటించారు. 11న ఢిల్లీలో ఆందోళన చేపట్టాలని, ఆకార్యక్రమానికి అన్ని రాజకీయ పక్షాలను ఆహ్వానిస్తామన్నారు. 12న రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ వద్దకు అఖిలపక్షంతోపాటు అవసరమైతే జాతీయ నేతలను కూడా తీసుకెళ్లనున్నట్లు చంద్రబాబు చెప్పారు. ఈసమావేశంలో వివిధ సంఘాల నేతలు, హోదా సాధన, విభజన హక్కుల అమలుకు సంబంధించి కేంద్రంపై వత్తిడి తీసుకొచ్చేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.

## లొంగకపోతే.. తప్పుడు కేసులా..?

### కన్నా కేసుపై సీఎం చంద్రబాబు

ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయడంతోపాటు తనను దొంగ దెబ్బ తీయాలన్న ఉద్దేశంతోనే బీజేపీ అధినాయకత్వం ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణతో హైకోర్టులో తప్పుడు కేసు దాఖలు చేయించారని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. బుధవారం శాసనసభ సమావేశం ముగిసిన అనంతరం ఆయన మీడియాతో చిట్‌చాట్ చేశారు. దొడ్డిదారిన తమ మీదికి వచ్చేందుకు కేంద్రప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోందని, అందుకే రాష్ట్రంలో సీబీఐ ప్రవేశాన్ని నిషేధించామని స్పష్టం చేశారు. కేంద్రంలో ఉన్నది ప్రభుత్వమే అయితే.. తమది కూడా ప్రభుత్వమే అన్న విషయాన్ని బీజేపీ నేతలు గుర్తెరగాలన్నారు. ఈడీని ప్రయోగించి రాష్ట్రంలో టీడీపీ నేతలపై దాడులు చేస్తూ.. తప్పుడు కేసులు నమోదు చేయడానికి కూడా బరితెగించారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గజ తుపానులో కేంద్రం నిర్లక్ష్యాన్ని భరించలేకనే మదురై ప్రజలు నల్లజెండాలు, బెలూన్లతో ప్రధాని నరేంద్ర మోడీకి తమ నిరసనను తెలిపారన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరి అభిప్రాయాలనైనా స్వేచ్ఛగా చెప్పుకునే హక్కు ఉందని, అయితే ఆ అవకాశం లేకుండా తప్పుడు కేసులు పెడుతున్నారని సీఎం చంద్రబాబు మండిపడ్డారు. రాహుల్‌గాంధీ, సోనియాగాంధీలతో పాటు అఖిలేష్‌యాదవ్‌పైన కూడా కేసులు పెట్టిన విషయాన్ని ఈసందర్భంగా సీఎం గుర్తుచేశారు. తాజాగా ఇటీవల జరిగిన తెలంగాణ ఎన్నికల్లో కేసీఆర్‌పై కూడా కేసులు నమోదు చేశారని అయితే ఆయన రాజీకి రావడంతో వాటిని ఉపసంహరించారని చంద్రబాబు ఆరోపించారు. రాజీ పడితే కేసులు మాఫీ చేయడం, ఎదురు తిరిగితే వారిపై కేసులు బనాయించడం అన్నదే కేంద్రంలోని అధికార బీజేపీ నేతల ధోరణిగా కనిపిస్తోందన్నారు. ఇప్పటికే వ్యవస్థలన్నింటినీ కుప్పకూల్చారని, ఇది ఇలాగే కొనసాగితే ఏదీ మిగిలే పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రానికి అందరూ సరెండరై ఉండాలని లేకపోతే బతకనిచ్చే పరిస్థితి లేదన్నారు. ''నాకు లొంగిపోండి.. జీవచ్ఛవంలా బతకండి..'' అన్నట్లుగా ప్రధాని మోడీ శైలి ఉందని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

# ఏపీ 39 ఆన్‌రోడ్!



- దేశంలోనే తొలిసారిగా వాహనాలకు ఒకే సిరీస్
- మంత్రి అచ్చెన్నాయుడు చేతులమీదుగా ప్రారంభోత్సవం

**అమరావతి, ఆంధ్రప్రభ :** దేశంలోనే ప్రప్రథమంగా రవాణాశాఖలో 'ఒక రాష్ట్రం-ఒక సిరీస్' పేరిట ఏకీకృత రిజిస్ట్రేషన్ వ్యవస్థను ప్రవేశపెట్టామని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు చెప్పారు. విజయవాడలో బుధవారం జరిగిన ఓ కార్యక్రమంలో ఏపీ 39న ఏకీకృత సిరీస్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి ఆన్‌లైన్ విధానంలో రిజిస్ట్రేషన్ వ్యవస్థలో ఏకీకృత విధానం అమలు ప్రవేశపెట్టామన్నారు. రాష్ట్ర విభజనకు ముందు ప్రభుత్వం 26 జిల్లాలకు ఏపీ-1 నుంచి ఏపీ-38 సిరీస్‌లలో రిజిస్ట్రేషన్ నెంబర్ల కేటాయింపు ఉండేదన్నారు. ఇదే విధానాన్ని రాష్ట్రవిభజన తర్వాత కూడా అనుసరించడం జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే సిరీస్ ఆలోచన చేసిన వెంటనే అధికారులు అందుకు అనుగుణమైన చర్యలు చేపట్టారన్నారు. ఇందులో భాగంగానే ఏపీ-39 సిరీస్‌ను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. పూర్తి సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి రూపొందించిన ఈ విధానం అమలు కోసం చట్టంలో పలు మార్పులు చేశామన్నారు. ఇకపై డీలర్ వద్దనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుందని చెప్పారు. ఈ విధానం ద్వారా అక్రమాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు రాష్ట్రానికి భారీగా ఆదాయం సమకూరుతుందని చెప్పారు. ప్రస్తుతం అమలులోని బహుళ సిరీస్‌ల విధానంలో ఫ్యాన్సీ నెంబర్లు ఎక్కడికక్కడే రవాణా శాఖ కార్యాలయంలో అందుబాటులో ఉంచుతున్నట్లు పేర్కొన్నారు. ఇదే ఒకే సిరీస్ విధానంలో రాష్ట్ర వ్యాప్తంగా డిమాండ్ పెరిగి ప్రభుత్వానికి అధిక ఆదాయం సమకూరుతుందని చెప్పారు. గతంలో మాదిరి తప్పుడు చిరునామాలతో ఫ్యాన్సీ నెంబర్లు పొందాల్సిన అవసరం ఉండదన్నారు. గతేడాది రూ.2,950 కోట్లు లక్ష్యంగా నిర్దేశించుకోగా రూ.3,044.41 కోట్లు సాధించామని, ఈ ఏడాది రూ.2,756.49 కోట్ల లక్ష్యంలో డిసెంబర్ నాటికి రూ.2,505.08 (90.88 శాతం) సాధించి నట్లు మంత్రి పేర్కొన్నారు. వాహనాల రిజిస్ట్రేషన్ల సమ యంలో వేలి ముద్రల ఇబ్బందులను అధిగమించేందుకు త్వరలోనే ఐరిస్ విధానం అమలు చేయనున్నామన్నారు. రవాణాశాఖ రుసుములు కూడా ఆన్‌లైన్‌లో చెల్లించేందుకు ప్రత్యేక యాప్‌ను రూపొందించబో తున్నామని, ఇప్పటికే రెండు లక్షల మందికి ఎల్‌ఎల్‌ఆర్‌లు ఇవ్వడం జరిగిందని, రానున్న రోజుల్లో శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్‌లు ఇచ్చేందుకు కూడా ఆలోచన చేస్తున్నామన్నారు. థర్డ్ పార్టీ బీమాను సులభతరం చేయనున్నామని, అభయ యాప్ ద్వారా మహిళలు, యువతులకు తగిన రక్షణ కలిపించనున్నామని చెప్పారు.

**సీఎం మానవీయత**

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మానవీయ ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్రవ్యాప్తంగా ఆటోలు, ట్రాక్టర్లు, ట్రాలీలకు రోడ్డు పన్ను నుంచి మినహాయింపు ఇచ్చినట్లు తెలిపారు. తద్వారా 10లక్షల కుటుంబాల్లో ఆనందాన్ని నింపామని ఆయన పేర్కొన్నారు. విద్యుత్ ద్వారా నడిచే వాహనాలకు ప్రభుత్వం రిజిస్ట్రేషన్, జీవిత పన్ను నుంచి మినహాయింపు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. నాలుగేళ్ల కిందట రవాణా శాఖ అంటే అవినీతికి చిరునామా అనే చెడ్డ పేరు ఉన్నమాట వాస్తవమన్నారు. రవాణాశాఖలో ఏ పని కావాలన్నా అధికారులకంటే దళారులే నిర్ణయించే వారని చెప్పారు. నాలుగేళ్ల వ్యవధిలోనే వీటన్నింటిని అధిగమించి ప్రభుత్వ శాఖల్లోనే అత్యంత పారదర్శకమైన విభాగంగా పేరు తీసుకురావడం జరిగిందని, ఇందుకు అధికారులు, సిబ్బందిని అభినందిస్తున్నానని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

ఆర్టీఏ కమిషనర్ పి.బాల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, రవాణాశాఖలో ఆన్‌లైన్ విధానం అమలుకు సీఎం 2015లో ఆదేశించి నప్పుడు 58 రోజుల్లోనే అమలు చేశామని చెప్పారు. రవాణా శాఖ పరిధిలో ఆదాయం వృద్ధిలో రెండంకెల ప్రగతిని సాధించామని ఆయన తెలిపారు. ఇప్పటికే రవాణాశాఖ పరిధిలోని 83 సేవల్లో 74 సేవలను ఆన్‌లైన్ విధానంలోకి తీసుకొచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ గద్దె అనురాధ, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, లారీ యజమానుల సంఘం అధ్యక్షుడు గోపాల నాయుడు, ఆటో మొబైల్ డీలర్ల సంఘం అధ్యక్షుడు కె.ఎస్.ప్రకాశరావు, ఫైనాన్సర్ల సంఘం అధ్యక్షుడు విజికె ప్రసాద్, రవాణాశాఖ జాయింట్ కమిషనర్లు శ్రీనివాస్, ప్రసాదరావు, వివిధ జిల్లాలకు చెందిన రవాణాశాఖ అధికారులు, రవాణా శాఖ భాగస్వామ్య సంఘాల నేతలు పాల్గొన్నారు.

### తొలి రిజిస్ట్రేషన్ విజేత

రాష్ట్రరవాణాశాఖ నూతనంగా అమలులోకి తెచ్చిన వన్ స్టేట్-వన్ సిరీస్ కార్యక్రమంలో భాగంగా ఏపీ 39ఎ0002 నెంబర్‌ను కానూరుకు చెందిన ముప్పాళ్ల కల్పన దక్కించుకున్నారు. ఆమె పల్సర్ వాహనానికి తొలి రిజిస్ట్రేషన్ పొందగా మంత్రి సర్టిఫికెట్లు, వాహన రిజిస్ట్రేషన్ నెంబరు ప్లేట్లను అందజేశారు.

## నేటి నుంచి పార్లమెంట్

(మొదటిపేజీ తరువాయి)

సమావేశాలు చిట్టచివరి కానున్నాయి. ఈ సమావేశాల్లో ట్రిపుల్ తలాక్ బిల్లు, పౌరసత్వ చట్ట సవరణ బిల్లులను కేంద్రం పార్లమెంటు ముందుకు తీసుకువచ్చే అవకాశం ఉంది.

పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు సజావుగా జరిగేందుకు రాజకీయ పార్టీలన్నీ సహకరించాలని లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ కోరారు. బుధవారం పార్లమెంట్ లైబ్రరీ భవనంలో స్పీకర్ సుమిత్రా మహాజన్ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కాంగ్రెస్ లోక్‌సభ పక్ష నేత మల్లికార్జున ఖర్గే, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి నరేంద్రసింగ్ తోమర్, విజయ్‌గోయల్, టీడీపీ లోక్‌సభ పక్ష నేత తోట నరసింహం, వివిధ రాజకీయ పక్షాల నేతలు హాజరయ్యారు. ఏపీ విభజన చట్టంలో హామీల అమలు కోసం తాము గత అయిదేళ్లుగా పోరాడుతున్నామని, దానిపై కేంద్రం నుంచి సమాధానం ఇప్పించాలని స్పీకర్ సుమిత్రా మహాజన్‌ను కోరామని టీడీపీ లోక్‌సభ పక్ష నేత తోట నరసింహం చెప్పారు. రైల్వే జోన్, కడప స్టీల్ ప్లాంట్, సహా విభజన చట్టం హామీలు అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తోందన్నారు. ఏపీకి జరిగిన అన్యాయంపై పార్లమెంటులో పోరాటం చేస్తున్నామని చెప్పారు. కేంద్ర అన్యాయం చేయడం వల్లే తాము ప్రభుత్వం నుంచి బయటికి వచ్చామని అన్నారు. విభజన చట్టం హామీలు అమలు చేయాలని , పెండింగ్ నిధులు ఇవ్వాలని కోరామని చెప్పామన్నారు. ఈ అంశాలపై కేంద్రానికి నివేదించాలని స్పీకర్‌ను కోరామన్నారు. ఏపికి కేంద్ర ప్రభుత్వం న్యాయం చేసేలా చూడాలని స్పీకర్ ను అభ్యర్థించామని తెలిపారు.

## అగ్రి బాధితులకు శుభవార్త!

- రూ.10 వేల లోపు డిపాజిటర్లకు ప్రభుత్వమే చెల్లింపులు
- నేడు కేబినెట్‌లో కీలక నిర్ణయం

**అమరావతి, ఆంధ్రప్రభ :** ఎట్టకేలకు అగ్రిగోల్డ్ బాధితులకు ఊరట లభించనుంది. రూ. 10 వేల లోపు డిపాజిటర్లకు రాష్ట్రప్ర భుత్వమే సొమ్ము చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు గురువారం జరుగనున్న కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకోనున్నారు. ఈ సందర్భంగా ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు కుటుంబరావు సచివాలయంలో బుధవారం మీడియాతో మాట్లాడుతూ, అగ్రిగోల్డ్ వ్యవహారాన్ని వీలైంత త్వరగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తుం దన్నారు. గత కేబినెట్ సమావేశంలో బాధితులకు ప్రభుత్వమే పరిహారం చెల్లించాలని తీసుకున్న నిర్ణయం తరువాత లాసెక్రటరీ ద్వారా వెంటనే ఉమ్మడి హైకోర్టులో ఉన్న కేసులను విభజించి ప్రస్తుతం ఏపీలో ఉన్న హైకోర్టుకు పంపితే తక్షణమే వాటిని విచారణకు తీసుకుని మొదటి ప్రాధాన్యతా క్రమంలో పరిశీలించ డం మొదలు పెడతామన్నారు. ఈనేపథ్యంలోనే తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్‌ను ఆంధ్ర, తెలంగాణ కేసులను విడదీసి ఏపీ కేసులను రాష్ట్ర హైకోర్టుకు పంపించాలని కోరడం జరిగింద న్నారు. అగ్రిగోల్డ్‌కు సంబంధించి తెలంగాణలో 36 కేసులు, ఏపీకు సంబంధించిన 33 కేసులు నమోదయ్యాయన్నారు. వీటికి అనుగుణంగా దర్యాప్తు చేస్తున్నట్లు కుటుంబరావు పేర్కొన్నారు. ఏపీలో 18.5 లక్షల ఖాతాలున్నప్పటికీ 10.5 లక్షల మంది మాత్రమే బాధితులున్నట్లు వెల్లడించారు. రూ. 10 వేల లోపు డిపాజిటర్లు 5.5 లక్షల మంది ఉన్నట్లు వివరించారు. వీరందరికీ ప్రభుత్వం పరిహారం చెల్లిస్తుందన్నారు. రూ. 20 వేల కంటే తక్కువ ఉన్న డిపాజిటర్లకు కూడా న్యాయం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. అగ్రి గోల్డు బాధితుల విషయంపై వైకాపా నేత బొత్స చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. కోర్టులో ఏమి జరుగుతుందో బొత్సకు కూడా తెలుసునని, బాధితుల్లో అయోమయం సృష్టించేందుకే బొత్స ఆరోపణలు చేస్తున్నారన్నారు. అగ్రిగోల్డ్ ఆస్తులకు సంబంధించి టీడీపీ నాయకులు, అధికారులు ఒక్క ఆస్తిని కూడా కొనలేదన్నారు. ఆస్తులు దుర్వినియోగం చేసినట్లు ఆధారాలుంటే కోర్టుకు ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం పూర్తి పారదర్శకంగా దర్యాప్తు చేస్తుందన్నారు.

## భూగర్భ బొగ్గు గనుల్లోకి మహిళలు!

(మొదటిపేజీ తరువాయి)

తీసుకుంది. మొదటిగా బొగ్గు గనుల్లో ఈ విధానాన్ని అమలు చేయనున్నాం. అనంతరం సంబంధిత మైనింగ్ రంగాల్లో కూడా అమలు చేస్తాం. దీనికి సంబంధించిన నోటిఫికేషన్‌ను ఇదివరకే ప్రకటించాం. మరికొన్ని రోజుల్లోనే ఈ విధానాన్ని అమలు చేయనున్నామని ఓ సీనియర్ అధికారి వెల్లడించారు. ప్రస్తుత నిబంధనల ప్రకారం ఓపెన్ కాస్ట్ గనుల్లో పరిమిత సమయం పని చేసేందుకు మాత్రమే మహిళలకు వెసులుబాటు ఉంది. తాజా నిబంధనలతో మహిళలకు ఉద్యోగ అవకాశాలు పెరగొచ్చు. బొగ్గు గనుల్లో మూడు లక్షలమంది పనిచేస్తున్నారు. అందులో మహిళలు 15 నుంచి 20 శాతం మంది ఉన్నారు. ప్రస్తుత నిబంధనతో మహిళల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. కనీసం ముగ్గురు మహిళలు భూగర్భ గనుల్లో పనిచేస్తామని సమ్మతి తెలిపితేనే అనుమతించే విధంగా నిబంధనలను రూపొందించాం. పరి స్థితులను తనిఖీ చేసేందుకు కొంతమంది మహిళా అధికారులకు మాత్రమే అనుమతి ఇచ్చామని అధికారి వివరించారు.



# కోట్ల వరమా... కలవరమా?!

- కొత్తచేరికలతో సీమలో మారుతున్న సమీకరణలు
- ఆశావాహుల్లో అసంతృప్తి సెగలు
- అధిష్టానాన్ని ఎదిరించలేని నైజం
- ఎన్నికల వేళ ఎటూ తేల్చుకోలేని గందరగోళం
- కోట్ల మూడు కోరికలతో ముంచుకొస్తున్న ముసలం
- కత్తిమీద సాము కానున్న కర్నూలు సీట్ల సర్దుబాటు
- చంద్రన్న తీర్పుకోసం ఎదురుచూపులు



**అమరావతి, ఆంధ్రప్రభ బ్యూరో :** కాంగ్రెస్ సీనియర్ నేత కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి చేరికతో కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీకి బలమో... బలహీనమో అర్థంకాని పరిస్థితి నెలకొంది. ఒక పక్క పార్టీ బలోపేతం అవుతుందనే ప్రచారం జరుగుతుండగా మరోపక్క పార్టీలో అంతర్గతంగా అంసతృప్తులు బయలుదేరుతున్నాయి. స్వయంగా ముఖ్యమంత్రే రంగంలోకి దిగి అసంతృప్తులను బుజ్జగించే ప్రయత్నం చేసినప్పటికీ అవి తాత్కాలికంగా సమసిపోయి నట్లు కనిపించినా చాపకింద నీరులా కదులుతున్నాయి. ఈ నేపథ్యంలో కోట్లను పార్టీలోకి తీసుకోవడం ద్వారా జిల్లాలో పార్టీని బలోపేతం చేయాలన్న సీఎం సంకల్పం ఏమేరకు నెరవేరుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. కోట్ల కర్నూలు పార్లమెంటుతో పాటు మరో మూడు అసెంబ్లీ నియోజకవర్గాలను ఆశిస్తుండటంతో ఆ మూడు నియోజక వర్గాల ఇన్‌ఛార్జిల పరిస్థితిపై జిల్లాలో విస్తృత స్థాయిలో చర్చ జరుగుతోంది. దీనికితోడు ఆ జిల్లా నుండి మంత్రిగా పనిచేస్తున్న కేఈ కృష్ణమూర్తి కుటుంబం, కోట్ల కుటుంబం ఆది నుండి వైరివర్గాలుగా ఉంటూ వస్తున్నాయి. ఈ నేపథ్యంలో కోట్ల చేరికపై కేఈ పైకి మౌనంగా ఉన్నప్పటికీ లోలోన మాత్రం అసంతృప్తితో రగిలిపోతున్నట్లు సమాచా రం. అదేవిధంగా ఆది నుండి కర్నూలు పార్లమెంటు స్థానంపై ఆశలుపెట్టుకుని బుట్టా రేణుక పార్టీ మారారు. ఆ పార్లమెంటు పరిధిలో ఇప్పటికే పనిచేసుకుంటూ పోతున్న ఆమె కూడా కోట్లకు కర్నూలు పార్లమెంటు టిక్కెట్టు ఇవ్వాలన్న నిర్ణయంతో అంతర్గతంగా మదనపడుతున్నట్లు తెలిసింది. ముఖ్యమంత్రి స్వయంగా పిలిచి మాట్లాడినప్పటికీ ఆమె పైకి అంగీకరించినా, లోలోన తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలిసింది. ఇప్పటికే అక్కడ ఇన్‌ఛార్జిగా ఉన్న వారు తన విజయానికి ఏమేర సహకరిస్తారో అర్థంకాక మదనపడుతున్నట్లు తెలిసింది. ఇక ఆ జిల్లాలో మరో కీలక నేత, కర్నూలు టౌన్ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి కూడా అంత సుముఖంగా ఉన్నట్లు కనిపించడం లేదు. ఆయనకు, రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్‌కు కర్నూలు టౌన్ అసెంబ్లీ టిక్కెట్టు విషయంలో అభిప్రాయ బేధాలున్నాయి. ఈ నేపథ్యంలోనే కోట్ల రాకను ఎస్వీ కూడా జీర్ణించుకోలేకపోతున్నట్లు సమాచారం. కోట్లకు, టీజీకి మంచి సంబంధాలున్న నేపథ్యంలో ఎస్వీ తనకు అధిష్టానం దగ్గర బలం తగ్గే అవకాశముందనే భావనలో ఉన్నట్లు తెలిసింది. అయితే, ఆదిలో కోట్ల, ఎస్వీ కుటుంబాలు మంచి స్నేహ సంబంధాలతో మెలిగినప్పటికీ, తదనంతర కాలంలో వ్యాపార లావాదేవీల్లో అభిప్రాయ బేధాలు పొడచూపడం వల్ల పైకి మంచిగానే ఉంటున్నప్పటికీ ఇద్దరి మధ్య అంత సఖ్యత లేనట్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే కోట్ల ఆశిస్తున్న పార్లమెంటు పరిధిలోనే ఎస్వీ అసెంబ్లీ స్థానం ఉండటం, దానికి కేఈ కుమారుడు భరత్ పోటీపడుతుండటంతో వారిద్దరూ ఏకమైతే అధిష్టానం వద్ద తన బలం తగ్గుతుందనే ఆలోచనలో ఎస్వీ ఉన్నట్లు తెలిసింది. అయినప్పటికీ చివరివరకూ ప్రయత్నాలను చేయాలని ఎస్వీ వర్గం నిర్ణయించుకున్నట్లు తెలిసింది. ఇక ఆయన మేనకోడలు రాష్ట్ర మంత్రి భూమా అఖిల ప్రియ, ఆయన మేనల్లుడు భూమా బ్రహ్మానంద రెడ్డిలు కూడా అధిష్టానంపై అంత అనుకూలంగా లేరని అర్థమౌతుంది. ఇటీవల ముఖ్యమంత్రి కర్నూలు జిల్లా పర్యటనకు వెళ్లినప్పటికీ మంత్రిగా ఉన్న అఖిల ప్రియ ఆ సభకు డుమ్మా కొట్టారు. ఎస్వీ మోహన్ రెడ్డి, భూమా అఖిల ప్రియ, భూమా బ్రహ్మానంద రెడ్డిలు ముగ్గురు ఒకే కుటుంబానికి చెందిన వారు కావడం, ముగ్గురు శాసనసభ్యులు కావడంతో ముఖ్యమంత్రి కొంతమేర ఆలోచనలో పడ్డట్లు తెలిసింది.

కర్నూలు ఎంపీ స్థానానికి పోటీచేయాలని గంపెడాశతో ఇప్పటినుండే పనులు చేసుకుంటూ ముందుకెళ్తున్న బుట్టా రేణుకను మార్చడం ద్వారా మూడు నియోజకవర్గాల్లో మార్పులు చోటుచేసుకోబోతున్నట్లు సమాచారం. ఆమె తనకు కర్నూలు ఎంపీ స్థానం ఇవ్వకుంటే ఆమె సామాజికవర్గం అధికంగా ఉన్న ఎమ్మిగనూరు ఇవ్వాల్సిందిగా అడిగినట్లు సమాచారం. కానీ, అక్కడ మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి కుమారడు జయనాగేశ్వర రెడ్డి ఉండటంతో సీఎం దానిని నిరాకరించినట్లు తెలిసింది. ఈ పరిస్థితుల్లో ఆమెను పాణ్యం నుండి పోటీ చేయాలని కోరినట్లు తెలిసింది. పాణ్యంలో కూడా మాజీ మంత్రి ఏరాసు ప్రతాప రెడ్డి నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా ఉన్నారు. అయితే, ఏరాసు ప్రతాప రెడ్డితో భేటీ అనంతరమే ముఖ్యమంత్రి కోట్లతో భేటీ అయినట్లు చెబుతున్నారు. కానీ, పాణ్యం వదులుకునేందుకు ఏరాసు కూడా అంతగా సుముఖంగా ఉన్నట్లు కనిపిండం లేదని చెబుతున్నారు. దీనికితోడు పాణ్యం నియోజకవర్గంలోని కల్లూరు మండలంలో మాత్రమే బుట్టా సామాజికవర్గం కొద్దిపాటిగా ఉంది. ఓర్వకల్లు, పాణ్యం, గడివేముల్లో ఆమె సామాజికవర్గమే లేదు. దీంతో అక్కడ గెలుపుపై ఆమెకు అనేక సందేహాలున్నాయి.

**ఆ మూడు నియోజకవర్గాల పరిస్థితేంటి ?**

ఇక కర్నూలు పార్లమెంటుతోపాటు మూడు అసెంబ్లీ నియోజకవర్గాలను కోట్ల అడిగినట్లు చెబుతున్న సంగతి విధితమే. కోడుమూరు, ఆలూరు, డోన్ నియోజకవర్గాలను కోట్ల అడిగినట్లు చెబుతున్నారు. కోడుమూరు నియోజక వర్గం ఎస్సీ రిజర్వు నియోజకవర్గం మరియు కోట్ల స్వంత నియోజకవర్గంగా కూడా ఉంది. ఈ నియోజకవర్గంలో ఫిరాయింపు ఎమ్మెల్యే ఎం మణిగాంధీ ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్నారు. ఈ స్థానంలో కోట్ల వర్గానికి చెందిన నలుగురు అభ్యర్థులు ఆశలు పెంచుకున్నారు. వీరిలో కోట్ల కుటుంబానికి అతి దగ్గరగా ఉన్న జడ్పీ మాజీ ఛైర్మన్ వెంకట స్వామి, బుచ్చిబాబుతోపాటు మరో ఇద్దరు ఉన్నారు. ఇప్పుడు పార్టీ మారిన మణిగాంధీ పరిస్థితి ఏంటనేది తెలియాల్సి ఉంది. అలాగే డోన్ స్థానం కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి తన భార్య సుజాతమ్మకు అడుగుతున్నారు. అక్కడ ఆయన రాజకీయ ప్రత్యర్థి కేఈ కృష్ణమూర్తి సోదరుడు కేఈ ప్రతాప్ 2014 ఎన్నికల్లో పోటీచేసి ఓటమి పాలయ్యారు. ప్రస్తుతం ఆయనే అక్కడ టీడీపీ ఇన్‌ఛార్జిగా కొనసాగుతు న్నారు. ఇక ఆలూరు నియోజకవర్గాన్ని ఆయన కొడుకు రాఘవేంద్రారెడ్డికి ఇవ్వాలని కోరి నట్లు తెలిసింది. ఇప్పటికే అక్కడ వీరభద్ర గౌడ్ గత ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయి ప్రస్తుతం నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా కొనసాగు తున్నారు. ఆయనకు స్థానం ఎక్కడ కల్పిస్తారో తెలియాల్సి ఉంది. ఈ నేపథ్యంలో జిల్లాలో అసం తృప్తులను ముఖ్యమంత్రి ఏ విధంగా బుజ్జగించను న్నారో ఉత్కంఠగా మారింది. పార్టీని బలోపేతం చేయాలన్న సీఎం సంకల్పం దెబ్బతినకుండా సమీకరణ సమతుల్యత ఏ విధంగా పాటించనున్నారనే దానిపై ఆటు పార్టీలోనూ ఇటు బయట విస్తృత చర్చ జరుగుతోంది. వీటన్నింటికీ సీఎం చెప్పే సమాధానం ఏవిధంగా ఉండబో తుందనే అంశంపై అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

### బుట్టాను మార్చడంతో మూడు స్థానాలకు మార్పు

సత్యం బ్రూయాత్, ప్రియం బ్రూయాత్
నబ్రూయాత్ సత్యమప్రియం, ప్రియంచ నానృతం బ్రూయాత్
ఆంధ్రప్రభ
గురువారం 31 జనవరి 2019


## చరిత్రలో ఈరోజు

### అందమైన బంద్!




మీరు మీర్జా గాలిబ్ ఆత్మను మళ్లీ బతికించారని దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఒక సినీ నటిని ప్రశంసించారు. ఆమె సురయా జమాల్ షేక్. సంగీతంలో ఎలాంటి పరిజ్ఞానం లేకపోయినా సురయా స్టార్ సింగ్ అయ్యారు. గాయనిగా, నటిగా అసమాన ప్రతిభ కనబర్చిన సురయా నేటి పాకిస్థాన్‌లోని పంజాబ్‌లో 1929లో జన్మించారు. అక్కడి నుంచి బాంబేలోని జేబీ పీటిట్ హైస్కూల్‌లో చదువుకున్నారు. బాలనటిగా సినీ రంగ ప్రవేశం చేసిన సురయా.. తాజ్ మహల్ సినిమాలో ముంతాజ్ మహల్ చిన్ననాటి పాత్రతో పేరు తెచ్చుకున్నారు. సురయా గాత్రం బాగా ఉండడంతో సంగీత దర్శకుడు నౌషాద్ గాయనిగా అవకాశమిచ్చారు. సైగల్ సరసన ఓమర్ ఖయ్యాం, పర్వానాలో హీరోయిన్‌గా నటించారు. పర్వానాలో సురయా పాడిన పాటలు బాగా ప్రాచుర్యం పొందాయి. అప్పట్లో సురయాతో పాటలు పాడడంలో, నటించడంలో నూర్ జీహన్ ఒక్కరే సరిసమానంగా ఉండేవారు. 1947-50 మధ్య కాలంలో సురయా బాలీవుడ్ సూపర్‌స్టార్‌గా ఒక్క వెలుగు వెలిగారు. సురయా నటించిన సినిమాలు చూడ్డానికి ఆ రోజుల్లో ఉద్యోగులు ఆఫీసులకు ఎగనామం పెట్టేవారు. స్కూళ్లు, కాలేజీలు బోసి పోయేవి, దుకాణాలు కూడా కట్టేసేవారంటే అతిశయోక్తి కాదు. సురయా సినిమా మొదటి రోజు మొదటి ఆటకి వెళ్లడానికి అందమైన అప్రకటిత బంద్ వాతావరణం నెలకొనేదంటారు. ధర్మేంద్ర తన చిన్నతనంలో సురయా నటించిన దిల్లగి సినిమాను 40 సార్లు చూశానని చెప్పుకున్నారు. సురయా బయటికి వస్తే అభిమానులు సుడిగాలిగా వెంబడించేవారంటారు. హీరో దేవ్ ఆనంద్‌ని పెళ్లాడడానికి వెనుకాడిన సురయా ఆ తరువాత జీవితాంతం ఒంటరిగానే ఉండిపోవడం మరో అందమైన విషాదం. 34వ ఏట చిత్రసీమను వదిలేసిన సురయా 31 జనవరి, 2004న కేన్సర్‌తో జరిపిన సుదీర్ఘ యుద్ధంలో ఓడిపోయి కన్ను మూశారు.

### మరణంలేని మెహర్ బాబా!



మానవ రూపంలో అవతరించిన దేవుడిగా కొలిచే మెహర్ బాబా 25, ఫిబ్రవరి, 1894లో పునెలో జన్మించారు. తన 19వ ఏటనే జ్ఞానోదయం అయిన మెహర్‌బాబా ఏడు సంవత్సరాల పాటు ఆధ్యాత్మిక అన్వేషణ కొనసాగించారు. ఈ సమయంలో అయిదుగురు ఆధ్యాత్మిక గురువుల వద్ద శిష్యరికం చేసి.. తన 27వ ఏట 1922లో సొంత శాఖను ప్రారంభించారు. 10, జూలై, 1925 నుంచి మరణించేవరకు మౌనవ్రతం పాటించిన బాబా.. సైగల ద్వారానే శిష్యులకు ఆధ్యాత్మిక సందేశాలిచ్చేవారు. 1931లో విదేశాలు సందర్శించిన మెహర్‌బాబా.. అక్కడ తన శిష్య పరంపర తయారు చేసుకున్నారు. 1949 తరువాత ఎంపిక చేసుకున్న కొంతమంది శిష్య గణంతో అజ్ఞాతంగా భారత్‌లో పర్యటించారు. దీన్ని బాబా మెహర్ కొత్త జీవితంగా చెబుతారు. అమెరికాలో, భారత్‌లో జరిగిన రోడ్డు ప్రమాదాల కారణంగా నడవలేని స్థితికి చేరుకున్న బాబా పాక్, ప్రాచ్య అనుసంధానికి కృషి చేశారు. 1966లో ప్రపంచవ్యాప్తంగా పెరిగి పోయిన మాదక ద్రవ్య వినియోగానికి వ్యతిరేకంగా మెహర్ బాబా బలమైన సందేశాలను వినిపించారు. మాదక ద్రవ్య వినియోగాన్ని అరికట్టడంలో మెహర్ బాబా కీలక కృషి చేశారు. మెహర్ బాబా తరుచూ ఉపవాసాలు ఉండడం, ఏకాంతంలో గడపడం చేసేవారు. 31, జనవరి, 1969 మరణించిన మెహర్ బాబాకి మరణం లేదని శిష్యులు ప్రగాఢంగా నమ్ముతారు. మెహరాబాద్‌లోని బాబా సమాధి అంతర్జాతీయ ఆధ్యాత్మిక కేంద్రంగా మారిపోయింది. యావత్ విశ్వం ఒక మాయ అని, దేవుడు ఒక్కడే నిజమైన సత్యమని మెహర్ బాబా బోధించేవారు. జన్మ రాహిత్యానికి మోక్ష మార్గాన్ని మెహర్ బాబా ఉపదేశించారు.

### చట్టం చట్రంలో బానిసత్వం!



13th Amendment

Section 1. Neither slavery nor involuntary servitude, except as a punishment for crime whereof the party shall have been duly convicted, shall exist within the United States, or any place subject to their jurisdiction.

Section 2. Congress shall have power to enforce this article by appropriate legislation.

అమెరికా బానిస చరిత్ర సుదీర్ఘమైంది. ఆధునిక అమెరికా నిర్మాణంలో ఆఫ్రికా నుంచి దిగుమతి అయిన బానిసల కాయకష్టం ఎంతో కీలకమైంది. ఆధునిక ప్రజాస్వామ్యంలో బానిస వ్యవస్థ కొనసాగిన దేశంగా కూడా అమెరికా ప్రత్యేకమైంది. అలాంటి బానిస వ్యవస్థకు 31, జనవరి 1865న రాజ్యాంగానికి 13వ సవరణ చేయడం ద్వారా చరమగీతం పాడారు. బానిసత్వాన్ని రద్దు చేస్తూ.. అమెరికా రాజ్యాంగానికి చేసిన 13వ సవరణతో దేశంలో అంతర్యుద్ధం చెలరేగింది. అమెరికా విప్లవం తరువాత రాష్ట్రాలు రెండుగా విడిపోయాయి. బానిసత్వాన్ని వ్యతిరేకించే రాష్ట్రాలు ఒకవైపు, అనుకూలంగా ఉండే రాష్ట్రాలు మరోవైపు చేరాయి. బానిసలకు స్వేచ్ఛ ఇస్తూ 1863లోనే అమెరికా అధ్యక్షుడు అబ్రహాం లింకన్ ప్రకటించినప్పటికీ, ఏప్రిల్, 18, 1864న సెనెట్ బానిసత్వాన్ని రద్దు చేస్తూ సవరణను తీసుకొచ్చింది. దీనిపై అమెరికాలోని ఉత్తరాది రాష్ట్రాలు వెంటనే ఆమోదించినా.. దక్షిణాదిన కొంత వ్యతిరేకత కొనసాగింది. అధ్యక్షుడు ఆండ్ర్యూ జాన్సన్ చొరవతో దక్షిణాది రాష్ట్రాలు కూడా బానిసత్వాన్ని నిషేధిస్తూ సొంత చట్టాలను తీసుకొచ్చాయి. బానిసత్వాన్ని చట్టపరంగా నిషేధించినా ఆఫ్రికన్ల పట్ల అమెరికాలో సుదీర్ఘకాలంగా వివక్షత కొనసాగుతూ వచ్చింది. అమెరికా రాజ్యాంగానికి చేసిన 13వ సవరణలో తరువాతి కాలంలో హ్యూమన్ ట్రాఫిక్కింగ్, ఇతర ఆధునిక బానిసత్వాలను సైతం జత చేశారు.

### పాడవని పాలు!




పాలు బయట ఉంచితే పాడై పోతాయి. రిఫ్రిజిరేటర్‌లోనే నిల్వ ఉంచాలి. అలా కాకుండా కూడా పాలు పాడవని పద్ధతిని కనిపెట్టడంతో అమెరికాకి చెందిన గెయిల్ బోర్డన్ చరిత్ర పుటలకెక్కారు. 1853లో బోర్డన్ కండెన్స్‌డ్ మిల్క్‌ను తయారు చేశారు. ప్రపంచ చరిత్రలో తొలిసారిగా రిఫ్రిజరేటర్‌లో ఉంచకుండా, పాడవని పాలను బోర్డన్ తయారు చేశారు. అమెరికా అంతర్యుద్ధంలో సైనికులనుంచి బోర్డన్ తయారు చేసిన కండెన్స్‌డ్ మిల్క్‌కి విపరీతమైన గిరాకీ ఏర్పడింది. 31, జనవరి, 1851న కండెన్స్‌డ్ మిల్క్ తయారు చేసినట్లు ప్రకటించారు. భూ సర్వేయర్, పత్రికా ప్రచురణకర్త అయిన గెయిల్ బోర్డన్ పేరుతో కండెన్స్‌డ్ మిల్క్ తయారీ పేటెంట్ ఇచ్చారు. బోర్డెన్ ప్రక్రియలో తయారైన పాలు సహజసిద్ధంగా తీయగా ఉండడంతో వేడి చేయకుండానే తాగడానికి వీలుగా ఉండడంతో ఈ ఉత్పాదనకు గిరాకీ పెరిగింది. దీర్ఘకాలంగా నిల్వ ఉన్నప్పటికి అప్పుడే తీసిన పాలకన్నా తాజాగా ఉండడం బోర్డన్ పాల ప్రత్యేకత. దీంతో అనతి కాలంలోనే బోర్డన్ పాలకు అమెరికా అంతటా మార్కెట్ ఏర్పడింది. ఈ కండెన్స్‌డ్ పాల తయారీకి బోర్డన్ కనెక్టికట్‌లో, న్యూయార్క్‌లో, ఇల్లినాయిస్‌లో ఫ్యాక్టరీలు ఏర్పాటు చేశారు. న్యూయార్క్ కండెన్స్‌డ్ మిల్క్ కంపెనీ పేరును ఆయన మరణం తరువాత బోర్డన్ డైయిరీ కంపెనీగా మార్చారు.

# యూబీఐ సాధ్యమేనా?

ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాజకీయ పార్టీలు ఓట్ల వేటలో ప్రజలకు తాయిలాలు ప్రకటించడం కొత్త కాదు. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలు మాత్రమే కాకుండా, ప్రాంతీయ పార్టీలు కూడా ఆ ఒరవడిలోనే వాగ్దానాల వర్షం కురిపిస్తున్నాయి.ఆ క్రమంలో పుట్టుకొచ్చినవే రుణ మాఫీ, ఉచిత విద్యుత్, ఉచిత విద్య తదితర పథకాలు.ఉచితం అనగానే రిజర్వు బ్యాంకు అంగీకరించదు. ప్రపంచ బ్యాంకు అంతకన్నా ఒప్పుకోదు. ఏ ప్రభుత్వమైనా సొంతంగా సంపదను సృష్టించి ఉచిత పథకాలను ఎన్నింటిని అమలు జేసినా ఎవరికీ ఇబ్బంది ఉండదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెల్లవారిన దగ్గర నుంచి రిజర్వు, ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధిల వద్ద క్యూకడుతున్న ప్రస్తుత తరుణంలో ఆయా ఆర్థిక సంస్థలు విధించే ఆంక్షలకు పని చేయాల్సిందే. ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఆ మార్గాన్ని అనుసరించాల్సిందే. అయితే, ప్రభుత్వం మీద భారం ఎంతపడినా, ముందు ఎన్నికల గండం గడిస్తే చాలు అన్న ధోరణిలో అన్ని పార్టీలూ వ్యవహరిస్తున్నాయి. ప్రజల బ్యాంకు ఖాతాల్లో ఎంతో కొంత సొమ్మును జమ చేయాలన్న ఆలోచనల్లో ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలు నిమగ్నమై ఉన్నాయి. గత నెలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మూడు రాష్ట్రాల్లో విజయం సాధించడంతో కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలను ఆకట్టుకునేందుకు తమ పార్టీ అధికారంలోకి వస్తే కనీస ఆదాయ పథకాన్ని అమలుజేస్తామన్న కొత్త వాగ్దానం చేశారు. దాంతో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అంతకుముందే ఈ మాదిరి పథకాన్ని కేంద్రం సమర్పించే తాత్కాలిక బడ్జెట్‌లో చేర్చేందుకు ఆగమేఘాలపై ప్రయత్నాలు సాగిస్తున్నారు. నిజానికి ఇది మన దేశానికి కొత్త కావచ్చు కానీ, ఇతర దేశాల్లో ఏనాటినుంచో ఈ ఆలోచనలు సాగుతున్నాయి. కొన్ని దేశాల్లో అమలులో ఉన్నాయి కూడా.

సార్వత్రిక కనీస ఆదాయ పథకం (యూనివర్సల్ బేసిక్ ఇన్ కమ్-యూబీఐ)గా పేరొందిన ఈ పథకాన్ని 1969లో అమెరికాలో ఆనాటి అధ్యక్షుడు నిక్సన్ ప్రతిపాదించారు. ప్రతిపౌరునికి నెలకూ 1600 డాలర్ల ఆదాయాన్ని అందించేందుకు ఉద్దేశించిన ఈ పథకాన్ని అప్పట్లో డెమోక్రాట్లు అడ్డుకోవడం వల్ల అమలులోకి రాలేదు. స్విట్జర్లండ్‌లో నెలకు 2,500 డాలర్లను పంపిణీ చేసేందుకు ఉద్దేశించిన పథకంపై రిఫరెండం నిర్వహిస్తే 75 శాతం మంది ప్రజలు తిరస్కరించారు. ఫిన్లండ్‌లో ఇటీవల ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా 25నుంచి 58 ఏళ్ళ మధ్య వయస్కులకు నెలకు 560 యూరోలు అందజేస్తున్నారు. కొన్ని దేశాల్లో నగరాలకే పరిమితంగా ఈ పథకం అమలు లో ఉంది. అయితే, ఈ పథకాన్ని అమలులోకి తెస్తే మిగిలిన సంక్షేమ పథకాలు బంద్ అయ్యే ప్రమాదం ఉంది. ఎరువులు, ఇతర నిత్యావసర వస్తువులపై ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీల మొత్తం మూడు లక్షల కోట్లుపైనే.ఈ పథకాన్ని మన దేశంలో అమలుజేసేందుకు 6 లక్షల కోట్లు ఖర్చవుతుందని అంచనా. తడిసి మోపెడు అయినట్టు మొత్తం 9 లక్షల కోట్ల రూపాయిల భారాన్ని మోసేందుకు కాంగ్రెస్ కానీ, బీజేపీ కానీ సిద్ధపడవు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా, ముందుగా సబ్సిడీలు కత్తిరింపుపైనే దృష్టిని కేంద్రీకరిస్తుంది. అందువల్ల ఈ రెండు ప్రధాన పార్టీలూ లేదా వాటి నేతృత్వంలోని కూటములు అధికారంలోకి వస్తే ఈ పథకాన్ని అమలులో పెడితే సబ్సిడీ పథకాలను కచ్చితంగా కత్తిరించి తీరుతుంది. అనుమానం లేదు. సబ్సిడీల కింద ప్రభుత్వం ఇస్తున్న సొమ్ము అసలైన లబ్ధిదారులకు చేరడం లేదని ఎప్పుడో మూడు దశాబ్దాల క్రితమే ఆనాటి ప్రధాని రాజీవ్ గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. రూపాయిలో పది పైసలు కూడా అసలైన లబ్ధిదారులకు చేరడం లేదని అప్పట్లో ఆయన బహిరంగంగానే స్పష్టం చేశారు.మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పదేళ్ళ పాటు ఇదే మంత్రం వల్లించారు. ప్రస్తుత ప్రధాని నరేంద్రమోడీ అభిప్రాయం కూడాత అదే. అసలైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాల ఫలాలు అందించేందుకు వీలుగా ఆధార్ కార్డు అనుసంధానం చేశామనీ, దీని వల్ల 90 వేల కోట్ల రూపాయిలను ఆదా చేయగలిగామని మోడీ ఇటీవల మన్ కీ బాత్ కార్యక్రమంలో వెల్లడించారు. సంక్షేమ పథకాల ద్వారా పేదలకు అందించే సబ్సిడీ దళారుల జేబుల్లోకి వెళ్తోందనేది అందరూ అంగీకరిస్తున్న సత్యం. అయితే, దానిని ఎలా నివారించాలన్న దానిపై పార్టీల మధ్య అభిప్రాయ భేదాలు ఉండేవి. ఇప్పుడు ఈ యూబీఐ పథకం విషయంలో మాత్రం ఈ రెండు పార్టీలే కాకుండా, ప్రాంతీయ పార్టీలు కూడా సుముఖంగానే ఉన్నట్టు కనిపిస్తోంది. సబ్సిడీ సొమ్మును నగదు బదిలీ ద్వారా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి మళ్ళించే కార్యక్రమం ఇప్పటికే అమలులో ఉంది. అయితే, లబ్ధిదారుల్లో అధిక సంఖ్యాకులు నిరక్షరాస్యులు కావడం వల్ల బ్యాంకుల్లో డబ్బు వాపస్ తీసుకునేందుకు ఇతరులపై ఆధారపడుతుండటంతో అక్కడ మళ్ళీ దళారులు ప్రత్యక్ష మవుతున్నారు. ఈ పథకాన్ని దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారికి అమలు జేయాలన్నది పార్టీల సంకల్పం. దారిద్ర్య రేఖకు దిగువన (బీపీఎల్) ఎన్ని కుటుంబాలు ఉన్నాయో పదేళ్ళ పైగా లెక్కలు తేలడం లేదు. దేశ జనాభాలో బీపీఎల్ కుటుంబాలకు చెందిన వారు 27 కోట్ల మంది ఉన్నట్టు గణాంకాలు తెలియజేస్తున్నప్పటికీ అవి కూడా నికరమైనవి కావు. బీపీఎల్ కుటుంబాల లెక్క తేల్చలేక సురేష్ టెండూల్కర్ కమిటి చేతులెత్తేసింది. పూర్వపు యూపీఏ ప్రభుత్వ హయాంలో ప్రణాళికా సంఘం ఏర్పాటుచేసిన ఈ కమిటీ పరస్పర విరుద్ధమైన నిర్వచనాలు చేయడం వల్లనే, ప్రధానిగా మోడీ బాధ్యతలు చేపట్టినతర్వాత ప్రణాళికా సంఘాన్నే రద్దు చేసి దాని స్థానే నీతి ఆయోగ్‌ని ఏర్పాటుచేయగా, అది అతనికంటే ఘనుడన్న చందంగా తయారైంది. అందువల్ల యూబీఐ పథకం ఆదర్శవంతమైనదే అయినా దీనిని అమలు చేయడం అంత సులభం కాకపోవచ్చు. ఎన్నికల్లో ఓట్లుదండుకోవడానికి ఇది ఉపయోగపడవచ్చు. రెండు పార్టీలూ ఇదే పథకాన్ని వల్లిస్తుండటం వల్ల ఎవరి వైపు ప్రజలు మొగ్గుచూపుతారో మరి.

# ఎప్పుడూ ప్రజల పక్షమే!



దేశం మరో గొప్ప నాయకుడు, దార్శనికుడుని కోల్పోయింది. మహామహులకే ముచ్చెమటలు పట్టించి, శ్రామిక, కార్మిక వర్గానికి అండగా ఉండి జీవితమంతా దేశ సేవకే అంకితం చేసిన జార్జ్ ఫెర్నాండెజ్‌ని కోల్పోవడం తీరని లోటు. ఈ అలుపెరగని ప్రజాపోరాట నాయకుడు తాను మినిస్టర్‌గా ఉన్నా.. సగటు వ్యక్తిగా ఉన్నా.. ఎల్లప్పుడూ అతి సాధారణ జీవితాన్ని గడిపేరు. కేంద్ర రక్షణ మంత్రిగా ఉన్నా తన బట్టలు స్వయంగా ఉతుక్కొనేవారు. సెక్యూరిటీ, ప్రొటోకాల్ అంటూ హంగూ ఆర్భాటాలకు వెళ్లకుండా సామాన్యులతో కలిసి ఇమిడిపోయేవారు. పదవికోసమో, అక్రమార్జన కోసమో పాకులాడి ఏ ఎండకా గొడుగు ఎన్నడూ పట్టలేదు. అవతలి వ్యక్తి ఎంతటి ఉద్దండులైనా తాను నమ్మిన సిద్ధాంతాల కోసం ఆజన్మాంతం అలుపెరగకుండా పోరాడిన వీరుడుగా ఫెర్నాండెజ్ చరిత్రలో సుస్థిర స్థానం సంపాదించుకున్నారు. ప్రజా శ్రేయస్సు, శాంతియుత పాలన సాధనలో తమ పర పక్షం తేడా చూపని నేత ఫెర్నాండెజ్ అని చెప్పడానికి ఉదారణ. తమ మిత్రపక్షం బీజేపీ పాలనలో ఉన్న గుజరాత్ రాష్ట్రంలో 2002లో మత కల్లోలాలతో అట్టుడికిపోనపుడు రాష్ట్రపతి పాలన విధించి ప్రాణ నష్టాన్ని నివారించాల్సిందిగా ప్రధాని వాజపేయికి ఫెర్నాండెజ్ సూచించారు. టాక్సీ డ్రైవర్లు, మున్సిపాలిటీ, బస్సు కార్మికుల నుంచి బ్యాంక్ ఉద్యోగుల కోసం ఫెర్నాండెజ్ చేసిన సేవ మరువలేనిది. దేశంలో ట్రేడ్ యూనియన్, కార్మిక సంఘాలకి ఆయువు పోసిన వారిలో ఫెర్నాండెజ్ పేరు అగ్రభాగాన నిలుస్తుంది.

బ్యాంకుల జాతీయకరణకు పూర్వం ప్రయివేటు బ్యాంకుల నుంచి కార్మిక శ్రామిక వర్గానికి రుణాలు మంజూరు కావాలంటే మూడు చెరువులు తాగాల్సిన పరిస్థితి. తక్కువ వడ్డీ రేట్లతో రుణాలు సునాయాసంగా కార్మికులకు లభించాలనే ఉద్దేశ్యంతో ఫెర్నాండెజ్ కార్మికులకు మొట్టమొదటి సహకార బ్యాంకు సృష్టికి శ్రీకారం చుట్టారు. దాని ఫలితమే 1968లో బాంబే లేబర్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ ఉద్భవించింది. ఫెర్నాండెజ్ శ్రామిక విప్లవానికి నాంది బొంబాయి నౌకాశ్రయంలో పడింది. అక్కడ పనిచేసే కార్మికులకు యూనియన్ నాయకుడిగా ఫెర్నాండెజ్ జీవితం ప్రారంభించారు. వాజపేయి నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం పడిపోకుండా, మళ్ళీ ఎన్నికలు ప్రజల నెత్తి మీదకి రుద్దకుండా జార్జి ఫెర్నాండెజ్ 1999లో వహించిన పాత్రకు యావన్మంది భారతీయులు రుణపడి ఉంటారు. వ్యక్తి పూజ ఎరగని ఫెర్నాండెజ్ ప్రభుత్వాన్ని కాపాడడం కోసం అప్పటి తమిళనాడు ముఖ్యమంత్రిని కాళ్లావేళ్లా బతిమాలేరు. ఎందరో నియంతలు, కఠిన రాజకీయ వ్యక్తులను సహితం సింహంలా ఎదుర్కొన్న ఫెర్నాండెజ్, జయలలిత అపాయింట్‌మెంట్ కోసం ఓరిమి వహించి గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చింది. ఆవిడెప్పుడు రమ్మంటే అప్పుడు ఢిల్లీ నుంచి చెన్నైకి కొట్టిన బంతిలా తిరిగేరు. ఎంత అవమానానికి గురైనా భారత ప్రజాస్వామ్యాన్ని కాపాడడమే లక్ష్యంగా చివరివరకు కృషి చేశారు. శత్రువుకి మిత్రుడు కూడా శత్రువుగా పరిగణింపబడటం సాధారణం. రాజకీయ రంగం అతీతం కాదు. 1974లలో రైల్వే సమ్మె సందర్భంగా ఫెర్నాండెజ్‌కు డీఎంకే కరుణానిధితో ఏర్పడిన స్నేహం 1999లో శాపంగా మారింది. అనివార్య కారణాల వలన అప్పటి నావల్ చీఫ్ అడ్మిరల్ విష్ణుభగవత్‌ని తొలగించాల్సిన పరిస్థితి వస్తే సాకు కోసం ఎదురుచూస్తోన్న జయలలిత విష్ణు భగవత్‌ని తిరిగి తీసుకోవాలి లేదా ఫెర్నాండెజ్‌ని తొలగించాలి అని డిమాండ్ చేసినా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఫలితంగా వాజ్‌పేయి ప్రభుత్వాన్ని పడగొట్టింది జయలలిత.

భారతదేశ ఆర్థిక వ్యవస్థ, పరిశ్రమలు శ్రామిక శక్తిపై ఆధారపడిన రోజుల్లో శ్రామిక శక్తిని, పేదలని ఉద్యమం బాట పట్టించి కార్మిక సంఘాలను బలోపేతం చేసి సాధికారత కల్పించడంలో ఫెర్నాండెజ్ పాత్ర అమోఘమైనది. తదనంతరం కూడా శ్రామిక సంఘాల నాయకులు ఆయన చేసిన మేలుని ఆజన్మాంతం గుర్తుంచుకుంటారు. ఫెర్నాండెజ్ నాయకత్వ నైపుణ్యం, పట్టుదల, శక్తియుక్తులకు మచ్చుతునక 1974లో జరిగిన చారిత్రాత్మక రైల్వే సమ్మె. బడుగు వర్గాలు, శ్రామిక వర్గం హక్కుల కోసం పట్టుబట్టి 20రోజుల పాటు రైల్వే సమ్మె నిర్వహించి నాయకత్వం వహించి యావత్ దేశం స్థంభించి పోయేలా చేశారు ఫెర్నాండెజ్. ప్రపంచంలో జరిగిన అతిపెద్ద పారిశ్రామిక సమ్మెలలో ఒకటిగా 1974నాటి రైల్వే సమ్మె చరిత్రలో నిలిచిపోతుంది. మరో కార్మిక నేత మధు దండావతే రైల్వే మినిస్టర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన వెంటనే సమ్మెలో పాల్గొన్న కారణంగా విధులనుంచి బర్తరఫ్ అయిన రైల్వే ఉద్యోగులను తిరిగి ఉద్యోగంలోకి తీసుకున్నారు. 1960లలో జార్జ్ ఫెర్నాండెజ్ ఒక ఆందోళనకారుడుగా ముద్రపొందారు. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ కార్మికులకు మద్దతుగా ప్రకటించిన రైల్వే సమ్మె సమయంలో రైళ్లను ఆపే క్రమంలో పోలీసుల లాఠీ ఛార్జీలకు లోనయ్యాడు. నాగపూర్ సెంట్రల్ జైలులో నిర్బంధించబడ్డాడు. ఈ రోజు రైల్వేలో ఇన్ని యూనియన్లు ఉద్భవించి శ్రామిక ప్రయోజనాలకు రైల్వే శాఖ ప్రాధాన్యత ఇస్తోందంటే అది ఫెర్నాండెజ్ పుణ్యమే. దేశంలో అత్యవసర పరిస్థితిని విధించిన ప్రధాన మంత్రి ఇందిరా గాంధీకి ఈ సోషలిస్ట్ నేత ఏకు మేకై కూర్చుని ప్రతిఘటించిన విధం ఫెర్నాండెజ్ యొక్క పోరాట పటిమకు మచ్చుతునక. జనతా ప్రభుత్వం పాలనలో స్వదేశీ ఉద్యమం కోకాకోలాతో పాటు టెక్నాలజీ సంస్థ ఐబీఎంను దేశం నుంచి వెళ్లగొట్టడం లాంటి వివాదాస్పద ఘట్టాలు ఫెర్నాండెజ్‌ను జీవితాంతం వెంటాడాయి. పోఖ్రాన్ అణు పరీక్షల విజయంలో అప్పటి రక్షణ మంత్రిగా ఫెర్నాండెజ్ భాగస్వామి. వీపీ సింగ్ జనతా దళ్ ప్రభుత్వంలో జార్జి ఫెర్నాండెజ్ రైల్వే మంత్రిగా బాధ్యతలు వహించారు. వెనువెంటనే కొంకణ్ రైల్వే ప్రాజెక్ట్ నిర్మాణానికి కంకణం కట్టుకున్నారు. కొంకణ్ రైల్వే ప్రాజెక్ట్‌కి శ్రీధరన్ ని ఎంపిక చేసి నిర్మాణ బాధ్యత అప్పగించిన 11 ఏళ్లకు 1998 జనవరి 26న కొంకణ్ రైల్వే మొదటి రైలు ప్రారంభమైంది.

జీవితాంతం బడుగు వర్గాలకోసం ప్రతిపక్షం పాటుపడిన సోషలిస్టు నేత ఫెర్నాండెజ్‌ను కార్గిల్ శవపేటికల కుంభకోణం అని సృష్టించి దానిలో ఇరికించి తన రాజకీయ జీవితానికి మాయని మచ్చ పెట్టాలన్న ఆనాటి ప్రతిపక్షం కుటిల ప్రయత్నాలు ఫలించలేదు. దేశ న్యాయస్థానాల్లో జార్జి ఫెర్నాండెజ్‌పైచేసిన ఆరోపణలు వీగిపోయాయి. కాకపోతే ఒక నిస్వార్థపూరిత రాజకీయ నాయకుడు, ప్రజ్ఞాశాలి, రక్షణమంత్రిని దేశం చేజేతులా కోల్పోవాల్సి వచ్చింది. 1977లో బీహార్‌లో ముజఫర్ పూర్ నుంచి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు జనం పెద్దపీట వేసి అఖండ ఆధిక్యతతో గెలిపించారు. అదే ఫెర్నాండెజ్ చివరిసారిగా 2009లో లోక్‌సభ ఎన్నికల్లో ముజఫర్‌పూర్ పోటీ చేస్తే 20వేల ఓట్లు కూడా రాబట్టుకోలేకపోయారు.



సునీల్ ధవళ, 9741747700

# ఏడు దశాబ్దాల సమస్యకు పరిష్కారం

దాదాపు ఏడు దశాబ్దాల నుంచి ఉన్న 'చుక్కల' భూముల సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించింది. ఆ రైతుల కళ్లలో ఆనందం కనిపిస్తోంది. దాదాపు 64 ఏళ్లుగా తాతలు, తండ్రులు, తరువాత తాము సాగు చేసుకుంటున్నా ఆ రైతులకు ఈ భూములపై హక్కులు లేవు. వారసులకు రాయడానికి గానీ, అవసరాలకు అమ్ముకోవడానికి గానీ అవకాశంలేదు. ఏడు దశాబ్దాలుగా వారు ఎమ్మార్వో, ఆర్డీఓ, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. కొందరు కోర్టులను ఆశ్రయించారు. 1954 నుంచి ఈ సమస్య ఉంది. గతంలో ఏ ప్రభుత్వం ఈ భూములపై ఒక నిర్ణయం తీసుకోలేదు. రైతుల బాధలు స్వయంగా తెలుసుకున్న సీఎం చొరవ తీసుకుని విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయం వల్ల వేల మంది రైతులు ప్రయోజనం పొందనున్నారు. సీఎం ఆదేశాల ప్రకారం రిజిస్ట్రేషన్ చట్టం1908 లోని 22ఏ1లో నిషేధిత ఆస్తుల జాబితా నుంచి చుక్కల భూములను తొలగిస్తూ 2017 జూలై 14న ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ ప్రకారం రైతుల ఆధీనంలో సాగులో ఉన్న చుక్కల భూములను మాత్రం ఆ తేదీ నుంచి ప్రైవేటు పట్టా భూములుగా పరిగణించాలి. అయితే వివిధ కారణాల వల్ల ఆ ఆదేశాలు అమలుకాలేదు. రైతుల బాధలు తీరలేదు. పరిస్థితులను తెలుసుకున్న సీఎం చంద్రబాబు నాయుడు రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులతో సమావేశమై, దీనిని తీవ్రమైన సమస్యగా పరిగణించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. దాంతో జనవరి 4న జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయిలోని రెవెన్యూ అధికారులకు మార్గదర్శక సూత్రాలు పంపారు. చుక్కల భూముల సమస్య ప్రధానంగా గుంటూరు, అనంతపురం, చిత్తూరు, ప్రకాశం, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు, కర్నూలు, వైఎస్ఆర్ కడప జిల్లాలలో ఉంది. ఈ భూముల సమస్యలకు సంబంధించి ఈ జిల్లాల నుంచి జనవరి 25వ తేదీ వరకు 86,307 వినతి పత్రాలు అందాయి. కర్నూలు జిల్లా నుంచి అత్యధికంగా 25,801, ఆ తరువాత గుంటూరు జిల్లా నుంచి 18,260, అనంతపురం జిల్లా నుంచి 15,316 వినతి పత్రాలు అందాయి. ఈ ఫిర్యాదులన్నిటిని రెవెన్యూ సిబ్బంది పరిశీలించింది. జిల్లా కలెక్టర్లు జారీ చేసిన ఆదేశాల ప్రకారం రెవెన్యూ సిబ్బంది ఈ ఏడు జిల్లాలలో 3,189 గ్రామ సభలు నిర్వహించి, రైతులు, గ్రామస్తుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. అత్యధికంగా కర్నూలు జిల్లాలో 810 గ్రామ సభలు నిర్వహించారు. కడపలో 642, గుంటూరు జిల్లాలో 505 నిర్వహించారు. చుక్కల భూములను స్వాధీనంలో ఉంచుకుని, సాగుచేసుకుంటున్నవారు ప్రభుత్వం నిర్ణయించిన పత్రాలలో ఏదోఒకటి చూపిస్తే ఆ భూమి వారికి సంబంధించినదిగా భావించి రిజిస్టర్ లో వారి పేరు నమోదు చేస్తున్నారు. రిజిస్ట్రేషన్, లింకు డాక్యుమెంట్ పత్రాలు, రిజిస్ట్రేషన్ శాఖ నుంచి రికార్డు ఆఫ్ హోల్డింగ్స్ నమోదు చేసిన పత్రాలు, ఎన్‌క్యూంబరెన్స్ పత్రం,10(1) అకౌంట్, భూమి శిస్తు రసీదులు, రెవెన్యూ శాఖ జారీ చేసిన ఆర్‌వోఆర్ రికార్డు, న్యాయస్థానాలు, సంబంధిత అధీక త అధికారి జారీ చేసిన ఉత్తర్వు ప్రతులు వంటి వాటిని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి మార్పులు చేర్పులు చేస్తున్నారు. 2017 జూలై 14వ తేదీకి ముందు 12 ఏళ్లు ఆధీనంలో ఉన్నట్లు ఏవైనా ఆధారాలు చూపినా రిజిస్టర్ లో వారి పేరు నమోదు చేస్తున్నారు. ఆర్వోఆర్ (రికార్డ్ ఆఫ్ రైట్స్)చట్టం ప్రకారం 1బి రిజిస్టర్ 2వ కాలమ్ లో నమోదైన పట్టాదారు పేరుని సరిచూసుకొని తదనుగుణంగా 1బి రిజిస్టర్ 8వ కాలమ్‌లో కొనుగోలు లేదా వారసత్వం లేదా వంశపారంపర్యం అని నమోదు చేసినవాటిని నిషేధిత జాబితా నుంచి తొలగించారు.

8వ కాలమ్‌లో ఏమీ రాయకపోయినా పట్టాదారు భూమిగా పరిగణించి నిషేధిత జాబితా నుంచి తొలగించారు. 8వ కాలమ్ లో 1954కు ముందు ఇచ్చిన డి పట్టా, డికెటి పట్టా, అసైన్ మెంట్ భూములు అని నమోదు చేసినట్లైతే వాటిని కూడా నిషేధిత జాబితా నుంచి తొలగించారు. 1954 తరువాత ప్రభుత్వం ఇచ్చిన భూములు నిషేధిత జాబితాలోనే కొనసాగుతాయి. నిషేధిత భూముల నుంచి చుక్కల భూములతోపాటు ఇతర భూములను తొలగించి సెక్షన్ 22ఏ1 (ఏ) టు (డి) కొత్త జాబితాని నేరుగా రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు పంపుతారు. సెక్షన్ 22ఏ1(ఇ) జాబితాని ప్రభుత్వానికి పంపుతారు. ప్రభుత్వం దానిని గెజిట్ లో ప్రచురిస్తుంది.

అందిన వినతి పత్రాలు, ఫిర్యాదులలో 80,268 అంటే 93 శాతం పరిష్కరించారు. 30,148 వినతులకు సంబంధించిన భూములు వ్యక్తిగతంగా పట్టాలు పొందడానికి అర్హమైనవిగా నిర్ధారించారు. మిగిలిన వాటిని ప్రభుత్వ, అసైన్డ్ భూములుగా తేల్చారు. 928 ఫిర్యాదులు కోర్టు పరిధిలో ఉన్నాయి. 5,052 పరిశీలనలో ఉన్నాయి. వినతులన్నిటినీ వంద శాతం పరిష్కరించి గుంటూరు జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. ఈ జిల్లాలో ఒక్క కేసు కూడా కోర్టు పరిధిలో లేదు. పెండింగ్ లో లేదు. నెల్లూరు జిల్లాలో కూడా ఒక్క కేసు కూడా పెండింగ్ లో లేదు. అయితే ఈ జిల్లాలో 267 కేసులు కోర్టు పరిధిలో ఉన్నాయి. అనంతపురం జిల్లాలో 98.78 శాతం, చిత్తూరు జిల్లాలో 98.25 శాతం, ప్రకాశంలో 97.65 శాతం, నెల్లూరులో 97.07 శాతం, కర్నూలులో 85.78, కడపలో 81.64 శాతం కేసులు పరిష్కరించారు. మిగిలిన వాటిని కూడా పది రోజులలో పరిష్కరించే అవకాశం ఉంది.

ఇక సెక్షన్ 22ఏ((1)(ఏ), (1)(బి), (1)(సి), (1)(డి), (1)(ఇ)) కి సంబంధించి 13 జిల్లాల్లో జనవరి 25 నాటికి మొత్తం 15,850 కేసులు ఉండగా, 14,948 అంటే 94.31 కేసులు పరిష్కరించారు. సీఎం ఆదేశాల ప్రకారం మిగిలిన కేసులను కూడా త్వరగా పరిష్కరించడానికి రెవెన్యూ సిబ్బంది చురుకుగా పని చేస్తోంది. ఇంకా 902 కేసులు మాత్రమే పెండింగ్ లో ఉన్నాయి. ఈ కేసుల పరిష్కారంలో ప్రకాశం జిల్లా 98.97 కేసులు పరిష్కరించి మొదటి స్థానంలో నిలిచింది. ఆ తరువాత వరుసగా క ష్ణా (98.29) ద్వితీయ, శ్రీకాకుళం (97.77) త తీయ స్థానాల్లో నిలిచాయి. 78.07 శాతం కేసులు పరిష్కరించి కర్నూలు జిల్లా చివరి స్థానంలో ఉంది. కోర్టు పరిధిలో లేని మిగిలిన వాటిని కూడా సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడానికి రెవెన్యూ యంత్రాంగం క షి చేస్తోంది. అన్ని తాజా జాబితాలను జిల్లా కలెక్టర్లు ఆయా రిజిస్ట్రార్ కార్యాలయాలకు పంపుతారు. దాంతో జిల్లా కలెక్టర్లు అనుమతించిన భూములపై సాగు చేసుకునేవారికి హక్కు లభిస్తుంది. వారు ఆ భూములను అమ్ముకోవడానికి, వారసులకు రాసుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది. దీర్ఘకాలంగా ఉన్న ఈ భూ సమస్యలను పరిష్కరిస్తున్నందువల్ల అనేక మంది రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

-శిరందాసు నాగార్జున, 9440222914

## పీవీ పేరిట కొత్త జిల్లా కావాలి!

పాలనా సౌలభ్యం కోసం తెలంగాణ ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు కొత్త జిల్లాలను ఏర్పాటు చేయడం హర్షణీయం.ప్రజల ముంగిట్లోకి పాలనను తీసుకుని వచ్చేందుకు ఆయన తీసుకుంటున్న చర్యల వల్ల ప్రజలకు మేలు జరుగుతోంది.పది జిల్లాలను 31 జిల్లాలుగా చేసిన ఘనత ఆయనదే.అదే రీతిలో హుజూరాబాద్ కేంద్రంగా కొత్త జిల్లాను ఏర్పాటు చేసి దానికి మాజీ ప్రధాని పీవీ నరసింహారావు పేరు పెట్టాలని కోరుతున్నాం. హుజూరాబాద్ కేంద్రంగా కొత్త జిల్లా కోసం ఈ ప్రాంత ప్రజలు నాలుగు దశాబ్దాలుగా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ప్రతి ప్రభుత్వాన్నీ కోరుతున్నారు. తెలంగాణలో జిల్లాలు, డివిజన్లు ,మండలాల పునర్వ్యవస్థీకరణ రగడ మళ్ళీ రాజుకుంది.తెలంగాణలో ములుగు,నారాయణ పేట లు కేంద్రాలుగా కొత్త మండలాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.దీంతో ఎక్కడికక్కడ కొత్త మండలాల కోసం డిమాండ్లు పెరుగుతున్నాయి.హుజూరాబాద్ కేంద్రంగా పద్నాలుగు మండలాలతో కొత్త జిల్లాను ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత ప్రజలు ఎంతో కాలంగా కోరుతున్నారు.మిర్యాల గూడాను జిల్లాగా ప్రకటించాలని సిపిఎం పట్టుబడుతోంది. ఏటూరు నాగారం కేంద్రంగా కొత్త జిల్లాను ఏర్పాటు చేయాలని ఆదివాసులు కోరుతున్నారు. ఈ డిమాండ్లపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయంతీసుకునే తరుణంలో హుజూరాబాద్ కేంద్రంగా కొత్త జిల్లాలను ఏర్పాటు చేయాలన్న డిమాండ్ ను పరిశీలించాలని కోరుతున్నాం.

-ఆర్.ఆర్

గళం

## కక్ష సాధిస్తున్న అమెరికా

అమెరికా పెత్తనాన్ని ధిక్కరిస్తూ సామ్యవాదాన్ని అవలంబిస్తున్న దేశంగా నిలుస్తోన్న దక్షిణ అమెరికా దేశం వెనెజులా తీవ్ర సంక్షోభంలో ఉంది. గత కొన్నేళ్లుగా ఆర్థిక యుద్ధంలో ఉన్నట్లు ప్రకటించిన ఆ దేశం ప్రస్తుతం రాజకీయ, సామాజిక సంక్షోభంలో చిక్కుకోవడంలో అమెరికా హస్తం పెద్ద పాత్ర వహిస్తుంది. ఆ దేశపు తిరుగులేని నేత చావెజ్ మరణించిన పిమ్మట అధ్యక్షుడిగా మదురో ఎన్నిక కాబడినా ఆ దేశపు రాజకీయ, ఆర్థిక అంతర్గత విషయాల్లో నేరుగా తలదూర్చడం అమెరికా పెద్దల వశం కాలేదు. అందుకనే పరోక్ష పద్ధతుల్లో వెనెజులా దేశాన్ని దారిలోకి తెచ్చుకోడానికి వారు చూస్తున్నారు. ఒబామా అధ్యక్షుడిగా ఉన్నప్పుడు మొదలైన ఆంక్షల యుద్ధం ట్రంప్ జమానాలో మరింత ఉధృతమైంది. వెనెజులా దేశానికి ఆదాయంలో ముఖ్య భాగం పెట్రోల్ ఎగుమతులు ద్వారా వస్తుంది. అమెరికా అంచెలంచెలుగా ఆ దేశం నుండి పెట్రోల్ దిగుమతులు తగ్గిస్తూ వచ్చింది. ఆ దేశంలో ఉన్న పెట్రోల్ బావుల్ని గతంలో చావెజ్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు జాతీయం చేసి ప్రయివేట్ శక్తుల్ని కట్టడి చేసాడు. గత కొద్ది ఏళ్లుగా పెట్రోల్ ధరలు తగ్గుతూ రావడంతో వారి ఆదాయం తగ్గింది. ద్రవ్యోల్బణం కొన్ని లక్షల శాతం పెరిగింది.మందులు,తిండి కొరత పెరిగింది. ప్రజారోగ్యం ఉచితమే అయినా మందుల కొరత,సిబ్బంది కొరతతో దిగజారింది. ముప్పై లక్షల మంది ఉపాధి వెతుక్కొంటూ దేశం విడిచి వెళ్లినట్టు తెలుస్తోంది. ఇలాంటి సందర్భంలో రాజకీయ సంక్షోభం అదనం. అంతర్జాతీయ సమాజం ఈ దుందుడుకు చర్యని ఖండించాలి. కష్టకాలంలో ఉన్న సాటి దేశం నిలదొక్కుకునేలా సాయపడాలి. గైడోని అధ్యక్షుడిగా గుర్తించడం కుదరదంటూ, ఎవరి అంతర్గత విషయాలు వారే పరిష్కరించుకోవాలంటూ మంచి దౌత్యనీతి చూపించిన భారత్ వెనెజులాకు స్నేహహస్తం అందించాలి.

డా.డి.వి.జి.శంకరరావు, మాజీ ఎంపీ, పార్వతీపురం

# రియల్ భూమ్ తగ్గించాం!

◆ నోట్లరద్దుతో యువతకు సొంతింటి కల సాకారం
◆ సూరత్ పర్యటనలో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ:** లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను క్యాష్ చేసుకునేందుకు ప్రధాని మోడీ విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. పాత పెద్దనోట్ల రద్దుతో జనం అల్లాడిపోయారని అంతా అనుకుంటున్న వేళ.. మోడీ మాత్రం కొత్త పల్లవి అందుకున్నారు. నోట్ల రద్దు వల్లే యువత కలలు నెరవేరుతున్నాయన్నారు. సొంతింటిని నిర్మించుకోవాలనుకున్న యువతకు నోట్లరద్దు వల్ల మేలు జరిగిందని.. ధరలు తగ్గడంతో వారి కలలను సార్థకం చేసుకుంటున్నారని చెప్పారు. తాము నాలుగున్నరేళ్లలో చేసిన అభివృద్ధిని గత ప్రభుత్వాలకు 25 ఏళ్లు పడుతుందని చురకలంటించారు.గుజరాత్‌లోని సూరత్ ఎయిర్ పోర్టుకు నూతనంగా ఏర్పాటు చేయబోయే టర్మినల్ పనులకు ప్రధాని శంకుస్థాపన చేశారు. నల్లధనాన్ని నిరోధించడం వల్ల రియల్ ఎస్టేట్ భూం పడిపోయి.. అందుబాటు ధరల్లో ఇళ్లు నిర్మించుకునే వెసలుబాటు కలిగిందని యువత తనతో చెప్పారన్నారు. ఉడాన్ పథకం ద్వారా సామాన్యులకు సైతం గగనయాన సౌకర్యాన్ని కల్పించామన్నారు. నాలుగున్నరేళ్ల ఎన్డీఏ పాలనలో 1.30 కోట్ల ఇళ్లు నిర్మించామన్న మోడీ.. యూపీఏ పదేళ్ల పాలనలో కేవలం 25 లక్షల ఇళ్లను మాత్రమే నిర్మించగలిగిందని విమర్శించారు. గత 30 ఏళ్లుగా హంగ్ పార్లమెంట్‌తో అభివృద్ధి కుంటుపడిందన్న మోడీ.. నాలుగున్నరేళ్ల క్రితం ప్రజలు పూర్తి మెజారిటీ ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేయడం వల్లే అభివృద్ధిలో దేశం దూసుకుపోతుందని చెప్పారు.

### సొమ్మసిల్లిన టెక్నీషియన్..స్పందించిన మోడీ

సూరత్ సభలో ప్రధాని మోడీ ప్రసంగిస్తున్న సమయంలో ఓటెక్నీషియన్ సొమ్మసిల్లి పడిపోయాడు.పెద్దపెద్ద ఎల్ఈడీ స్క్రీన్లు అమర్చడంతో వెంటనే గమనించిన మీడియా ప్రతినిధులు అతడికి తాగునీరు అందించారు. ఇది గమనించిన తన ప్రసంగం ఆపి.. టెక్నీషియన్‌కు సాయం చేయాలని సెక్యూరిటీ సిబ్బందిని ఆదేశించారు.దీంతో అతన్ని వెంటనే అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు.

### ఉప్పు సత్యాగ్రహ మెమోరియల్, మ్యూజియం జాతికి అంకితం

గుజరాత్ పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ నవ్సరీ జిల్లాలో ఉప్పుసత్యాగ్రహ మెమోరియల్,మ్యూజియంను జాతికి అంకితం చేశారు. దండి ఉప్పు సత్యాగ్రహం కాలంలో గాంధీజీ వాడిన వస్తువులు, సత్యాగ్రహ విశేషాలను తెలియజేసే కథనాలతో కూడిన 24 కుడ్య చిత్రాలను మ్యూజియంలో పొందుపరిచారు. మహాత్మాగాంధీ 71వ వర్ధంతిని పురస్కరించుకుని ఈ రెండింటిని జాతికి అంకితం చేశారు.ఆంగ్లేయుల పాల నలో ఉప్పుపై పన్ను వేయడాన్ని నిరసిస్తూ గాంధీజీ 80 మంది సత్యాగ్రహులతో కలిసి సబర్మతీ ఆశ్రమం నుంచి దండి వరకు కాలినడకననడిచి (241 మైళ్లు) నిరసన తెలియజేశారు.

# అంబానీ కోసం ఎయిర్‌ఫోర్స్‌నే అమ్మేశారు

ప్రధానిపై రాహుల్ తీవ్ర విమర్శలు



**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ మరోసారి ప్రధాని మోడీ లక్ష్యంగా విమర్శలు సంధించారు. అనిల్ అంబానీకి మేలు చేసేందుకు మోడీ.. ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌ను అమ్మేశారని ఆరోపించారు. అనిల్ అంబానీకి రూ.30వేల కోట్లు లాభం చేకూర్చేందుకు దేశంలోని యువత అవకాశాలను మోడీ దోచుకున్నారని మండిపడ్డారు. యూత్ కాంగ్రెస్ పబ్లిక్ అవుట్ రీచ్ ప్రచారంలో భాగంగా యువ క్రాంతి యాత్ర సభలో ప్రసంగించిన రాహుల్..అనిల్ అంబానీ కోసం మోడీ యువత అవకాశాలను దోచుకున్నారని యావత్ దేశానికి తెలుసు అని వ్యాఖ్యానించారు.మోడీజీ రాఫెల్ ఒప్పందం కోసం భారతీయ వాయుసేనను మోడీ అమ్మశారు. మీకు రాత్రుల్లో నిద్రపట్టడం లేదు. ఒకవేళ నిద్రపడితే కలలో కూడా అనిల్ అంబానీ, రాఫెల్ జెట్, ఐఏఎఫ్ అమరులే కనిపిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు రాఫెల్ గుట్టుచెబుతోందనే మీరు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. అని రాహుల్ విమర్శించారు. రాఫెల్ ఒప్పందంలో మార్పులు చేసేటప్పుడు మోడీ రక్షణమంత్రిని కూడా సంప్రదించలేదని నాటి రక్షణ మంత్రి మనోహర్ పారికర్ చెప్పారని అన్నారు. దేశ ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ చారిత్రక నిర్ణయం తీసుకుందన్న రాహుల్.. కేంద్రంలో తాము అధికారంలోకి వస్తే ప్రజలకు కనీస మద్దతు పథకాన్ని అమలు చేస్తుందని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ పారిశ్రామిక వేత్తలకు వ్యతిరేకం కాదన్న రాహుల్..ఆశ్రిత పెట్టుబడిదారులకు మాత్రమే వ్యతిరేకమని చెప్పుకొచ్చారు.

# నీచ రాజకీయాలు మానుకో: పారికర్

**న్యూఢిల్లీ:** గోవా ముఖ్యమంత్రి మనోహర్ పారికర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తనతో జరిగిన భేటీని కూడా రాహుల్ రాజకీయంగా వాడుకున్నారని మండిపడ్డారు. వ్యక్తిగతంగా ఐదు నిమిషాలు తనతో భేటీ అయిన రాహుల్ గాంధీ.. తన ఆరోగ్యం గురించే ఆరా తీశారని.. రాఫెల్ అంశం చర్చకు రాలేదని చెప్పుకొచ్చారు. అయినప్పటికీ మీడియాలో ఇద్దరి మధ్య రాఫెల్ గురించిన చర్చ జరిగిందని కథనాలు రావడంపై పారికర్ మండిపడ్డారు. రాహుల్ చెప్పకుంటే మీడియాలో అలాంటి కథనాలు ఎలా వస్తాయని పారికర్ ప్రశ్నించారు. రాఫెల్ నూతన ఒప్పందంలో పారికర్ చేసేదేం లేకుండా మోడీయే పెద్దన్న పాత్ర పోషించారని రాహుల్ ఆరోపించారు. ఈనేపథ్యంలో రాహుల్ వ్యాఖ్యలను ఖండిస్తూ పారికర్ ఓలేఖను విడుదల చేశారు.

# ఎంపీ టికెట్ దరఖాస్తుకు రూ.25వేలు

◆ టికెట్ల కోసం అన్నాడీఎంకే నేతల క్యూ
◆ ఫిబ్రవరి 4 నుంచి 10వ వరకు విక్రయాలు



**చెన్నై:** లోక్‌సభ ఎన్నికల సమీపిస్తున్న వేళ తమిళనాడు అధికార పార్టీ అన్నాడీఎంకే వినూత్న నిర్ణయం తీసుకుంది. తమిళనాడు, పుదుచ్చేరిలో పార్టీ నుంచి ఎంపీలుగా పోటీ చేసేందుకు ఆశావహులు క్యూకట్టడంతో దరఖాస్తుకు రూ.25 వేల ఫీజును నిర్ణయించింది..ఎంపీ స్థానం నుంచి పోటీ చేయాలనుకునే ఆశావహులు రూ.25వేల పెట్టి దరఖాస్తు తీసుకోవాల్సిందే. దరఖాస్తు తీసుకున్నంత మాత్రాన టికెట్ పక్కా అనుకుంటే పొరపాటే.. పోటీలో ఉండేదెవరనేది తర్వాత తెలుస్తాం.. అని అన్నాడీఎంకే ప్రకటించింది. దరఖాస్తులు ఫిబ్రవరి 4 నుంచి 10 వ తేదీవరకు అందుబాటులో ఉంటాయని అన్నాడీఎంకే కోఆర్డినేటర్ పన్నీర్ సెల్వం, జాయింట్ సెక్రటరీ పలనిస్వామి పేర్కొన్నారు. తమిళనాడు మొత్తం 39 ఎంపీ స్థానాలుండగా..గత ఎన్నికల్లో అన్నాడీఎంకే 37 స్థానాలను కైవశం చేసుకుంది.వచ్చే లోక్‌సభ ఎన్నికల్లోనూ పార్టీకే మెజారిటీ స్థానాలు దక్కుతాయని బలంగా విశ్వసిస్తున్న అన్నా డీఎంకే నాయకులు.. పార్టీ ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణలు చేయడంతో పన్నీరు, పళని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. డీఎంకే అధినేత్రి జయలలిత మరణాంతరం పన్నీరు సెల్వం, పళనిస్వామి అన్నాడీఎంకేలో కీలక పాత్ర పోషిస్తున్నారు. వీరిద్దరిలో పళని స్వామి ప్రస్తుతం తమిళనాడు ముఖ్యమంత్రి కాగా.. పన్నీరుసెల్వం డిప్యూటీ సీఎం హోదాలో ఉన్నారు.

---

శ్రీయుత ప్రత్యేక కలెక్టరు (భూ.సే.), తెలుగు గంగ ప్రాజెక్టు నెల్లూరు వారి కార్యవర్తనములు
ప్రస్తుతము : శ్రీమతి సదా భార్గవి యం.ఏ.,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

## ఫారం నెం.VI (ఎ)

(2013వ సంవత్సరము 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పున:స్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 19, సబ్ రూల్ (1)ననుసరించి)

### ప్రాథమిక ప్రకటన

ఆర్సీ.ఎ3.218/18 తేది : 08-01-2019

ఈ దిగువ నుదహరించిన షెడ్యూల్ దాఖలా 135.27 ఎకరములు భూములు నెల్లూరు జిల్లా, మర్రిపాడు మండలం, ఇర్లపాడు గ్రామము నందు ప్రజాహిత ఉపయోగార్థం అనగా బ్యాలెన్సింగ్ రిజర్వాయరు-III (సర్ఫస్ ఛానల్) నిర్మాణములోని భాగముగా భూమి కావలయునని శ్రీయుత ప్రత్యేక కలెక్టర్, తెలుగు గంగ ప్రాజెక్టు, నెల్లూరు వారు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున, 2013 సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పున:స్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) నిబంధనలననుసరించి ఇందుకు సంబంధించిన యావన్మందికి ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది.

ప్రత్యేక కలెక్టర్ (భూసేకరణ), తెలుగు గంగ ప్రాజెక్ట్, యస్.పి.యస్.ఆర్.నెల్లూరు వారు పైన పేర్కొనిన చట్టంలో సెక్షన్ /12 (3జి) క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించి ప్రత్యేక ఉపకలెక్టర్ (భూసేకరణ), సోమశిల ప్రాజెక్ట్, ఆత్మకూరు వారికి, వారి సిబ్బందికి మరియు పనివారలకు ఆ భూముల భూసేకరణకై పై సెక్షన్ క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించుటకు అధికారము ఇవ్వబడినది.

పై చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి, ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేది నుండి శ్రీ ప్రత్యేక కలెక్టర్ (భూసేకరణ), తెలుగు గంగ ప్రాజెక్ట్, యస్.పి.యస్.ఆర్.నెల్లూరు/ ప్రత్యేక ఉపకలెక్టర్ (భూసేకరణ), సోమశిల ప్రాజెక్ట్, ఆత్మకూరు వారి ముందస్తు అనుమతిలేనిదే, ఏ వ్యక్తి ప్రకటనలో తెలిపిన భూమిని ఏ విధమైన అమ్మకం/కొనుగోలు లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియజేయడమైనది.

పై చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి భూసేకరణపై ఏమైనా అభ్యంతరములు/ఆక్షేపణలు ఉన్నయెడల సంబంధించిన వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది) దినములలోగా శ్రీ ప్రత్యేక కలెక్టర్ (భూసేకరణ), తెలుగు గంగ ప్రాజెక్ట్, యస్.పియస్.ఆర్.నెల్లూరు, ప్రత్యేక ఉపకలెక్టర్ (భూసేకరణ), సోమశిల ప్రాజెక్ట్, ఆత్మకూరు వారి యెదుట అభ్యర్థనలు దాఖలు చేసుకొనవచ్చును.

### షెడ్యూలు

జిల్లా : శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు మండలం : మర్రిపాడు గ్రామం : ఇర్లపాడు (సర్ఫస్ ఛానల్)

| క్ర. సంఖ్య | సర్వే నెం./ సబ్ డివిజన్ నెం. | మొత్తం విస్తీర్ణం (ఎ. సెం) | భూసేకరణ క్రింద విస్తీర్ణం (ఎ.సెం) | తరగతి | పట్టాదారుని పేరు, | అనుభవదారుని పేరు | సరిహద్దులు | | | | చెట్లు, కట్టడములు, పంట వివరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | |
| 1 | 103-1బి | 0.06 | 0.06 | పట్టా మెట్ట | చాగం రామయ్య తండ్రి సిద్దయ్య | చాగం రామయ్య తండ్రి సిద్దయ్య | 88 | 104 | 89 | 144 | బీడు |
| 2 | 103-2బి | 0.53 | 0.53 | పట్టా మెట్ట | దండుబోయిన వెంగయ్య తండ్రి వేమనారయ్య | దండుబోయిన వెంగయ్య తండ్రి వేమనారయ్య | 88 | 104 | 89 | 144 | బీడు, తాటి -57 |
| 3 | 103-6ఎ | 0.96 | 0.96 | పట్టా మెట్ట | చాగం సుబ్బయ్య తండ్రి సిద్దయ్య | చాగం సుబ్బయ్య తండ్రి సిద్దయ్య | 88 | 104 | 89 | 144 | బీడు, తాటి -51 |
| 4 | 104-2 | 0.80 | 0.40 | పట్టా మెట్ట | చాగం ఓబులేషు తండ్రి రామస్వామి | చాగం ఓబులేషు తండ్రి రామస్వామి | 103 | 105 | 106 | 144 | బీడు |
| | | | 0.40 | పట్టా మెట్ట | చాగం పాపయ్య తండ్రి రామస్వామి | చాగం పాపయ్య తండ్రి రామస్వామి | 103 | 105 | 106 | 144 | బీడు |
| 5 | 105 | 3.54 | 0.25 | పట్టా మెట్ట | దుద్దుగుంట రవీంద్రరెడ్డి తండ్రి రామిరెడ్డి | దుద్దుగుంట రవీంద్రరెడ్డి తండ్రి రామిరెడ్డి | 103 | 100 | 106, 104 | 144 | బీడు,తాటి -76 |
| | | | 0.75 | పట్టా మెట్ట | దుద్దుగుంట శ్రీనివాసులు రెడ్డి తండ్రి రామిరెడ్డి | దుద్దుగుంట శ్రీనివాసులు రెడ్డి తండ్రి రామిరెడ్డి | 103 | 100 | 106, 104 | 144 | బీడు |
| | | | 1.28 | పట్టా మెట్ట | చాగం పాపయ్య తండ్రి రామస్వామి | చాగం పాపయ్య తండ్రి రామస్వామి | 103 | 100 | 106, 104 | 144 | బీడు తాటి-126 |
| | | | 1.16 | పట్టా మెట్ట | చాగం ఓబులేషు తండ్రి రామస్వామి | చాగం ఓబులేషు తండ్రి రామస్వామి | 103 | 100 | 106, 104 | 144 | బీడు |
| | | | 0.10 | పట్టా మెట్ట | దుద్దుగుంటనారయ్య తండ్రి ఎర్రయ్య | దుద్దుగుంటనారయ్య తండ్రి ఎర్రయ్య | 103 | 100 | 106, 104 | 144 | బీడు |
| 6 | 106 | 1.56 | 0.76 | పట్టా మెట్ట | దుద్దుగుంట నారయ్య తండ్రి ఎర్రయ్య | దుద్దుగుంట నారయ్య తండ్రి ఎర్రయ్య | 1,3 | 110 | 10, 91 | 105, 104 | సాగుభూమి |
| | | | 0.52 | పట్టా మెట్ట | దుద్దుగుంట మస్తానయ్య తండ్రి రామిరెడ్డి అలియాస్ బక్కయ్య | దుద్దుగుంట మస్తానయ్య తండ్రి రామిరెడ్డి అలియాస్ బక్కయ్య | 1,3 | 110 | 10, 91 | 105, 104 | సాగుభూమి |
| | | | 0.28 | పట్టా మెట్ట | దుద్దుగుంట వెంకటేశ్వర్లు తండ్రి రామిరెడ్డి అలియాస్ బక్కయ్య | దుద్దుగుంట వెంకటేశ్వర్లు తండ్రి రామిరెడ్డి అలియాస్ బక్కయ్య | 1,3 | 110 | 10, 91 | 105, 104 | సాగుభూమి |
| 7 | 109-1బి | 1.84 | 1.01 | పట్టా మెట్ట | దుద్దుగుంట మస్తానయ్య తండ్రి రామిరెడ్డి అలియాస్ బక్కయ్య | దుద్దుగుంట మస్తానయ్య తండ్రి రామిరెడ్డి అలియాస్ బక్కయ్య | 108 | 110 | 101 | 106 | బీడు,తాటి -6 |
| | | | 0.30 | పట్టా మెట్ట | దుద్దుగుంట వెంకటేశ్వర్లు తండ్రి రామిరెడ్డి అలియాస్ బక్కయ్య | దుద్దుగుంట వెంకటేశ్వర్లు తండ్రి రామిరెడ్డి అలియాస్ బక్కయ్య | 108 | 110 | 101 | 106 | బీడు |
| | | | 0.53 | పట్టా మెట్ట | దుద్దుగుంట వెంకటేశ్వర్లు తండ్రి రామిరెడ్డి | దుద్దుగుంట వెంకటేశ్వర్లు తండ్రి రామిరెడ్డి | 108 | 110 | 101 | 106 | బీడు |
| 8 | 109-2బి | 0.56 | 0.56 | పట్టా మెట్ట | దుద్దుగుంట రామయ్య తండ్రి పోలిరెడ్డి | దుద్దుగుంట రామయ్య తండ్రి పోలిరెడ్డి | 108 | 110 | 101 | 106 | బీడు,తాటి -24 పైప్‌లైన్ |
| 9 | 110 | 5.83 | 0.40 | పట్టా మెట్ట | దుద్దుగుంట రామయ్య తండ్రి పోలిరెడ్డి | దుద్దుగుంట రామయ్య తండ్రి పోలిరెడ్డి | 109, 106 | 144 | 111 | 105 | బీడు,తాటి -12 |
| | | | 1.20 | పట్టా మెట్ట | దుద్దుగుంట వెంకటేశ్వర్లు తండ్రి రామిరెడ్డి | దుద్దుగుంట వెంకటేశ్వర్లు తండ్రి రామిరెడ్డి | 109, 106 | 144 | 111 | 105 | బీడు,తాటి -169, వేప -5, చింత-2 |
| | | | 2.02 | పట్టా మెట్ట | లింగాలదిన్నె సుబ్బారెడ్డి తండ్రి లక్ష్మిరెడ్డి | లింగాలదిన్నె సుబ్బారెడ్డి తండ్రి లక్ష్మిరెడ్డి | 109, 106 | 144 | 111 | 105 | బీడు,తాటి -121, కొబ్బరి -1, వేప-4 |
| | | | 2.01 | పట్టా మెట్ట | ఆకుల వెంకట సుబ్బయ్య తండ్రి బక్కయ్య | ఆకుల వెంకట సుబ్బయ్య తండ్రి బక్కయ్య | 109, 106 | 144 | 111 | 105 | బీడు,తాటి -122 |
| | | | 0.20 | పట్టా మెట్ట | దుద్దుగుంట రామయ్య తండ్రి పోలిరెడ్డి | దుద్దుగుంట రామయ్య తండ్రి పోలిరెడ్డి మరియు ఇతరులు | 109, 106 | 144 | 111 | 105 | బావి-1 (సమాన భాగం) |
| 10 | 111-1 | 1.03 | 1.03 | పట్టా మెట్ట | కుంభగిరి లక్ష్మమ్మ భర్త పెద్ద అంకయ్య | కుంభగిరి లక్ష్మమ్మ భర్త పెద్ద అంకయ్య | 109 | 144 | 112 | 110 | సాగుభూమి తాటి-44, వేప-3 |
| 11 | 111-2 | 0.13 | 0.13 | పట్టా మెట్ట | కుంభగిరి లక్ష్మమ్మ భర్త పెద్ద అంకయ్య మరియు గుర్రంపెద్ద వెంకట సుబ్బయ్య తండ్రి రామయ్య | కుంభగిరి లక్ష్మమ్మ భర్త పెద్ద అంకయ్య మరియు గుర్రంపెద్ద వెంకట సుబ్బయ్య తండ్రి రామయ్య మరియు ఇతరులు | 109 | 144 | 112 | 110 | బావి-1 (సమాన భాగాలు) (స.నెం.111 & 112) |
| 12 | 112-1బి | 1.19 | 0.29 | పట్టా మెట్ట | గుర్రం పెద్ద వెంకట సుబ్బయ్య తండ్రి రామయ్య | గుర్రం పెద్ద వెంకట సుబ్బయ్య తండ్రి రామయ్య | 111 | 144 | 113 | 111 | సాగుభూమి బోరు-1 (5 మందికి సమాన భాగాలు) |
| | | | 0.16 | పట్టా మెట్ట | గుర్రం శ్రీనివాసులు తండ్రి రామయ్య | గుర్రం శ్రీనివాసులు తండ్రి రామయ్య | 111 | 144 | 113 | 111 | సాగుభూమి |
| | | | 0.16 | పట్టా మెట్ట | గుర్రం రమణమ్మ భర్త సుబ్బరామయ్య | గుర్రం రమణమ్మ భర్త సుబ్బరామయ్య | 111 | 144 | 113 | 111 | సాగుభూమి తాటి-3,వేప-1 |
| | | | 0.29 | పట్టా మెట్ట | గోతం సిద్దయ్య తండ్రి వెంకటయ్య | గోతం సిద్దయ్య తండ్రి వెంకటయ్య | 111 | 144 | 113 | 111 | సాగుభూమి తాటి-11 |
| | | | 0.29 | పట్టా మెట్ట | గోతం వెంకట సుబ్బయ్య తండ్రి వెంకటయ్య | గోతం వెంకట సుబ్బయ్య తండ్రి వెంకటయ్య | 111 | 144 | 113 | 111 | సాగుభూమి తాటి-5 |
| 13 | 112-2బి | 1.25 | 0.19 | పట్టా మెట్ట | గుర్రం చిన్నవెంకట సుబ్బయ్య తండ్రి రామయ్య | గుర్రం చిన్నవెంకట సుబ్బయ్య తండ్రి రామయ్య | 111 | 144 | 113 | 111 | సాగుభూమి |
| | | | 0.17 | పట్టా మెట్ట | సన్ను సిద్దయ్య తండ్రి రామయ్య | సన్ను సిద్దయ్య తండ్రి రామయ్య | 111 | 144 | 113 | 111 | సాగుభూమి |
| | | | 0.26 | పట్టా మెట్ట | గుర్రం రమణమ్మ భర్త సుబ్బరామయ్య | గుర్రం రమణమ్మ భర్త సుబ్బరామయ్య | 111 | 144 | 113 | 111 | సాగుభూమి తాటి-1,వేప-1 |
| | | | 0.38 | పట్టా మెట్ట | గోతం సిద్దయ్య తండ్రి వెంకటయ్య | గోతం సిద్దయ్య తండ్రి వెంకటయ్య | 111 | 144 | 113 | 111 | సాగుభూమి |
| | | | 0.25 | పట్టా మెట్ట | సన్ను రమణయ్య తండ్రి సిద్దయ్య | సన్ను రమణయ్య తండ్రి సిద్దయ్య | 111 | 144 | 113 | 111 | సాగుభూమి తాటి-8,వేప-2 |
| 14 | 151-1ఎ | 1.70 | 0.52 | పట్టా మెట్ట | సన్ను రామయ్య తండ్రి లక్ష్మయ్య | సన్ను రామయ్య తండ్రి లక్ష్మయ్య | 144 | 150 | 144 | 152 | సాగుభూమి తాటి-5 |
| | | | 0.15 | పట్టా మెట్ట | సన్ను లక్ష్మయ్య తండ్రి చంద్రయ్య | సన్ను లక్ష్మయ్య తండ్రి చంద్రయ్య | 144 | 150 | 144 | 152 | సాగుభూమి |
| | | | 0.26 | పట్టా మెట్ట | గోగుల చిన్నగంగయ్య తండ్రి లక్ష్మయ్య | గోగుల చిన్నగంగయ్య తండ్రి లక్ష్మయ్య | 144 | 150 | 144 | 152 | సాగుభూమి తాటి-4 |
| | | | 0.26 | పట్టా మెట్ట | గోగుల పెద్దగంగయ్య తండ్రి లక్ష్మయ్య | గోగుల పెద్దగంగయ్య తండ్రి లక్ష్మయ్య | 144 | 150 | 144 | 152 | సాగుభూమి తాటి-4 |
| | | | 0.41 | పట్టా మెట్ట | సన్ను రమణయ్య తండ్రి సిద్దయ్య | సన్ను రమణయ్య తండ్రి సిద్దయ్య | 144 | 150 | 144 | 152 | సాగుభూమి తాటి-3,వేప-1 |
| | | | 0.10 | పట్టా మెట్ట | సన్ను రామయ్య తండ్రి లక్ష్మయ్య | సన్ను రామయ్య తండ్రి లక్ష్మయ్య మరియు ఇతరులు | 144 | 150 | 144 | 152 | బావి-1(సమాన భాగాలు) |
| 15 | 151-2ఎ | 1.46 | 1.21 | పట్టా మెట్ట | గుర్రం విజయమ్మ భర్త చిన్న సుబ్బారాయుడు | గుర్రం విజయమ్మ భర్త చిన్న సుబ్బారాయుడు | 144 | 150 | 144 | 152 | బీడు, తాటి-7,మునగ-1, వేప-2, పైప్‌లైన్ |
| | | | 0.25 | పట్టా మెట్ట | కంభగిరి జయమ్మ భర్త పోలయ్య | కంభగిరి జయమ్మ భర్త పోలయ్య | 144 | 150 | 155 | 152 | సాగుభూమి తాటి-2 |
| 16 | 152-1 | 1.23 | 0.53 | పట్టా మెట్ట | గుర్రం సుబ్బారాయుడు తండ్రి వెంకటయ్య | గుర్రం సుబ్బారాయుడు తండ్రి వెంకటయ్య | 144 | 149 | 151, 150 | 153 | బీడు, తాటి-4, బావి-1 (సమాన భాగాలు) |
| | | | 0.16 | పట్టా మెట్ట | గాలం నాగయ్య తండ్రి | గాలం నాగయ్య తండ్రి | 144 | 149 | 151, 150 | 153 | |
| | | | 0.54 | పట్టా మెట్ట | గాలం పెద్ద ఓబయ్య తండ్రి అడివయ్య | గాలం పెద్ద ఓబయ్య తండ్రి అడివయ్య | 144 | 149 | 151, 150 | 153 | |
| 17 | 153-1ఎ | 1.28 | 0.64 | పట్టా మెట్ట | గాలం చిన్నఓబయ్య తండ్రి అడివయ్య | గాలం చిన్న ఓబయ్య తండ్రి అడివయ్య | 144 | 149 | 152 | 156 | సాగు భూమి |
| | | | 0.26 | పట్టా మెట్ట | గాలం పెద్ద ఓబయ్య తండ్రి అడివయ్య | గాలం పెద్ద ఓబయ్య తండ్రి అడివయ్య | 144 | 149 | 152 | 156 | సాగు భూమి తాటి-1, జమ్మి-1, పైప్‌లైన్ |
| | | | 0.38 | పట్టా మెట్ట | మాచనూరు మాలకొండయ్య తండ్రి మాలకొండయ్య | మాచనూరు మాలకొండయ్య తండ్రి మాలకొండయ్య | 144 | 149 | 152 | 56 | సాగు భూమి తాటి-1 |
| 18 | 155-1ఎ | 3.00 | 0.13 | పట్టా మెట్ట | సన్ను రామయ్య తండ్రి అడివయ్య | సన్ను రామయ్య తండ్రి అడివయ్య | 144 | 156 | 154 | 159 | సాగు భూమి పైప్ లైన్ |
| | | | 0.13 | పట్టా మెట్ట | సన్ను వెంకటేశ్వర్లు తండ్రి అడివయ్య | సన్ను వెంకటేశ్వర్లు తండ్రి అడివయ్య | 144 | 156 | 154 | 159 | సాగు భూమి పైప్ లైన్ |
| | | | 0.13 | పట్టా మెట్ట | సన్ను రమణయ్య తండ్రి అడివయ్య | సన్ను రమణయ్య తండ్రి అడివయ్య | 144 | 156 | 154 | 159 | సాగు భూమి పైప్ లైన్ |
| | | | 0.13 | పట్టా మెట్ట | సన్ను కృష్ణయ్య తండ్రి అడివయ్య | సన్ను కృష్ణయ్య తండ్రి అడివయ్య | 144 | 156 | 154 | 159 | సాగు భూమి పైప్ లైన్ |
| | | | 0.21 | పట్టా మెట్ట | గుర్రం పెద్ద సుబ్బారాయుడు తండ్రి వెంకటయ్య | గుర్రం పెద్ద సుబ్బారాయుడు తండ్రి వెంకటయ్య | 144 | 156 | 154 | 159 | సాగు భూమి పైప్‌లైన్ |
| | | | 0.54 | పట్టా మెట్ట | కుంభగిరి చిన్న అంకయ్య తండ్రి నాగయ్య | కుంభగిరి చిన్న అంకయ్య తండ్రి నాగయ్య | 144 | 156 | 154 | 159 | సాగు భూమి తాటి-15, చింత-1,వేప -1, ఈత-1 పైప్‌లైన్ |
| | | | 0.51 | పట్టా మెట్ట | సన్న వెంకటేశ్వర్లు తండ్రి పెద్దవెంకటయ్య | సన్న వెంకటేశ్వర్లు తండ్రి పెద్దవెంకటయ్య | 144 | 156 | 154 | 159 | సాగు భూమి పైప్ లైన్ |
| | | | 0.26 | పట్టా మెట్ట | గుర్రం వెంకటేశ్వర్లు తండ్రి పుల్లయ్య | గుర్రం వెంకటేశ్వర్లు తండ్రి పుల్లయ్య | 144 | 156 | 154 | 159 | సాగు భూమి, తాటి-23, చింత-1, కుంకుడు-1, వేప-2 పైప్ లైన్ |
| | | | 0.25 | పట్టా మెట్ట | గుర్రం శ్రీనివాసులు తండ్రి పుల్లయ్య | గుర్రం శ్రీనివాసులు తండ్రి పుల్లయ్య | 144 | 156 | 154 | 159 | సాగు భూమి పైప్ లైన్ |
| | | | 0.25 | పట్టా మెట్ట | గుర్రం కృష్ణయ్య తండ్రి పుల్లయ్య | గుర్రం కృష్ణయ్య తండ్రి పుల్లయ్య | 144 | 156 | 154 | 159 | సాగు భూమి పైప్ లైన్ |
| | | | 0.15 | పట్టా మెట్ట | కుంభగిరి పెద్ద అంకయ్య తండ్రి నాగయ్య | కుంభగిరి పెద్ద అంకయ్య తండ్రి నాగయ్య | 144 | 156 | 154 | 159 | సాగు భూమి పైప్ లైన్ |
| | | | 0.31 | పట్టా మెట్ట | గుర్రం రమణమ్మ భర్త నరసింహులు | గుర్రం రమణమ్మ భర్త నరసింహులు | 144 | 156 | 154 | 159 | సాగు భూమి పైప్ లైన్ |
| 19 | 155-2ఎ | 1.09 | 1.09 | పట్టా మెట్ట | సన్ను తిరుపతయ్య తండ్రి ఐతయ్య | సన్ను తిరుపతయ్య తండ్రి ఐతయ్య | 144 | 156 | 154 | 159 | సాగు భూమి తాటి-18, వేప-3 |
| 20 | 156-1ఎ | 0.50 | 0.50 | పట్టా మెట్ట | గుర్రం పెద్ద సుబ్బారాయుడు తండ్రి వెంకటయ్య | గుర్రం పెద్ద సుబ్బారాయుడు తండ్రి వెంకటయ్య | 155 | 157 | 153 | 155 157 | సాగు భూమి పైప్ లైన్ |
| 21 | 156-2ఎ | 0.16 | 0.16 | పట్టా మెట్ట | సన్ను కృష్ణయ్య తండ్రి అడివయ్య | సన్ను కృష్ణయ్య తండ్రి అడివయ్య | 155 | 157 | 153 | 155 157 | సాగు భూమి పైప్ లైన్ |
| 22 | 159-1 | 1.32 | 1.32 | పట్టా మెట్ట | సన్ను తిరుపతయ్య తండ్రి ఐతయ్య | సన్ను తిరుపతయ్య తండ్రి ఐతయ్య | 144 | 157, 158 | 155 | 160 | సాగు భూమి తాటి-4, వేప-1, ఈత-2 |
| 23 | 161-1బి | 1.35 | 1.35 | పట్టా మెట్ట | గుర్రం పోలమ్మ భర్త వెంకటయ్య | గుర్రం పోలమ్మ భర్త వెంకటయ్య | 167, 163 | 158 | 160 | 168 | సాగు భూమి |
| 24 | 162 | 3.27 | 0.80 | పట్టా మెట్ట | గుర్రం పోలమ్మ భర్త వెంకటయ్య | గుర్రం పోలమ్మ భర్త వెంకటయ్య | 144 | 161 | 160 | 1, 63, 164 | సాగు భూమి తాటి-18, వేప-1, బోర్-1 |
| | | | 2.47 | పట్టా మెట్ట | సన్ను తిరుపతయ్య తండ్రి ఐతయ్య | సన్ను తిరుపతయ్య తండ్రి ఐతయ్య | 144 | 161 | 160 | 1, 63, 164 | సాగు భూమి టేకు-1, మునగ-1, వేప-13, ఈత-1, బోర్-1 |
| 25 | 163 | 1.35 | 1.27 | పట్టా మెట్ట | గుర్రం పోలమ్మ భర్త వెంకటయ్య | గుర్రం పోలమ్మ భర్త వెంకటయ్య | 164 | 161 | 162 | 167, 166 | సాగు భూమి |
| | | | 0.08 | పట్టా మెట్ట | గాలం పుల్లమ్మ భర్త పెద్ద ఓబయ్య | గాలం పుల్లమ్మ భర్త పెద్ద ఓబయ్య | 164 | 161 | 162 | 167, 166 | సాగు భూమి |
| 26 | 164 | 1.90 | 0.48 | పట్టా మెట్ట | గాలం పుల్లమ్మ భర్త పెద్ద ఓబయ్య | గాలం పుల్లమ్మ భర్త పెద్ద ఓబయ్య | 165, 144 | 163 | 162 | 166 | సాగు భూమి తాటి-7, రావి-1 |
| | | | 0.47 | పట్టా మెట్ట | గాలం చిన్న ఓబయ్య తండ్రి ఓబయ్య | గాలం చిన్న ఓబయ్య తండ్రి ఓబయ్య | 165, 144 | 163 | 162 | 166 | సాగు భూమి తాటి-1 |
| | | | 0.24 | పట్టా మెట్ట | మూటపోతులు లక్ష్మమ్మ భర్త తిరుపాలు | మూటపోతులు లక్ష్మమ్మ భర్త తిరుపాలు | 165, 144 | 163 | 162 | 166 | సాగు భూమి |
| | | | 0.24 | పట్టా మెట్ట | మూటపోతులు కేశవులు తండ్రి చెన్నయ్య | మూటపోతులు కేశవులు తండ్రి చెన్నయ్య | 165, 144 | 163 | 162 | 166 | సాగు భూమి |
| | | | 0.24 | పట్టా మెట్ట | మూటపోతులు మాచర్ల తండ్రి చెన్నయ్య | మూటపోతులు మాచర్ల తండ్రి చెన్నయ్య | 165, 144 | 163 | 162 | 166 | సాగు భూమి |
| | | | 0.23 | పట్టా మెట్ట | మూటపోతులు బ్రహ్మనాయుడు తండ్రి చెన్నయ్య | మూటపోతులు బ్రహ్మనాయుడు తండ్రి చెన్నయ్య | 165, 144 | 163 | 162 | 166 | సాగు భూమి |
| 27 | 165 | 4.44 | 1.42 | పట్టా మెట్ట | గోపిదేసి వెంకట సుబ్బయ్య తండ్రి రామయ్య | గోపిదేసి వెంకట సుబ్బయ్య తండ్రి రామయ్య | 178/2 | 166 | 144 | 174 | సాగు భూమి ఆమ్ల-1, వేప-2, టేకు-5, తాటి-5, బావి-1, బోర్-1, పైప్‌లైన్ |
| | | | 1.41 | పట్టా మెట్ట | గోపిదేసి చిన్నయ్య తండ్రి రామయ్య | గోపిదేసి చిన్నయ్య తండ్రి రామయ్య | 178/2 | 166 | 144 | 174 | సాగు భూమి ఆమ్ల-1, వేప-3, తాటి-5, దిరిశన-1, టేకు-5, బోర్-1, పైప్‌లైన్ |
| | | | 1.61 | పట్టా మెట్ట | గోపిదేసి ప్రసాద్ తండ్రి రామయ్య | గోపిదేసి ప్రసాద్ తండ్రి రామయ్య | 178/2 | 166 | 144 | 174 | సాగు భూమి ఆమ్ల-1, టేకు-5, వేప-3, తాటి-4, చింత-1, బోర్-1, పైప్‌లైన్ |
| 28 | 166-1 | 5.85 | 1.55 | పట్టా మెట్ట | గోగుల సావిత్రమ్మ భర్త శ్రీరాములు | గోగుల సావిత్రమ్మ భర్త శ్రీరాములు | 165 | 1, 67 | 163 | 173 | బీడు, తాటి-2 |
| | | | 1.73 | పట్టా మెట్ట | గుర్రం కృష్ణయ్య తండ్రి పుల్లయ్య | గుర్రం కృష్ణయ్య తండ్రి పుల్లయ్య | 165 | 1, 67 | 163 | 173 | బీడు |

(మిగతా 6వ పేజీలో)

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| (5వ పేజీ తరువాయి) | | | 0.70 | పట్టా మెట్ట | గోగుల లక్ష్మయ్య తండ్రి పెద్ద రామయ్య | గోగుల లక్ష్మయ్య తండ్రి పెద్ద రామయ్య | 165 | 1, 67 | 163 | 173 | బీడు, తాటి-3 |
| | | | 0.70 | పట్టా మెట్ట | గోగుల రామచంద్రయ్య తండ్రి పెద్ద రామయ్య | గోగుల రామచంద్రయ్య తండ్రి పెద్ద రామయ్య | 1565 | 1, 67 | 163 | 173 | బీడు, తాటి-3 |
| | | | 0.39 | పట్టా మెట్ట | సన్ను రాములమ్మ భర్త ఎరుకలయ్య | సన్ను రాములమ్మ భర్త ఎరుకలయ్య | 165 | 1, 67 | 163 | 173 | బీడు |
| | | | 0.78 | పట్టా మెట్ట | ఆవులపోలు తిరుపాలమ్మ భర్త లక్ష్మయ్య | ఆవులపోలు తిరుపాలమ్మ భర్త లక్ష్మయ్య | 165 | 1, 67 | 163 | 173 | బీడు |
| 29 | 167-2 | 1.00 | 0.50 | పట్టా మెట్ట | గుర్రం సుబ్బరాయుడు తండ్రి తిర్తుపతయ్య | గుర్రం సుబ్బరాయుడు తండ్రి తిర్తుపతయ్య | 166 | 168 | 161 | 172 | బీడు |
| | | | 0.50 | పట్టా మెట్ట | గుర్రం నాగేశ్వర రావు తండ్రి తిరుపాలయ్య | గుర్రం నాగేశ్వర రావు తండ్రి తిరుపాలయ్య | 166 | 168 | 161 | 172 | బీడు, తాటి-16 |
| 30 | 173-1 | 1.92 | 0.64 | పట్టా మెట్ట | సన్ను శ్రీనివాసులు తండ్రి రామయ్య | సన్ను శ్రీనివాసులు తండ్రి రామయ్య | 174 | 172 | 166 | 174 | సాగుభూమి టేకు-5,తాటి -7,బావి-1 (సమాన భాగాలు) |
| | | | 0.64 | పట్టా మెట్ట | సన్ను వెంకటేశ్వర్లు తండ్రి రామయ్య | సన్ను వెంకటేశ్వర్లు తండ్రి రామయ్య | 174 | 172 | 166 | 174 | |
| | | | 0.64 | పట్టా మెట్ట | సన్ను కృష్ణయ్య తండ్రి రామయ్య | సన్ను కృష్ణయ్య తండ్రి రామయ్య | 174 | 172 | 166 | 174 | |
| 31 | 178/1 | 1.57 | 0.53 | పట్టా మెట్ట | గోపిదేసి వెంకట సుబ్బయ్య తండ్రి రామయ్య | గోపిదేసి వెంకట సుబ్బయ్య తండ్రి రామయ్య | 178/2 | 165 | 144 | 178/2 | బీడు,తాటి -5 |
| | | | 0.52 | పట్టా మెట్ట | గోపిదేసి చిన్నయ్య తండ్రి రామయ్య | గోపిదేసి చిన్నయ్య తండ్రి రామయ్య | 178/2 | 165 | 144 | 178/2 | బీడు,తాటి -5 |
| | | | 0.52 | పట్టా మెట్ట | గోపిదేసి ప్రసాద్ తండ్రి రామయ్య | గోపిదేసి ప్రసాద్ తండ్రి రామయ్య | 178/2 | 165 | 144 | 178/2 | బీడు,తాటి -5 |
| 32 | 179 | 5.21 | 0.88 | పట్టా మెట్ట | గోపిదేసి చిన్నయ్య తండ్రి అచ్చయ్య | గోపిదేసి చిన్నయ్య తండ్రి అచ్చయ్య | 144 | 177 | 178/2 | 180 | సాగుభూమి వేప-27 |
| | | | 1.51 | పట్టా మెట్ట | గోపిదేసి రోశయ్య తండ్రి అచ్చయ్య | గోపిదేసి రోశయ్య తండ్రి అచ్చయ్య | 144 | 177 | 178/2 | 180 | సాగుభూమి |
| | | | 0.65 | పట్టా మెట్ట | గోపిదేసి వెంకట సుబ్బయ్య తండ్రి రామయ్య | గోపిదేసి వెంకట సుబ్బయ్య తండ్రి రామయ్య | 144 | 177 | 178/2 | 180 | సాగుభూమి |
| | | | 0.22 | పట్టా మెట్ట | గోపిదేసి చిన్నయ్య తండ్రి రామయ్య | గోపిదేసి చిన్నయ్య తండ్రి రామయ్య | 144 | 177 | 178/2 | 180 | సాగుభూమి |
| | | | 1.16 | పట్టా మెట్ట | గాలిబోయిన వెంకటేశ్వర్లు తండ్రి పెద్దరోశయ్య | గాలిబోయిన వెంకటేశ్వర్లు తండ్రి పెద్దరోశయ్య | 144 | 177 | 178/2 | 180 | సాగుభూమి |
| | | | 0.79 | పట్టా మెట్ట | గాలిబోయిన పోలయ్య తండ్రి పెద్దరోశయ్య | గాలిబోయిన పోలయ్య తండ్రి పెద్దరోశయ్య | 144 | 177 | 178/2 | 180 | సాగుభూమి |
| 33 | 180 | 4.51 | 0.95 | పట్టా మెట్ట | గోపిదేసి చిన్నయ్య తండ్రి అచ్చయ్య | గోపిదేసి చిన్నయ్య తండ్రి అచ్చయ్య | 144 | 176, 177 | 179 | 180 | సాగుభూమి |
| | | | 0.93 | పట్టా మెట్ట | గోపిదేసి రోశయ్య తండ్రి అచ్చయ్య | గోపిదేసి రోశయ్య తండ్రి అచ్చయ్య | 144 | 176, 177 | 179 | 180 | సాగుభూమి |
| | | | 0.95 | పట్టా మెట్ట | గోపిదేసి చిన్నయ్య తండ్రి రామయ్య | గోపిదేసి చిన్నయ్య తండ్రి రామయ్య | 144 | 176, 177 | 179 | 180 | సాగుభూమి |
| | | | 0.42 | పట్టా మెట్ట | గాలిబోయిన వెంకటేశ్వర్లు తండ్రి పెద్దరోశయ్య | గాలిబోయిన వెంకటేశ్వర్లు తండ్రి పెద్దరోశయ్య | 144 | 176, 177 | 179 | 180 | సాగుభూమి |
| | | | 0.84 | పట్టా మెట్ట | గాలిబోయిన పోలయ్య తండ్రి పెద్దరోశయ్య | గాలిబోయిన పోలయ్య తండ్రి పెద్దరోశయ్య | 144 | 176, 177 | 179 | 180 | సాగుభూమి |
| | | | 0.42 | పట్టా మెట్ట | గాలిబోయిన పెద్ద రోశయ్య తండ్రి అచ్చయ్య | గాలిబోయిన పెద్ద రోశయ్య తండ్రి అచ్చయ్య | 144 | 176, 177 | 179 | 180 | సాగుభూమి |
| 34 | 181-1ఎ | 11.47 | 3.00 | పట్టా మెట్ట | బీర్నిడి చిన్న నర్సయ్య తండ్రి వెంకటరామయ్య | బీర్నిడి చిన్న నర్సయ్య తండ్రి వెంకటరామయ్య | 144 | 182 | 174 | 183 | సాగుభూమి తాటి-60,వేప -8, జమ్మి-1, బావి-1,బోర్-1(బి.పెద్ద నరసయ్యకు భాగం) |
| | | | 4.95 | పట్టా మెట్ట | బీర్నిడి పెద్ద నర్సయ్య తండ్రి వెంకటరామయ్య | బీర్నిడి పెద్ద నర్సయ్య తండ్రి వెంకటరామయ్య | 144 | 182 | 174 | 183 | సాగుభూమి తాటి-3, వేప -21,తుమ్మ-2, బావి-1 |
| | | | 1.76 | పట్టా మెట్ట | బొప్పరాజు కృష్ణయ్య తండ్రి వెంగయ్య | బొప్పరాజు కృష్ణయ్య తండ్రి వెంగయ్య | 144 | 182 | 174 | 183 | సాగుభూమి |
| | | | 1.76 | పట్టా మెట్ట | బొప్పరాజు చిన్నక్క భర్త రమణయ్య | బొప్పరాజు చిన్నక్క భర్త రమణయ్య | 144 | 182 | 174 | 183 | సాగుభూమి |
| 35 | 181-2 | 5.53 | 1.39 | పట్టా మెట్ట | గాలిబోయిన చిన్నక్క అలియాస్ సుబ్బమ్మ భర్త చిన్నరోశయ్య | గాలిబోయిన చిన్నక్క అలియాస్ సుబ్బమ్మ భర్త చిన్నరోశయ్య | 144 | 182 | 174 | 183, 184/2 | సాగుభూమి |
| | | | 0.28 | పట్టా మెట్ట | గాలిబోయిన రమణయ్య తండ్రి పెద్ద రోశయ్య | గాలిబోయిన రమణయ్య తండ్రి పెద్ద రోశయ్య | 144 | 182 | 174 | 183, 184/2 | సాగుభూమి |
| | | | 1.38 | పట్టా మెట్ట | గాలిబోయిన పీరమ్మ భర్త వెంకటసుబ్బయ్య | గాలిబోయిన పీరమ్మ భర్త వెంకటసుబ్బయ్య | 144 | 182 | 174 | 183, 184/2 | సాగుభూమి |
| | | | 1.39 | పట్టా మెట్ట | గాలిబోయిన అచ్చయ్య తండ్రి పోలయ్య | గాలిబోయిన అచ్చయ్య తండ్రి పోలయ్య | 144 | 182 | 174 | 183, 184/2 | సాగుభూమి |
| | | | 0.27 | పట్టా మెట్ట | గాలిబోయిన వెంకటేశ్వర్లు తండ్రి పెద్ద రోశయ్య | గాలిబోయిన వెంకటేశ్వర్లు తండ్రి పెద్ద రోశయ్య | 144 | 182 | 174 | 183, 184/2 | సాగుభూమి |
| | | | 0.28 | పట్టా మెట్ట | గాలిబోయిన కృష్ణయ్య తండ్రి పెద్ద రోశయ్య | గాలిబోయిన కృష్ణయ్య తండ్రి పెద్ద రోశయ్య | 144 | 182 | 174 | 183, 184/2 | సాగుభూమి |
| | | | 0.27 | పట్టా మెట్ట | గాలిబోయిన పోలయ్య తండ్రి పెద్ద రోశయ్య | గాలిబోయిన పోలయ్య తండ్రి పెద్ద రోశయ్య | 144 | 182 | 174 | 183, 184/2 | సాగుభూమి |
| | | | 0.27 | పట్టా మెట్ట | గాలిబోయిన పెద్దక్క భర్త అచ్చయ్య | గాలిబోయిన పెద్దక్క భర్త అచ్చయ్య | 144 | 182 | 174 | 183, 184/2 | సాగుభూమి |
| 35 | 181-3 | 8.44 | 1.30 | పట్టా మెట్ట | గాలిబోయిన తెల్లయ్య తండ్రి రోశయ్య | గాలిబోయిన తెల్లయ్య తండ్రి రోశయ్య | 144 | 182 | 174 | 183, 184/2 | సాగుభూమి |
| | | | 2.00 | పట్టా మెట్ట | గాలిబోయిన పోలమ్మ భర్త పెద్ద రోశయ్య | గాలిబోయిన పోలమ్మ భర్త పెద్ద రోశయ్య | 144 | 182 | 174 | 183, 184/2 | సాగుభూమి |
| | | | 1.00 | పట్టా మెట్ట | బొప్పరాజు రమణయ్య తండ్రి వెంగయ్య | బొప్పరాజు రమణయ్య తండ్రి వెంగయ్య | 144 | 182 | 174 | 183, 184/2 | సాగుభూమి |
| | | | 1.00 | పట్టా మెట్ట | గాలిబోయిన వెంకటేశ్వర్లు తండ్రి పెద్దరోశయ్య | గాలిబోయిన వెంకటేశ్వర్లు తండ్రి పెద్దరోశయ్య | 144 | 182 | 174 | 183, 184/2 | సాగుభూమి |
| | | | 3.14 | పట్టా మెట్ట | గాలం ప్రసాద్ యాదవ్ తండ్రి గంగయ్య | గాలం ప్రసాద్ యాదవ్ తండ్రి గంగయ్య | 144 | 182 | 174 | 183, 184/2 | సాగుభూమి |
| 36 | 182-1 | 0.26 | 0.26 | పట్టా మెట్ట | పట్టెడి చెన్నమ్మ భర్త పుల్లయ్య | పట్టెడి చెన్నమ్మ భర్త పుల్లయ్య | 183 | 526 | 171 | 195 | బీడు |
| 37 | 182-2 | 0.75 | 0.37 | పట్టా మెట్ట | పట్టెడి అచ్చమ్మ భర్త చిన్నవెంకటయ్య | పట్టెడి అచ్చమ్మ భర్త చిన్నవెంకటయ్య | 183 | 526 | 171 | 195 | బీడు |
| | | | 0.13 | పట్టా మెట్ట | పట్టెడి వెంకటయ్య తండ్రి పెద్దవెంకటయ్య | పట్టెడి వెంకటయ్య తండ్రి పెద్దవెంకటయ్య | 183 | 526 | 171 | 195 | బీడు |
| | | | 0.13 | పట్టా మెట్ట | పట్టెడి చిన్న వెంకటయ్య తండ్రి పెద్దవెంకటయ్య | పట్టెడి చిన్న వెంకటయ్య తండ్రి పెద్దవెంకటయ్య | 183 | 526 | 171 | 195 | బీడు |
| | | | 0.12 | పట్టా మెట్ట | పట్టెడి చిన్న తిరుపతయ్య తండ్రి పెద్దవెంకటయ్య | పట్టెడి చిన్న తిరుపతయ్య తండ్రి పెద్దవెంకటయ్య | 183 | 526 | 171 | 195 | బీడు |
| 38 | 182-3 | 0.93 | 0.47 | పట్టా మెట్ట | గుర్రం సుబ్బారాయుడు తండ్రి తిరుపతయ్య | గుర్రం సుబ్బారాయుడు తండ్రి తిరుపతయ్య | 183 | 526 | 171 | 195 | బీడు |
| | | | 0.46 | పట్టా మెట్ట | గుర్రం నాగేశ్వరరావు తండ్రి తిరుపతయ్య | గుర్రం నాగేశ్వరరావు తండ్రి తిరుపతయ్య | 183 | 526 | 171 | 195 | బీడు |
| 39 | 182-4 | 0.17 | 0.09 | పట్టా మెట్ట | గుర్రం సుబ్బారాయుడు తండ్రి తిరుపతయ్య | గుర్రం సుబ్బారాయుడు తండ్రి తిరుపతయ్య | 183 | 526 | 171 | 195 | బీడు |
| | | | 0.08 | పట్టా మెట్ట | గుర్రం నాగేశ్వరరావు తండ్రి తిరుపతయ్య | గుర్రం నాగేశ్వరరావు తండ్రి తిరుపతయ్య | 183 | 526 | 171 | 195 | బీడు |
| 40 | 184/1 | 10.00 | 3.38 | పట్టా మెట్ట | బొప్పరాజు రమణయ్య తండ్రి చిన్న వెంకటయ్య | బొప్పరాజు రమణయ్య తండ్రి చిన్న వెంకటయ్య | 184/2 | 183 | 181 | 515 | సాగుభూమి |
| | | | 3.30 | పట్టా మెట్ట | బత్తల పెద్ద సుబ్బయ్య తండ్రి సుబ్బయ్య | బత్తల పెద్ద సుబ్బయ్య తండ్రి సుబ్బయ్య | 184/2 | 183 | 181 | 515 | సాగుభూమి |
| | | | 3.32 | పట్టా మెట్ట | బొప్పరాజు నాగమ్మ భర్త చిన్నయ్య | బొప్పరాజు నాగమ్మ భర్త చిన్నయ్య | 184/2 | 183 | 181 | 515 | సాగుభూమి |
| 41 | 185 | 2.41 | 2.41 | పట్టా మెట్ట | గోపిదేసి చిన్నయ్య తండ్రి అచ్చయ్య | గోపిదేసి చిన్నయ్య తండ్రి అచ్చయ్య | 144 | 184/2 | 181 | 515 | సాగుభూమి, తెల్లతుమ్మ-71 నల్లతుమ్మ-10 వేప-87,తాటి -1,ఈత-2, చింత-4, వెదురు-1, టేకు-3, కుంకుడు-2, దిరిశన-2 |
| 42 | 187-2 | 0.85 | 0.85 | పట్టా మెట్ట | సిగంరెడ్డి మస్తాన్‌రెడ్డి తండ్రి రోసిరెడ్డి | సిగంరెడ్డి మస్తాన్‌రెడ్డి తండ్రి రోసిరెడ్డి | 417 | 186 | 144 | 188 | బీడు,తాటి -74 |
| 43 | 188-2 | 0.37 | 0.37 | పట్టా మెట్ట | వెన్నపూస సుబ్బమ్మ భర్త జంగంరెడ్డి | వెన్నపూస సుబ్బమ్మ భర్త జంగంరెడ్డి | 628 | 189 | 187 | 190 | సాగుభూమి |
| 44 | 189-2బి | 2.95 | 0.20 | పట్టా మెట్ట | కానాల మునెయ్య తండ్రి వెంకట సుబ్బయ్య | కానాల మునెయ్య తండ్రి వెంకట సుబ్బయ్య | 190 | 192 | 188 | 191 | బీడు,తాటి -1 |
| | | | 0.19 | పట్టా మెట్ట | కానాల లక్షమమ్మ భర్త పెద్ద సుబ్బారెడ్డి | కానాల లక్షమమ్మ భర్త పెద్ద సుబ్బారెడ్డి | 190 | 192 | 188 | 191 | బీడు,తాటి -2 |
| | | | 0.19 | పట్టా మెట్ట | కానాల సుబ్బమ్మ భర్త చిన్న సుబ్బారెడ్డి | కానాల సుబ్బమ్మ భర్త చిన్న సుబ్బారెడ్డి | 190 | 192 | 188 | 191 | బీడు,తురక వేప-1 |
| | | | 0.6375 | పట్టా మెట్ట | అన్నవరపు సుబ్బమ్మ భర్త వెంకటయ్య | అన్నవరపు సుబ్బమ్మ భర్త వెంకటయ్య | 190 | 192 | 188 | 191 | బీడు, వేప-7 |
| | | | 0.30 | పట్టా మెట్ట | కానాల వెంకటయ్య తండ్రి వెంకట సుబ్బయ్య | కానాల వెంకటయ్య తండ్రి వెంకట సుబ్బయ్య | 190 | 192 | 188 | 191 | బీడు, వేప-5, తాటి-7, జమ్మి-1 |
| | | | 0.085 | పట్టా మెట్ట | అన్నవరపు లక్షమమ్మ భర్త చిన్నపరెడ్డి | అన్నవరపు లక్షమమ్మ భర్త చిన్నపరెడ్డి | 190 | 192 | 188 | 191 | బీడు |
| | | | 0.4275 | పట్టా మెట్ట | యనమాల సీతమ్మ భర్త ఒక్కేయ్య | యనమాల సీతమ్మ భర్త ఒక్కేయ్య | 190 | 192 | 188 | 191 | బీడు |
| | | | 0.10 | పట్టా మెట్ట | అన్నవరపు చిన్నపరెడ్డి తండ్రి వెంకటయ్య | అన్నవరపు చిన్నపరెడ్డి తండ్రి వెంకటయ్య | 190 | 192 | 188 | 191 | బీడు |
| | | | 0.10 | పట్టా మెట్ట | అన్నవరపు వెంకటయ్య తండ్రి వెంకటయ్య | అన్నవరపు వెంకటయ్య తండ్రి వెంకటయ్య | 190 | 192 | 188 | 191 | బీడు |
| | | | 0.10 | పట్టా మెట్ట | అన్నవరపు దయాకర్ రెడ్డి తండ్రి వెంకటయ్య | అన్నవరపు దయాకర్ రెడ్డి తండ్రి వెంకటయ్య | 190 | 192 | 188 | 191 | బీడు |
| | | | 0.095 | పట్టా మెట్ట | అన్నవరపు మహానందరెడ్డి తండ్రి వెంకటయ్య | అన్నవరపు మహానందరెడ్డి తండ్రి వెంకటయ్య | 190 | 192 | 188 | 191 | బీడు |
| | | | 0.09 | పట్టా మెట్ట | సింగంరెడ్డి మస్తానమ్మ భర్త రోసిరెడ్డి | సింగంరెడ్డి మస్తానమ్మ భర్త రోసిరెడ్డి | 190 | 192 | 188 | 191 | బీడు |
| | | | 0.07 | పట్టా మెట్ట | అన్నవరపు రమణయ్య తండ్రి పెద్దిరెడ్డి | అన్నవరపు రమణయ్య తండ్రి పెద్దిరెడ్డి | 190 | 192 | 188 | 191 | బీడు |
| | | | 0.075 | పట్టా మెట్ట | అన్నవరపు శ్రీనివాసులు తండ్రి పెద్దిరెడ్డి | అన్నవరపు శ్రీనివాసులు తండ్రి పెద్దిరెడ్డి | 190 | 192 | 188 | 191 | బీడు |
| | | | 0.19 | పట్టా మెట్ట | అన్నవరపు వెంగయ్య తండ్రి తిరుపాలయ్య | అన్నవరపు వెంగయ్య తండ్రి తిరుపాలయ్య | 190 | 192 | 188 | 191 | బీడు, వేప-3 తాటి-2 |
| | | | 0.10 | పట్టా మెట్ట | సింగంరెడ్డి మస్తాన్‌రెడ్డి తండ్రి రోసిరెడ్డి | సింగంరెడ్డి మస్తాన్‌రెడ్డి తండ్రి రోసిరెడ్డి | 190 | 192 | 188 | 191 | బీడు,బోర్-1 తాటి-2, జామాయిల్-1 వేప-3 |
| 45 | 189-4 | 2.12 | 0.10 | పట్టా మెట్ట | కానాల వెంకటయ్య తండ్రి వెంకట సుబ్బయ్య | కానాల వెంకటయ్య తండ్రి వెంకట సుబ్బయ్య | 190 | 192 | 188 | 191 | సాగు భూమి |
| | | | 0.11 | పట్టా మెట్ట | అన్నవరపు లక్ష్మమ్మ భర్త చిన్నపరెడ్డి | అన్నవరపు లక్ష్మమ్మ భర్త చిన్నపరెడ్డి | 190 | 192 | 188 | 191 | సాగు భూమి |
| | | | 0.31 | పట్టా మెట్ట | యనమల సీతమ్మ భర్త ఒక్కేయ్య | యనమల సీతమ్మ భర్త ఒక్కేయ్య | 190 | 192 | 188 | 191 | సాగు భూమి |
| | | | 0.07 | పట్టా మెట్ట | అన్నవరపు చిన్నపరెడ్డి తండ్రి వెంకటయ్య | అన్నవరపు చిన్నపరెడ్డి తండ్రి వెంకటయ్య | 190 | 192 | 188 | 191 | సాగు భూమి |
| | | | 0.08 | పట్టా మెట్ట | అన్నవరపు వెంగయ్య తండ్రి తిరుపాలు | అన్నవరపు వెంగయ్య తండ్రి తిరుపాలు | 190 | 192 | 188 | 191 | సాగు భూమి |
| | | | 0.08 | పట్టా మెట్ట | అన్నవరపు దయాకర్ రెడ్డి తండ్రి వెంకటయ్య | అన్నవరపు దయాకర్ రెడ్డి తండ్రి వెంకటయ్య | 190 | 192 | 188 | 191 | సాగు భూమి |
| | | | 0.08 | పట్టా మెట్ట | అన్నవరపు మస్తాన్ రెడ్డి తండ్రి వెంకటయ్య | అన్నవరపు మస్తాన్ రెడ్డి తండ్రి వెంకటయ్య | 190 | 192 | 188 | 191 | సాగు భూమి |
| | | | 0.11 | పట్టా మెట్ట | సింగంరెడ్డి మస్తానమ్మ తండ్రి రోసిరెడ్డి | సింగంరెడ్డి మస్తానమ్మ తండ్రి రోసిరెడ్డి | 190 | 192 | 188 | 191 | సాగు భూమి |
| | | | 0.15 | పట్టా మెట్ట | అన్నవరపు వెంకటయ్య తండ్రి తిరుపాలు | అన్నవరపు వెంకటయ్య తండ్రి తిరుపాలు | 190 | 192 | 188 | 191 | సాగు భూమి |
| | | | 0.31 | పట్టా మెట్ట | బోడె గోపాల్ రెడ్డి తండ్రి చిర్రయ్య | బోడె గోపాల్ రెడ్డి తండ్రి చిర్రయ్య | 190 | 192 | 188 | 191 | సాగు భూమి |
| | | | 0.62 | పట్టా మెట్ట | అన్నవరపు సుబ్బమ్మ భర్త వెంకటయ్య | అన్నవరపు సుబ్బమ్మ భర్త వెంకటయ్య | 190 | 192 | 188 | 191 | సాగు భూమి |
| | | | 0.10 | పట్టా మెట్ట | సింగంరెడ్డి మస్తాన్ రెడ్డి తండ్రి రోసిరెడ్డి | సింగంరెడ్డి మస్తాన్ రెడ్డి తండ్రి రోసిరెడ్డి | 190 | 192 | 188 | 191 | సాగు భూమి |
| 46 | 191-2 | 1.30 | 0.98 | పట్టా మెట్ట | బోడె గోపాల్ రెడ్డి తండ్రి చిర్రయ్య | బోడె గోపాల్ రెడ్డి తండ్రి చిర్రయ్య | 190 | 192 | 189 | 628 | సాగు భూమి |
| | | | 0.32 | పట్టా మెట్ట | కానాల లక్ష్మమమ్మ భర్త పెద్ద సుబ్బారెడ్డి | కానాల లక్ష్మమమ్మ భర్త పెద్ద సుబ్బారెడ్డి | 190 | 192 | 189 | 628 | సాగు భూమి |
| 47 | 192 | 4.98 | 0.55 | పట్టా మెట్ట | బోడె గోపాల్ రెడ్డి తండ్రి చిర్రయ్య | బోడె గోపాల్ రెడ్డి తండ్రి చిర్రయ్య | 191 | 194 | 189 | 193 | బీడు, వేప-1 |
| | | | 0.50 | పట్టా మెట్ట | యనమల సీతమ్మ భర్త ఒక్కేయ్య | యనమల సీతమ్మ భర్త ఒక్కేయ్య | 191 | 194 | 189 | 193 | బీడు, వేప-1 |
| | | | 0.50 | పట్టా మెట్ట | అన్నవరపు చినపరెడ్డి తండ్రి వెంకటయ్య | అన్నవరపు చినపరెడ్డి తండ్రి వెంకటయ్య | 191 | 194 | 189 | 193 | బీడు, వేప-1 |
| | | | 0.51 | పట్టా మెట్ట | సింగంరెడ్డి మస్తానమ్మ భర్త రోసిరెడ్డి | సింగంరెడ్డి మస్తానమ్మ భర్త రోసిరెడ్డి | 191 | 194 | 189 | 193 | బీడు, వేప-1 |
| | | | 0.75 | పట్టా మెట్ట | అన్నవరపు సుబ్బమ్మ భర్త వెంకటయ్య | అన్నవరపు సుబ్బమ్మ భర్త వెంకటయ్య | 191 | 194 | 189 | 193 | బీడు, వేప-1 |
| | | | 0.17 | పట్టా మెట్ట | అన్నవరపు లక్షమమ్మ భర్త చిన్నపరరెడ్డి | అన్నవరపు లక్షమమ్మ భర్త చిన్నపరరెడ్డి | 191 | 194 | 189 | 193 | బీడు, వేప-1 |
| | | | 0.18 | పట్టా మెట్ట | అన్నవరపు వెంగయ్య వెంగయ్య తండ్రి తిరుపాలయ్య | అన్నవరపు వెంగయ్య తండ్రి తిరుపాలయ్య | 191 | 194 | 189 | 193 | బీడు, వేప-1 |
| | | | 0.28 | పట్టా మెట్ట | వెన్నపూస సుబ్బమ్మ భర్త జంగం రెడ్డి | వెన్నపూస సుబ్బమ్మ భర్త జంగం రెడ్డి | 191 | 194 | 189 | 193 | బీడు, వేప-1 |
| | | | 0.42 | పట్టా మెట్ట | కానాల లక్షమమ్మ భర్త పెద్ద సుబ్బారెడ్డి | కానాల లక్షమమ్మ భర్త పెద్ద సుబ్బారెడ్డి | 191 | 194 | 189 | 193 | బీడు, వేప-1 |
| | | | 0.42 | పట్టా మెట్ట | కానాల సుబ్బమ్మ భర్త చిన్నసుబ్బారెడ్డి | కానాల సుబ్బమ్మ భర్త చిన్నసుబ్బారెడ్డి | 191 | 194 | 189 | 193 | బీడు, వేప-1 |
| | | | 0.50 | పట్టా మెట్ట | సింగంరెడ్డి మస్తాన్ రెడ్డి తండ్రి రోసిరెడ్డి | సింగంరెడ్డి మస్తాన్ రెడ్డి తండ్రి రోసిరెడ్డి | 191 | 194 | 189 | 193 | బీడు, మర్రి-1,వేప-1 |
| | | | 0.20 | పట్టా మెట్ట | బోడె గోపాల్ రెడ్డి తండ్రి చిర్రయ్య | బోడె గోపాల్ రెడ్డి తండ్రి చిర్రయ్య మరియు ఇతరులు | 191 | 194 | 189 | 193 | బావి (సమాన భాగాలు) |
| 48 | 193 | 2.56 | 0.03 | పట్టా మెట్ట | కానాల వెంకటయ్య తండ్రి వెంకట సుబ్బయ్య | కానాల వెంకటయ్య తండ్రి వెంకట సుబ్బయ్య | 326 | 513 | 192 | 321/1 | బీడు, వేప-1 |
| | | | 0.04 | పట్టా మెట్ట | కానాల నాగిరెడ్డి తండ్రి వెంకట సుబ్బారెడ్డి | కానాల నాగిరెడ్డి తండ్రి వెంకట సుబ్బారెడ్డి | 326 | 513 | 192 | 321/1 | బీడు, వేప-1 |
| | | | 0.03 | పట్టా మెట్ట | కానాల మునెయ్య తండ్రి వెంకట సుబ్బయ్య | కానాల మునెయ్య తండ్రి వెంకట సుబ్బయ్య | 326 | 513 | 192 | 321/1 | బీడు, వేప-1 |
| | | | 0.10 | పట్టా మెట్ట | కానాల సుబమ్మ భర్త చిన్న సుబ్బయ్య | కానాల సుబమ్మ భర్త చిన్న సుబ్బయ్య | 326 | 513 | 192 | 321/1 | బీడు, వేప-1 |

(మిగతా 7వ పేజీలో)

Andhraprabha business 2019

# బిజినెస్

## హెరిటేజ్ ఫుడ్స్ లాభం రూ.20 కోట్లు



**హైదరాబాద్ :** హెరిటేజ్‌ఫుడ్స్ లిమి టెడ్... దేశంలోని అతి పెద్ద డెయిరీ ఉత్ప త్తు ల కంపెనీ ల్లో ఒకటి. డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో ఏకీకృత రెవె న్యూలో రూ.618.76 కోట్లు నమోదుచే యగా. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.578.93 కోట్లని.. రెవెన్యూలో 6.9 శాతం వృద్ధిని సాధించిందని ఒక ప్రకట నలో వెల్లడించింది. పన్ను చెల్లిం చిన తర్వాత నికరలాభం రూ.20.10 కోట్లకు చేరగా.. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.16.76 కోట్లని ఒక ప్రకటనలో పేర్కొంది. డిసెంబర్‌తో ముగిసిన తొమ్మిది నెలల కాలానికి రెవెన్యూ రూ.1,879.73 కోట్లకు ఎగబాకగా.. క్రితం ఏడాది ఏడాది త్రైమాసికంలో రూ.1,811.79 కోట్లని.. రెవెన్యూలో 3.7 వృద్ధి సాధించిందని తెలిపింది. పన్ను చెల్లించిన తర్వాత నికరలాభం రూ.62.43 కోట్లకు ఎగబకాగా.. క్రితం ఏడాది ఇదే కాలంలో రూ.42.88 కోట్లని.. నికరలాభంలో 45.6 శాతం వృద్ధిని సాధించిదని, కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బ్రహ్మణి నారా ఒక ప్రకటనలో వివరిం చారు. మెరుగైన ఫలితాలను సాధించినందుకు ఆమె సంతోషం వ్యక్తం చేశారు.

## జెఎస్‌డబ్ల్యూ ఎనర్జీ లాభం మూడింతలు

**క్యూ3లో రూ. 147 కోట్లు**

**న్యూఢిల్లీ :** జెఎస్‌డబ్ల్యు ఎనర్జీ క్యూ3 ఏకీకృత నికరలాభం మూడింతలు పెరిగి రూ. 147.08 కోట్లకు చేరింది. రెవెన్యూ పెరగ డమే దీనికి కారణం. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ. 50.55 కోట్లని బీఎస్ ఈకి సమాచారం అందించింది. మొత్తం రెవెన్యూ రూ.2,491.79 కోట్లకు ఎగబా కగా.. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.2,081.14 కోట్లని వెల్లడించింది. తొమ్మిది నెలల కాలానికి ఆదాయం రూ.7,487.40 కోట్లకు చేరగా.. క్రితం ఏడాది ఇదే కాలంలో రూ.6,634.88 కోట్లని ప్రకటనలో వెల్లడించింది. కాగా సజ్జన్ జిందాల్‌ను బోర్డు మరోమారు చైర్మన్‌గా తిరిగి నియమిస్తూ తీర్మానం చేసింది.

## ఫ్యాక్స్‌కాన్ నుంచి ఏఐ రీసెర్చ్ సెంటర్

### ఐటీశాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్

**హైదరాబాద్, ఆంధ్రప్రభ :** ఫ్యాక్స్‌కాన్ ఇండస్ట్రియల్ ఇంటర్నెట్ కంపెనీ హైదరాబాద్‌లో అడ్వాన్స్‌డ్ ఇండస్ట్రియల్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రీసెర్చ్ అండ్ డవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు ఫ్యాక్స్‌కాన్ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి ఈ సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ప్లాట్‌ఫాం టెక్నికల్ సర్వీస్, స్మార్ట్ మ్యానుఫ్యాక్చరింగ్ సొల్యూషన్స్‌ను అందిస్తాయి. క్లౌడ్ కంప్యూటింగ్, మొబైల్ డివైసెస్, ఐవోటీ, బిగ్ డేటా, ఏఐ, నెట్‌వర్క్ ట్రాన్స్‌మిషన్, ఆటోమేటెడ్ రోబోటిక్స్ అభివృద్ధి, పరిశోధనపై ఈ సెంటర్ పని చేయనుంది. ఈ సందర్భంగా ఐటిశాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ మాట్లాడుతూ, ఇండస్ట్రియల్ ఏఐ, ఇండస్ట్రియల్ ఐవోటీలకు హైదరాబాద్ గ్లోబల్ హబ్‌గా అభివృద్ధి చెందిందన్నారు. వీటి పరిశోధనకు అవసరమైన అకడమిక్, టెక్నాలజీ టాలెంట్ హైదరాబాద్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగంలో తెలంగాణ ముందు వరుసలో నిలిచిందని, కమ్యూనికేషన్ నెట్‌వర్క్, డీజిటల్ ఇండియా లక్ష్యాలు, ఐటి సొల్యూషన్స్‌ను ప్రభుత్వ శాఖలకు అందిస్తున్నట్లు జయేష్ రంజన్ చెప్పారు.

## ఐఓసీ లాభంలో 90 శాతం వృద్ధి

- క్యూ3లో రూ.716 కోట్లు





**న్యూఢిల్లీ :** ప్రభుత్వరంగా నికి చెందిన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) డిసెంబర్ తో ముగిసిన త్రై మాసికంలో నికర లాభంలో 91 శాతం క్షీణించి రూ. 716.82 కోట్లకు దిగివ చ్చింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసి కంలో రూ. 7,883.22 కోట్లని బీఎస్ ఈకి సమా చారం అందిం చింది. చమురు ధరలు తగ్గడంతో కంపెనీ వద్ద ఉన్న నిల్వలపై తీవ్ర నష్టాలను చవిచూడాల్సి వచ్చింది. టర్నోవర్ మాత్రం క్యూ3 లో రూ.1.6 లక్షల కోట్ల కు ఎగబా కగా.. క్రితం ఏడాది ఇదే త్రైమాసి కం లో రూ.1.32 కోట్లని తెలిపింది. అం తర్జాతీ య మార్కెట్లో ముడిచ మురు ధరలు నాలుగు సంవత్సరాల కనిష్ఠానికి దిగిరావ డంతో దానిప్రభావం లాభాలపై కనిపించిందని కంపెనీ ఒక ప్రకటనలో వెల్లడిం చింది.

## బజాజ్‌ఆటో లాభంలో 20 కోట్లు

**న్యూఢిల్లీ :** బజాజ్ ఆటో ఈ ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికం నికరలాభంలో 20 శాతం వృద్ధితో రూ.1,220.77 కోట్లు ఆర్జించింది. అమ్మకాలు పుంజుకోవడంతో దాని ప్రభావం లాభాలపై పడింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నికరలాభం రూ.1,013.16 కోట్లు నమోదు చేసింది. ఆదాయం విషయానికి వస్తే 19.49 శాతం పెరిగి రూ.7,879.34 కోట్లకు ఎగబాకగా.. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.6,595.22 కోట్లని కంపెనీ బీఎస్‌ఈకి సమాచారం అందించింది. బీఎస్‌ఈలో దీని షేరు 1.32 శాతం క్షీణించి రూ.2,533 వద్ద ట్రేడ్ అయ్యింది.

## మార్కెట్ ఫ్లాట్

- ముగిసిన ఎఫ్‌అండ్‌ఓ
- సిరీస్ కేంద్ర బడ్జెట్ ఫోకస్



**ముంబై :** స్టాక్ మార్కెట్లు గురువారం నాడు ఫ్లాట్‌గా ముగిశాయి. గురువారంతో జనవరి నెల ఫ్యూచర్ అండ్ ఆప్షన్ ముగిసింది. యూఎస్ ఫెడ్ రిజర్వు విధానం వివరాలు, కేంద్ర బడ్జెట్ నేపథ్యంలో స్టాక్ మార్కెట్లు స్వల్ప నష్టాలను చవిచూ శాయి. సెన్సెక్స్ 1.25 పా యింట్లు, నిఫ్టీ 0.4 శాతం నష్టంతో ముగిశాయి. హెవీ వెయిట్ షేర్లు ఐసీఐసీఐ బ్యాంకు, టాటాస్టీల్ షేర్లు ఐదు శాతం వరకు పెరిగి సూచి మరింత పడిపోకుండా అడ్డుకున్నాయి. ఇక గ్లోబల్ మార్కెట్లో మిశ్రమ స్పందన కనిపిం చింది. అమెరికా - చైనాల మధ్య వాణిజ్య చర్చలు బుధ వారం నుంచి మొదలయ్యాయి. ఇన్వెస్టర్లు తాజా పరిణామాలపై ప్రత్యేక దృష్టిపెట్టారు. ట్రేడింగ్ సరళిని గమనిస్తే.. ప్రారంభం లోనే 200 పాయింట్ల లాభం తో మొదలై అటు తర్వాత 395 పాయిం ట్ల వరకు ఊగిసలాడి చివరకు 1.25 పాయింట్లు నష్టపోయి 35,591.25 వద్ద ముగి యగా.. నిఫ్టీ 0.40 శాతం క్షీణించి 10,651.80 వద్ద స్థిరప డింది. విదేశీ పోర్టుపోలియో ఇన్వెస్టర్లు మంగళవారం నాడు రూ.354.36 కోట్ల షేర్లు విక్రయిస్తే.. దేశీయ సంస్థాగత మదుప రులు రూ.81.27 కోట్ల షేర్లు కొనుగోలు చేసినట్లు బీఎస్‌ఈ గణాంకా లు తెలియజేస్తు న్నాయి.

బీఎస్‌ఈలో అత్యధికంగా లాభప డిన షేర్లలో ఐసీఐసీఐ బ్యాంకు 6.05 శాతం పెరిగింది బుధవారం క్యూ3 ఫలితాలను వెల్లడించనుంది. టాటాస్టీల్ 5.14 శాతం పెరిగింది. యా క్సిస్ బ్యాంకు షేరు 4.56 శాతంతో పాటు ఇతర లాభపడిన షేర్లు ... హెచ్‌సీఎల్ టెక్, బజాజ్ ఫైనాన్స్, ఎస్‌బీఐ, ఎల్‌అండ్‌టి, కోల్‌ఇండియా, వేదాంత షేర్లు 2.82 శాతం వరకు లాభప డ్డాయి. దీనికి వ్యతిరేకంగా బజాజ్‌ఆటో, కొటక్ బ్యాంకు, హెచ్‌డీఎఫ్‌సీ, ఎస్ బ్యాంకు, సన్‌ఫార్మా, భారతి ఎయిర్‌టెల్, ఐటీసీ, రిల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, హెచ్‌యు ఎల్, ఒఎన్‌జీసీ, సన్‌ఫార్మాలు 2.65శాతం వరకు నష్టపోయా యి. గ్లోబల్ మార్కెట్లో మిశ్రమ స్పందన కనిపించింది.




# ఎనలేని ప్రగతి!

(మొదటిపేజీ తరువాయి)

గవర్నన్ నర్సింహన్ 2019-20 వార్షిక బడ్జెట్ సమావేశాల ప్రారంభోత్సవం సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి బుధవారం శాసనసభలో ప్రసంగించారు. ఉదయం 9గంటల 30 నిమిషాలకు శాసనసభ ప్రారంభమైంది. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాలు అనే రెండు అంశాలను ప్రధానంగా ఎంపిక చేసుకొని ముందుకు నడుస్తోందన్నారు. తలసరి ఆదాయం అతి తక్కువగా ఉన్న కొత్త రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను అభివర్ణించిన గవర్నర్ హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు వంటి రాజధాని లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా రాష్ట్రానికి ఆర్థికలోటు, అసమానంగా ఆస్తుల పంపకం, పరిశోధన, అభివృద్ధి సంస్థల కొరత, ప్రామాణికంగా లేకుండా చేసిన విభజన తీవ్ర సంక్షోభంలోకి రాష్ట్రాన్ని నెట్టివేసిందని ప్రస్తావించారు. భౌగోళిక ప్రాతిపదికన ఆస్తుల పంపిణీ, జనాభా ప్రాతిపదికన అప్పుల పంపిణీ 58.42 శాతం జనాభా గల కొత్త రాష్ట్రం ఏపీకి ఉమ్మడి రాష్ట్ర రాబడుల్లో 46శాతం మాత్రమే ఉండేలా విభజన చేయడం, విద్యుత్ రంగంలో వినియోగం ప్రాతిపదిక కారణంగా ఆంధ్రప్రదేశ్ మరిన్ని కష్టనష్టాల్లో కూరుకుపోయిందని గవర్నర్ ఆవేదన వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో వృద్ధిరేటు సగటున 10.66 శాతం ఉందని, అదే సమయంలో జాతీయ స్థాయిలో వృద్ధిరేటు కేవలం 7.3 శాతంగా నమోదు అయ్యిందన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకరించకపోయినా రాష్ట్రం వివిధ రంగాల్లో అద్భుతమైన వృద్ధిని సాధించడం ప్రభుత్వం సాధించిన విజయంగా ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాల్లో రాష్ట్రం 11 శాతం రికార్డు స్థాయి వృద్ధిని సాధించిందని, ఇది దేశంలోనే అత్యధికమని, ఇదే సమయంలో వ్యవసాయ అనుబంధ రంగాల్లో జాతీయస్థాయి వృద్ధి రేటు కేవలం 2.4 శాతం నమోదయిన విషయాన్ని గమనించాలని గవర్నర్ నరసింహన్ అన్నారు. ఇటువంటి వృద్ధిరేటును నమోదు చేసుకోవడం అంత సులభమైన విషయం కాదని, మన అంకితభావం, ప్రణాళికాబద్ధంగా కష్టపడి పనిచేస్తూ ముందుకు వెళ్లడం, సరళీకరించి మెరుగుపరచిన ప్రభుత్వ విధి విధానాలే మెరుగైన అభివృద్ధి సాధనకు దోహదపడుతోందని నరసింహన్ వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళికాబద్ధమైన విధానాలకు కేంద్ర ప్రభుత్వం సహకరించి ఉండి ఉంటే మరింత వృద్ధిని సాధించేవాళ్లమని ఆయన అభిప్రాయపడ్డారు. వయాడక్ట్ ప్లాట్‌ఫాం విజన్ 2019-24 పంచవర్ష ప్రణాళికను రూపొందించుకొని అడుగులు వేస్తున్నామని, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ప్రజలకు చేర్చడం, మౌలిక సదుపాయాల కల్పన, అవసరమైన పౌర సేవలలో చాలావరకూ గరిష్టస్థాయి పురోగతిని సాధించడం విశేషమన్నారు. మిగిలిన అన్ని రంగాల్లోనూ పూర్తిస్థాయిలో ప్రజలకు ప్రయోజనాలు అందించడం కోసం విజన్ 2019-24ను రూపొందించుకున్నామని ప్రకటించారు.

'అసలు అంధకారమంటే... అధ్వాన్నమైన స్థితి, సరైన ప్రణాళిక లేకపోవడమే' అన్న హెలెన్ కెల్లర్ వ్యాఖ్యలను ప్రస్తావించిన గవర్నర్ 2029 విజన్ ద్వారా ప్రభుత్వ లక్ష్యాలను నిర్దేశించుకొని ప్రజల విశ్వాసం పెంచేందుకు ప్రయత్నిస్తున్నామని వెల్లడించారు.



## సాగునీటి ప్రాజెక్టులలో ముందంజ

రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులను పెద్ద ఎత్తున చేపట్టి, వాటిలో పలు ప్రాజెక్టులకు ఇప్పటికే అంకితమిచ్చామని గవర్నర్ స్పష్టం చేశారు. అలాగే దేశంలో మరే ఇతర రాష్ట్రంలోనూ చేపట్టని విధంగా 'నదుల అనుసంధానం' ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన చేపట్టిన ప్రభుత్వం తమదేనని' పేర్కొన్నారు. భవిష్యత్తులో పంచనదుల మహా సంగమమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. గడచిన నాలుగున్నరేళ్లుగా నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణంపై రూ.64,333 కోట్లు ఖర్చు చేశామని, నాలుగున్నరేళ్లలో 23 ప్రాజెక్టులను పూర్తి చేసి, వాటిలో 17 ప్రాజెక్టులను జాతికి అంకితమిచ్చామని గవర్నర్ వెల్లడించారు. మరో 6 ప్రాజెక్టులు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయని, 26 ప్రాజెక్టుల నిర్మాణంలో పురోగతిలో ఉండగా, 13 ప్రాజెక్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని గవర్నర్ తెలిపారు.

### పరిపాలనలో పారదర్శకత

అవినీతి రహిత పరిపాలన అందించాలన్న లక్ష్యం, జవాబు దారీతనం, పారదర్శకతగల వ్యవస్థను రూపొందించడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. 2014లో అధికారాన్ని చేపట్టిన వెంటనే నూతన ప్రభుత్వ ఆకాంక్షలను పేర్కొంటూ గుర్తించిన ఇతివృత్తాలపై శ్వేతపత్రాలను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. సాంకేతికతను వినియోగిస్తూ పెద్ద ఎత్తున వికేంద్రీకరించబడిన వ్యవస్థలన్నింటినీ ఈ-ప్రగతి కోర్ ప్లాట్‌ఫాంలోకి ఏకీకృతం చేస్తూ, సమన్వయపరుస్తూ పటిష్టమైన సాంకేతికత, దృఢమైన సంభావ్యత పునాదిపై వ్యవస్థ నిర్మితమవుతుందన్నారు. స్థిరమైన సేవలను సమకూర్చడానికి అంతరాయం లేకుండా నిర్వహణలను ఆధునీకరించడానికి శాఖలకు, సంస్థలకు వీలుకల్పిస్తూ 'గవర్నమెంట్ టు సిటిజన్ (జీ2సీ)', గవర్నమెంట్ టు బిజినెస్ (జీ2బీ), గవర్నమెంట్ టు గవర్నమెంట్ (జీ2జీ) సేవలు డిజిటలైజేషన్ చేయడం ద్వారా పాలనలో పారదర్శకత ఏర్పడిందన్నారు.

గత ప్రభుత్వాలు 2004-14 మధ్య దశాబ్ద కాలంలో రూ. 79,375 కోట్లు ఖర్చు చేసినా ఫలితం దక్కలేదని, జలయజ్ఞాన్ని ధనయజ్ఞంగా మార్చివేశారన్నారు. ఒక్క ప్రాజెక్టు పని కూడా సక్రమంగా చేయలేదని, ప్రాజెక్టుల పేరుతో ముడుపులు దండుకున్నారని దుయ్యబట్టారు. పట్టిసీమకు ప్రతిపక్షం అడుగడుగునా అడ్డంకులు సృష్టించేందుకు ప్రయత్నించిందని, కోర్టు కేసులతో అడ్డుకోవాలని చూసిందని, అటువంటి పట్టిసీమ ద్వారా గత 4 ఏళ్లలో 260 టీఎంసీల గోదావరి జలాలను కృష్ణా ఆయకట్టు రైతులకు ఇవ్వడం జరిగిందన్నారు. దాదాపు రూ.40 వేల కోట్ల విలువైన దిగుబడులు సాధించ గలిగామంటే కేవలం అది పట్టిసీమ వల్లే సాధ్యమైందన్నారు. దీని వల్ల కృష్ణా జలాలను పోతిరెడ్డిపాడు ద్వారా రాయలసీమకు మళ్లించే అవకాశం లభించిందన్నారు. దాదాపుగా 110 టిఎంసీల కృష్ణా జలాలను రాయలసీమ జిల్లాలకు ఇవ్వగలిగామని, దీనికి ప్రభుత్వపు దూరదృష్టే కారణమన్నారు.

## బిందు సేద్యంలో అగ్రస్థానం

దేశంలో మైక్రో ఇరిగేషన్‌లో రాష్ట్ర ప్రభుత్వం అగ్రస్థానంలో ఉందని గవర్నర్ నరసింహన్ వెల్లడించారు. నాలుగేళ్లలో మైక్రో ఇరిగేషన్‌ను రెట్టింపు చేయడంతో 5.63 లక్షల హెక్టార్ల నుండి 11.53 లక్షల హెక్టార్లకు సాగును పెంచుకున్నామన్నారు. దేశంలో ముందున్న 10 జిల్లాల్లో 6 జిల్లాలు మన రాష్ట్రానికి చెందినవే కావడం ఎంతో గర్వంగా ఉందన్నారు. వాటిలో అనంతపురం, కడప, కర్నూలు, చిత్తూరు, ప్రకాశం, పశ్చిమగోదావరి ఉన్నాయన్నారు. మైక్రో ఇరిగేషన్‌లో రాయలసీమ జిల్లాలు ముందంజలో ఉండటం ప్రభుత్వం సాధించిన ఘన విజయమన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల నుండి ఎన్టీఆర్ భరోసా పింఛన్‌లో నెలకు రూ.1000 నుండి రూ.2000లకు పెంచడంతో నెలకు రూ.556.41 కోట్ల వ్యయంతో 50.51 లక్షల మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు.

అంతేకాకుండా, 2014-15 నుండి 2018-19 వరకూ రూ.24,618.39 కోట్ల మొత్తాన్ని విజయవంతంగా పంపిణీ చేశామన్నారు. ఆటోలకు, ఆటోరిక్షాలు, వ్యవసాయ ఆధారిత యంత్రాలపై త్రిచక్రాలపై, తేలికపాటి వాహనాలు, ట్రాక్టర్లు, ట్రాక్టర్ ట్రైలర్స్‌పై మోటారు వాహన పన్నును మినహాయింపు ఇచ్చామని గవర్నర్ నరసింహన్ ప్రకటించారు.

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| (6వ పేజీ తరువాయి) | | | 0.10 | పట్టా మెట్ట | కానాల లక్షమమ్మ భర్త పెద్ద సుబ్బారెడ్డి | కానాల లక్షమమ్మ భర్త పెద్ద సుబ్బారెడ్డి | 326 | 513 | 192 | 321/1 | బీడు, వేప-1 |
| | | | 0.15 | పట్టా మెట్ట | బోడె గోపాల్ రెడ్డి తండ్రి చిర్రయ్య | బోడె గోపాల్ రెడ్డి తండ్రి చిర్రయ్య | 326 | 513 | 192 | 321/1 | బీడు, వేప-1 |
| | | | 0.16 | పట్టా మెట్ట | వెన్నపూస సుబ్బమ్మ భర్త జంగం రెడ్డి | వెన్నపూస సుబ్బమ్మ భర్త జంగం రెడ్డి | 326 | 513 | 192 | 321/1 | బీడు, వేప-1 |
| | | | 0.69 | పట్టా మెట్ట | అన్నవరపు వెంగయ్య తండ్రి తిరుపాలయ్య | అన్నవరపు వెంగయ్య తండ్రి తిరుపాలయ్య | 326 | 513 | 192 | 321/1 | బీడు, వేప-1 |
| | | | 0.13 | పట్టా మెట్ట | అన్నవరపు సుబ్బమ్మ భర్త వెంకటయ్య | అన్నవరపు సుబ్బమ్మ భర్త వెంకటయ్య | 326 | 513 | 192 | 321/1 | బీడు, వేప-1 |
| | | | 0.05 | పట్టా మెట్ట | అన్నవరపులక్షమమ్మ భర్త చిన్నపరెడ్డి | అన్నవరపులక్షమమ్మ భర్త చిన్నపరెడ్డి | 326 | 513 | 192 | 321/1 | బీడు, వేప-1 |
| | | | 0.05 | పట్టా మెట్ట | సింగంరెడ్డి మస్తానమ్మ భర్త రోసిరెడ్డి | సింగంరెడ్డి మస్తానమ్మ భర్త రోసిరెడ్డి | 326 | 513 | 192 | 321/1 | బీడు, వేప-1 |
| | | | 0.13 | పట్టా మెట్ట | యనమల సీతమ్మ భర్త ఒక్కేయ్య | యనమల సీతమ్మ భర్త ఒక్కేయ్య | 326 | 513 | 192 | 321/1 | బీడు, వేప-1 |
| | | | 0.34 | పట్టా మెట్ట | అన్నవరపు రమణయ్య తండ్రి పెద్దిరెడ్డి అలియాస్ బక్కయ్య | అన్నవరపు రమణయ్య తండ్రి పెద్దిరెడ్డి అలియాస్ బక్కయ్య | 326 | 513 | 192 | 321/1 | బీడు, వేప-1 |
| | | | 0.33 | పట్టా మెట్ట | అన్నవరపు శ్రీనివాసులు తండ్రి పెద్దిరెడ్డి అలియాస్ బక్కయ్య | అన్నవరపు శ్రీనివాసులు తండ్రి పెద్దిరెడ్డి అలియాస్ బక్కయ్య | 326 | 513 | 192 | 321/1 | బీడు, వేప-1 |
| | | | 0.23 | పట్టా మెట్ట | కానాల వెంకటయ్య తండ్రి వెంకట సుబ్బయ్య | కానాల వెంకటయ్య తండ్రి వెంకట సుబ్బయ్య మరియు ఇతరులు | 326 | 513 | 192 | 321/1 | బావి(సమాన భాగాలు) |
| 49 | 322-1బి2 | 3.62 | 3.62 | పట్టా మెట్ట | కొండ్రెడ్డి నాగమ్మ భర్త ఓబయ్య | కొండ్రెడ్డి నాగమ్మ భర్త ఓబయ్య | 323/1 | 634, 319 | 321/2 | 334 | సాగు భూమి, నిమ్మ |
| 50 | 326-2బి | 1.46 | 0.49 | పట్టా మెట్ట | కానాల వెంకటయ్య తండ్రి వెంకట సుబ్బయ్య | కానాల వెంకటయ్య తండ్రి వెంకట సుబ్బయ్య | 630 | 321/1 | 324 | 628 | బీడు |
| | | | 0.49 | పట్టా మెట్ట | కానాల మునెయ్య తండ్రి వెంకట సుబ్బయ్య | కానాల మునెయ్య తండ్రి వెంకట సుబ్బయ్య | 630 | 321/1 | 324 | 628 | బీడు |
| | | | 0.48 | పట్టా మెట్ట | కానాల నాగిరెడ్డి తండ్రి వెంకట సుబ్బయ్య | కానాల నాగిరెడ్డి తండ్రి వెంకట సుబ్బయ్య | 630 | 321/1 | 324 | 628 | బీడు |
| 51 | 515-1 | 2.38 | 2.38 | పట్టా మెట్ట | బీర్నేడి శ్రీనివాసులు తండ్రి నరసయ్య | బీర్నేడి శ్రీనివాసులు తండ్రి నరసయ్య | 514, 513 | 195 | 184-1 | 316 | బీడు వేప-1 |
| 52 | 515-2 | 1.86 | 0.99 | పట్టా మెట్ట | సగిలి కృష్ణారెడ్డి తండ్రి సుబ్బారెడ్డి | సగిలి కృష్ణారెడ్డి తండ్రి సుబ్బారెడ్డి | 514, 513 | 195 | 184-1 | 316 | బీడు |
| | | | 0.87 | పట్టా మెట్ట | బత్తల నాగయ్య తండ్రి సుబ్బయ్య | బత్తల నాగయ్య తండ్రి సుబ్బయ్య | 514, 513 | 195 | 184-1 | 316 | బీడు |
| 53 | 515-3 | 2.50 | 0.63 | పట్టా మెట్ట | బొప్పరాజు కృష్ణయ్య తండ్రి వెంగయ్య | బొప్పరాజు కృష్ణయ్య తండ్రి వెంగయ్య | 514, 513 | 195 | 184-1 | 316 | బీడు |
| | | | 0.62 | పట్టా మెట్ట | బొప్పరాజు రమణయ్య తండ్రి చిన్న వెంకటయ్య | బొప్పరాజు రమణయ్య తండ్రి చిన్న వెంకటయ్య | 514, 513 | 195 | 184-1 | 316 | బీడు |
| | | | 0.63 | పట్టా మెట్ట | బొప్పరాజు చిన్నక్క భర్త రమణయ్య | బొప్పరాజు చిన్నక్క భర్త రమణయ్య | 514, 513 | 195 | 184-1 | 316 | బీడు |
| | | | 0.62 | పట్టా మెట్ట | బొప్పరాజు వెంగమ్మ భర్త వెంకటయ్య | బొప్పరాజు వెంగమ్మ భర్త వెంకటయ్య | 514, 513 | 195 | 184-1 | 316 | బీడు |
| 54 | 515-4 | 2.59 | 2.59 | పట్టా మెట్ట | బతుల నాగయ్య తండ్రి సుబ్బయ్య | బతుల నాగయ్య తండ్రి సుబ్బయ్య | 514 513 | 195 | 184-1 | 316 | సాగుభూమి వేప-1,బోర్-1 |
| 55 | 515-5 | 2.38 | 0.59 | పట్టా మెట్ట | బొప్పరాజు కృష్ణయ్య తండ్రి వెంగయ్య | బొప్పరాజు కృష్ణయ్య తండ్రి వెంగయ్య | 514 513 | 195 | 184-1 | 316 | బీడు |
| | | | 0.60 | పట్టా మెట్ట | బొప్పరాజు రమణయ్య తండ్రి చిన వెంకటయ్య | బొప్పరాజు రమణయ్య తండ్రి చిన వెంకటయ్య | 514 513 | 195 | 184-1 | 316 | బీడు |
| | | | 0.60 | పట్టా మెట్ట | బొప్పరాజు చిన్నక్క భర్త రమణయ్య | బొప్పరాజు చిన్నక్క భర్త రమణయ్య | 514 513 | 195 | 184-1 | 316 | బీడు |
| | | | 0.59 | పట్టా మెట్ట | బొప్పరాజు వెంగమ్మ భర్త వెంకటయ్య | బొప్పరాజు వెంగమ్మ భర్త వెంకటయ్య | 514 513 | 195 | 184-1 | 316 | బీడు |
| మొత్తం | | 135.27 | 135.27 | | | | | | | | |

సం/- శ్రీమతి సదా భార్గవి యం.ఏ.,
ప్రత్యేక కలెక్టరు, తెలుగు గంగ ప్రాజెక్టు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

# 8 వరకు అసెంబ్లీ

● 5న ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ● 7 రోజులపాటు సమావేశాలు



**అమరావతి, ఆంధ్రప్రభ:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఓట్ ఆన్ అకౌండ్ బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 8వ తేదీ వరకు నిర్వహించాలని స్పీకర్ కోడెల శివప్రసాద్ అధ్యక్షతన జరిగిన శాసనసభ సలహాకమిటీ (బిఏసి) నిర్ణయించిందని మంత్రి కాల్వ శ్రీనివాసులు మీడియాకు వివరించారు. 5వ తేదీన శాసనసభలో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. మొత్తం 7రోజుల పాటు సమావేశాలను నిర్వహించాలని బీఏసీలో నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఫిబ్రవరి 2,3,4 తేదీల్లో అసెంబ్లీ సమావేశాలకు శెలవుగా నిర్ణయించామని తెలిపారు. ఫిబ్రవరి 1న విభజన సమస్యలపై ఉభయ సభల్లో చర్చించడంతో పాటు నల్ల రిబ్బన్లతో బ్లాక్ డే గా కేంద్రానికి నిరసన తెలపనున్నట్లు చెప్పారు. ఫిబ్రవరి 6న గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగుతుందన్నారు. 8న ద్రవ్య వినిమయ బిల్లుకు ఆమోదం తెలిపిన అనంతరం సభను నిర్వదికంగా వాయిదా వేస్తారని తెలిపారు.

## నేడు టీడీఎల్పీ సమావేశం

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన గురువారం మధ్యాహ్నం టీడీఎల్పీ సమావేశం జరగనుంది. ఉభయ సభల వాయిదా అనంతరం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో చంద్రబాబు సమావేశం కానున్నారు. ఈ సమావేశంలో అసెంబ్లీలో మాట్లాడాల్సిన అంశాలపై ప్రధానంగా చర్చించనున్నారు.

# 5న సభకు చుక్కల భూముల బిల్లు

● ఏర్పాటు పూర్తి చేస్తున్న రెవెన్యూ శాఖ

**అమరావతి, ఆంధ్రప్రభ:** రాష్ట్రంలో చుక్కల భూములకు సంబంధించిన అంశం మరోసారి వాడివేడి చర్చకు దారితీస్తోంది. గత ఏడాది కాలంగా రాష్ట్రంలోని చుక్కలభూముల సమస్యను ఒకకొలిక్కి తేవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషికి ఎక్కడిక్కడ పలు నిబంధనలు అడ్డుతగులుతూనే ఉన్నాయి. దీంతో రాష్ట్రంలోని సుమారు 12 లక్షల మంది నిరుపేద రైతులకు లబ్ధి చేకూరే అవకాశాలు సన్నగిల్లుతుండటంతో దీనిని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఒక 'ఆర్డినెన్స్'ను తీసుకువచ్చింది. అయితే తాజాగా ప్రభుత్వం తనకు సమర్పించిన ఆర్డినెన్స్‌లో సరైన ప్రతిపాదనలు లేవన్న కారణాన్ని చూపుతూ గవర్నర్ నర్సింహన్ దీనిని తిరస్కరించారు. దీంతో ప్రభుత్వం మరో ఆలోచనతో ముందుకు వెళ్లాలన్న నిర్ణయానికి వచ్చింది. ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్‌సమావేశాల్లోనే ప్రత్యేక బిల్లు ప్రవేశపెట్టి చట్టం తేవాలని నిర్ణయం తీసుకుంది. ఈమేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో రెవెన్యూశాఖ ఉన్నతాధికారులు బుధవారం ఉదయం నుండి బిల్లును రూపొందించే పనిలో నిమగ్నమయ్యారు. అర్ధరాత్రి వరకూ బిల్లుకు సంబంధించిన సవరణలు, న్యాయబద్ధమైన ఆటంకాలు తలెత్తకుండా ఉండేలా రెవెన్యూశాఖ ఉన్నతాధికారులు కసరత్తు చేస్తున్నారు. దీంతో రాష్ట్రంలో సుమారు 54.33 లక్షల ఎకరకాల చుక్కల భూములకు మోక్షం కలిగి, నిరుపేద రైతులకు శాశ్వత ప్రయోజనం చేకూరనున్నదని ముఖ్యమంత్రి భావిస్తున్నారు.

## ఆర్డినెన్స్‌ను తిరస్కరించలేదు

### డిప్యూటీ సీఎం కేఈ



చుక్కల భూమికి సంబంధించి ఇటీవల రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, స్వల్ప మార్పులను గవర్నర్‌కు ఆర్డినెన్స్ రూపంలో అందజేయడం జరిగిందని, రాష్ట్ర శాసనసభ సమావేశాలు కేవలం వారం రోజుల్లో జరుగుతున్న నేపథ్యంలో ఆర్డినెన్స్ అవసరం లేదని, నేరుగా బిల్లు రూపంలో శాసనసభలో ప్రవేశపెట్టవచ్చు అనే నిబంధనకు అనుగుణంగానే వెనక్కి పంపారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కే.ఈ.కృష్ణమూర్తి 'ఆంధ్రప్రభ' ప్రతినిధికి తెలిపారు.

శాసనసభ సమావేశాలు నిర్వహించడానికి సుదీర్ఘకాలం ఉన్నట్లయితేనే గవర్నర్ ఆర్డినెన్స్‌ను ఆమోదించే వీలుంటుందని, ఆర్డినెన్స్ పంపిన సమయానికి, శాసనసభ సమావేశాల సమయం దగ్గరలో ఉన్నట్లయితే దానిని తిప్పిపంపే అధికారం గవర్నర్‌కు ఉందని కే.ఈ. స్పష్టం చేశారు. అయితే దీనిపై ప్రజల్లో తీవ్ర గందరగోళ పరిస్థితులు నెలకొల్పే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఏది ఏమైనా తమ ప్రభుత్వం రాష్ట్రంలోని చుక్కల భూముల సమస్యను పరిష్కరించి తీరుతుందని, దీనిపై ఎవరికీ.. ఎటువంటి అనుమానాలు, భయాందోళనలు అవసరం లేదని డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి తేల్చి చెప్పారు.

# కోట్ల చేరిక తెలియదు అంతా ముఖ్యమంత్రి ఇష్టం

● ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి

**అమరావతి, ఆంధ్రప్రభ :** సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రధాన పక్షాల్లో మార్పులు, చేర్పులు జరుగుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీ కోట్ల సూర్యప్రకాశ రెడ్డి టీడీపీలో చేరికపై సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. కర్నూలు జిల్లాలో ఆయనకు వైరి వర్గంగా ఉన్న ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తిని ఈ విషయమై వ్యాఖ్యానించమని కోరగా, కోట్ల చేరిక విషయం తనకు తెలియదనడం గమనార్హం. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తనవద్ద ప్రస్తావించలేదని స్పష్టం చేయడం విశేషం. బుధవారం అసెంబ్లీలో ముఖ్యమంత్రిని కలిసినప్పుడు శ్రీశైలం ట్రస్టు బోర్డు వ్యవహారంపైనే చర్చించడం జరిగిందని తెలిపారు.

కోట్ల చేరిక అంశాన్ని తాను సీఎం వద్ద ప్రస్తావించనని, చంద్రబాబు ప్రస్తావించినప్పుడే తన అభిప్రాయాన్ని చెబుతానని ఈ సందర్భంగా ఆయన్ను కలిసిన మీడియాకు తెలిపారు. కోట్ల కుటుంబం ఏపీ సీట్లు అడుగుతున్నారనే అంశం కూడా తనకు తెలియదని వెల్లడించారు. పలు ప్రశ్నలకు అంతా సీఎం ఇష్టం అంటూ కేఈ పేర్కొన్నారు.

# అఖిలపక్షానికి ముహూర్తం చూసుకోవాలా?: మంత్రి జవహర్



**అమరావతి, ఆంధ్రప్రభ :** అసెంబ్లీ చివరి సమావేశాల్లో కనీసం కూడా సభకు సభ్యులు హాజరు కాకపోవడాన్ని రాష్ట్ర మంత్రి కేఎస్ జవహర్ తప్పుపట్టారు. బుధవారం గవర్నర్ ప్రసంగం అనంతరం మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకురాలేని విపక్షానిది బాధ్యతా రాహిత్యమని, రాష్ట్రంలో బాధ్యత లేని ప్రతిపక్షాన్ని చూస్తున్నామని మండిపడ్డారు. ఈ సమావేశాలకైనా వైసీపీ నేతలు వచ్చింటే బాగుండేదన్నారు. అఖిలపక్షానికి మిగిలిన పార్టీలు రాకపోవడం దురదృష్టకరమని, చిన్న చిన్న కారణాలు చెప్పటం సరికాదని, అఖిలపక్షానికి ముహూర్తాలు ఏమైనా చూసుకోవాలా అంటూ దెప్పిపొడిచారు. పోరాటంలో జల్లికట్టే స్ఫూర్తి అన్న జగన్ ఇప్పుడు ఆ స్ఫూర్తి ఏమైందని ప్రశ్నించారు.

# నేడు కేబినెట్ భేటీ

**అమరావతి, ఆంధ్రప్రభ :** రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం మధ్యాహ్నం 3 గంటలకు అమరావతి సచివాలయంలోని బ్లాక్-1లో జరగనున్నది. శాసనసభ బడ్జెట్ సమావేశాలు జరుతున్న నేపథ్యంలో సభలో చర్చించే అంశాలతోపాటు బడ్జెట్‌పై జరిగే చర్చలో ప్రతీ మంత్రి, సభ్యుడూ పాల్గొనాలని నిర్ణయించనున్నారు.

ముఖ్యంగా రాష్ట్ర గవర్నర్ నరసింహన్ ప్రారంభోపన్యాసంపై ప్రవేశపెట్టే తీర్మానంలో సభ్యులు తమ తమ అభిప్రాయాలు తెలియజేయాలన్న ప్రధాన అజెండాతో ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. అయితే ఊహించని విధంగా గత మంత్రివర్గ సమావేశంలో తీర్మానించిన విధంగా చుక్కల భూములకు సంబంధించిన ఫైల్ గవర్నర్ తిప్పిపంపిన విషయంపై ప్రతిపక్షాలు దీనిని సాకుగా చూపించి ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసే ప్రమాదం ఉందన్నారు. దీనిపై సవివరమైన సమాధానాన్ని ప్రజలకు ప్రజా ప్రతినిధులు అందించాలని, శాసనసభలో ప్రవేశపెట్టే చుక్కల భూములకు సంబంధించిన బిల్లుపై పూర్తి అవగాహనతో సభ్యులు ఉండాలన్న ప్రధాన అంశాలను మంత్రివర్గ సమావేశంలో చర్చించే అవకాశాలున్నాయని తెలిసింది. అలాగే సమైక్యాంధ్ర ఉద్యమం సందర్భంగా ఉద్యమకారులపై పోలీసులు నమోదు చేసి కేసులను ఎత్తివేసేందుకు ఒక తీర్మానాన్ని కూడా ఈ మంత్రివర్గ సమావేశంలో ప్రవేశపెట్టి చర్చించనున్నారు. అవసరమైతే చట్టాన్ని సవరించైనా సరే కేసులు ఉపసంహరించుకునే వెసులుబాటు కల్పించేలా మంత్రివర్గం నిర్ణయం తీసుకోవాలన్న ఉద్దేశంలో ప్రభుత్వం ఉంది.

# పసుపు-కుంకుమ అరువు సొమ్ముకాదు!

● మంత్రులు అచ్చెన్నాయుడు, సునీత వెల్లడి



**అమరావతి, ఆంధ్రప్రభ :** డ్వాక్రా సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం పసుపు-కుంకుమ కింద ఇస్తున్న రూ. 10 వేలు అప్పు కాదని, కొన్ని రాజకీయ పక్షాలు మహిళా సంఘాల్లో అయోమయం సృష్టించేందుకు దుష్ప్రచారం చేస్తున్నారని మంత్రులు అచ్చెన్నాయుడు, పరిటాల సునీత తెలిపారు. బుధవారం వారు సచివాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, డ్వాక్రా సంఘాలను స్థాపించి ఏపీలో మహిళలను దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. నేడు రాష్ట్రంలో 94 లక్షల మంది మహిళలు డ్వాక్రా సంఘాల్లో ఉండి ఆర్థిక, సామాజిక లాభాలు పొందుతున్నారంటే అది సీఎం దూరదృష్టి, మహిళలపై ఆయనకున్న అభిమాన మేనని చెప్పారు. పసుపు- కుంకుమ కింద ఇస్తున్న మొత్తం పూర్తిగా సభ్యులకు గ్రాంటుగా ఇస్తున్నామని, ఈ నిధులను వారికి కావల్సిన రీతిలో ఉపయోగించుకో వచ్చన్నారు. ఈ సొమ్మును తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వం మూడు విడతలుగా ఫిబ్రవరి 1, మార్చి 8, ఏప్రిల్ 5న మూడు తేదీలతో చెక్కులు అందిం చడం జరుగుతుందన్నారు. సీఎం మానస పుత్రిక డ్వాక్రా సంఘాలని కొనియాడారు. గత ఎన్నికల హామీ మేరకు 75 లక్షల మంది డ్వాక్రా మహిళలకు రూ. 8,604 కోట్లు అందిం చామని, ప్రస్తుతం రాష్ట్రంలో 94 లక్షల మంది డ్వాక్రా సంఘ సభ్యులకు రూ. 10 వేల చొప్పున రూ. 9,400 కోట్లు గ్రాంటు మూడు విడతల్లో చెక్కుల రూపంలో అందజేయనున్నట్లు మంత్రులు పేర్కొన్నారు.

# దెయ్యాల కొంపలా ఏపీ అసెంబ్లీ

● వైసీపీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి



**హైదరాబాద్,ఆంధ్రప్రభ:** రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కిన టీడీపీ ప్రభుత్వం తీరుతో ఏపీ అసెంబ్లీని దెయ్యాల కొంపలా భావించాల్సిన పరిస్థితి తెచ్చారని వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం పార్టీ కేంద్రకార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ స్పీకర్ పదవికి ఉన్న గౌరవాన్ని కోడెల శివప్రసాద్ కాలరాస్తున్నారన్నారు. వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను అసెంబ్లీకి ఆహ్వానించినా రావడం లేదని ఆయన దొంగ మాటలు మాట్లాడుతున్నారన్నారు. పార్టీ కండువాలు కప్పుకుని కోడె ల తెలుగుదేశం పార్టీ సభల్లో పాల్గొంటున్నారని ఆరోపించారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ తెలుగుదేశం పార్టీ కొనుకొనుగోలు చేసిన 23మంది ఎమ్మెల్యేలపై ఇప్పటిదాక చర్యలు తీసుకోలేదన్నారు. అసెంబ్లీ సాక్షిగా గవర్నర్ చేత 40పేజీల అపద్దాలు చదివించారన్నారు. రాజ్యాంగ పదవిలో ఉన్న గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ టీడీపీ అపద్దాల కరపత్రాన్ని చదవడం దురదృష్టకరమన్నారు. రాష్ట్ర విభజన సమస్యలు పరిష్కరించాల్సిన ఎన్డీఏ ప్రభుత్వంలో నాలుగేళ్లు అధికారం పంచుకున్న చంద్రబాబు మళ్లీ ఇప్పుడు గవర్నర్ ప్రసంగంలో కేంద్రం రాష్ట్రానికి అన్యాయం చేసిందని చెప్పించడం దారుణం అన్నారు. ఏపీ వృద్ధిరేటు 55శాతం పెరిగినట్టు పేర్కొన్నారని నిజంగా వృద్ధి రేటు పెరిగినట్టు నిరూపించగలరా అని సవాల్ విసిరారు. గత హామీలు నెరవేర్చని చేతగాని ప్రభుత్వం చేతగాని బడ్జెట్ ప్రవేశపెడుతోందన్నారు.

నాడు హంద్రీ-నీవా పథకం అవసరం లేదన్న చంద్రబాబు ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. దివంగత మహానేత చెమటచుక్కల ఫలితంగానే రాయలసీమకు నీళ్లొచ్చాయని అన్నారు. గాలేరు-నగరి, హంద్రీ-నీవా పథకాల పనులు కూడా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనలోనే 80శాతం పూర్తయ్యాయన్నారు. చంద్రబాబు మోసపూరిత నైజాలను ప్రజలు గమనించాలని శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు.

# నవ్యాంధ్రకు పెనుముప్పుగా జగన్

- జైలుకు వెళ్లేందుకు లేని జంకు అఖిలపక్షానికి వచ్చేందుకా..?
- బీజేపీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత
- మోడీ వైఫల్యాలపై చైనాలో కూడా ప్రచారం
- టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు పిలుపు



**అమరావతి, ఆంధ్రప్రభ** : జైలుకు వెళ్ళడానికి లేని జంకు అఖిలపక్షంతో హాజరవడంలో వచ్చిందా అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వైకాపాపై విరుచుకుపడ్డారు. జనసేన, టీడీపీలతో కలసి ఈ సమావేశంలో కూర్చోలేమని అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉండవల్లిలోని తన నివాసం నుంచి ఎలక్షన్ మిషన్-2019పై టీడీపీ నేతలు, ప్రజాప్రతినిధులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ అత్యాశ రాష్ట్రానికే పెనుప్రమాదంగా మారిందని, ఆయన పతనం తప్పదన్నారు. డబ్బు, అధికార వ్యామోహంతో కుట్రలు, కుతంత్రాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. వైఎస్ రాజశేఖరరెడ్డి స్వయంగా తనపై 13 పిటిషన్లు వేయించారని, అదే విధంగా తన అనుచరులతో మరో 13 కేసులు దాఖలు చేయించారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. మొత్తం 9 ఏళ్ళలో 25 కేసులు కోర్టులో వేశారని వెల్లడించారు. జగన్ తన తల్లితో 2464 పేజీలతో ఒక పిల్ వేయించారని, అయితే ఈ ఆరోపణలేవీ రుజువు కాకపోవడంతో అన్ని కేసులను కోర్టులు కొట్టివేశాయని తెలిపారు. ఇదిలా ఉంటే పోలవరం, అమరావతి, పట్టిసీమలపై కేసులు వేయించి అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రయత్నించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోడీతో జగన్ కుమ్మక్కయ్యారని, ఈ కుట్రలను కన్నా లక్ష్మీనారాయణ అమలు చేస్తున్నారన్నారు. 16 ఏళ్ళలో కన్నా లక్ష్మీనారాయణ తనపై 3 పిటిషన్లు వేశారని తెలిపారు. వైకాపా, బీజేపీ చేస్తున్న కుట్రలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్ళాలని నేతలకు, కార్యకర్తలకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

### బీజేపీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత

దేశ వ్యాప్తంగా బీజేపీ పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, మోడీ పాలనలో దేశం గందరగోళంగా మారడమే కాకుండా నిరుద్యోగ సమస్య మరింత పెరిగిందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు. మోడీ పాలనా వైఫల్యాలపై చైనాలో కూడా ప్రచారం జరుగుతోందని, ఆ దేశానికి చెందిన గ్లోబల్ టైమ్స్ కథనాలే నిదర్శనమన్నారు. విపత్తు సాయంలోనూ ఆంధ్రప్రదేశ్‌పై మోడీ వివక్ష చూపారని, తాజాగా విడుదల చేసిన డీఎఫ్ఆర్ నిధులే దీనికి ఉదాహరణ అన్నారు. మహారాష్ట్రకు రూ.4,717 కోట్లు ఇచ్చారని, ఏపీకి మాత్రం రూ.900 కోట్లు ఇచ్చి చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలోని 347 మండలాల్లో కరవును కేంద్రం ఏమాత్రం పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తిత్లీ, ఫెథాయ్ తుపానులతో రాష్ట్రానికి వేల కోట్ల నష్టం వాటిల్లిందని, అయినా కేంద్రం ఒక్క రూపాయి కూడా సాయం అందించలేదని ధ్వజమెత్తారు. అడుగడుగునా ఆంధ్రప్రదేశ్‌పై బీజేపీ వివక్ష చూపుతుందని, ఆ పార్టీ చిత్తుగా ఓడిపోతేనే రాష్ట్రానికి న్యాయం జరుగుతుందన్నారు. రాయలసీమ నుంచి కరవును తరిమికొట్టేందుకు తీవ్ర కృషి చేస్తున్నామని, ఇప్పటికే సీమలోని అన్ని ప్రాంతాలకు నీళ్ళిచ్చి రైతులను ఆదుకున్నామన్నారు. మరో వైపు కియా లాంటి ప్రముఖ పరిశ్రమలు తీసుకువచ్చామని చెప్పారు. ఆనాడు తాను రాష్ట్రానికి వోక్స్ వ్యాగన్ కంపెనీని తీసుకువచ్చానని, అయితే దానిని పూణేకు తరలిపోయేలా బొత్స, వైఎస్‌లు చేశారని విమర్శించారు. జర్మనీలో అధికారులను జైల్లో పెట్టించిన ఘనత కూడా వీరికే దక్కిందన్నారు. అయితే రాష్ట్రంలో జగన్, బొత్స ఫోజులు కొడుతున్నారని, వీరివల్ల అంతర్జాతీయంగా రాష్ట్రానికి అప్రదిష్ట వచ్చిందన్నారు. ఈ నాలుగేళ్ళలో రాష్ట్ర ప్రతిష్టను తెలుగుదేశం ప్రభుత్వం పెంచి లక్షల కోట్ల పెట్టుబడులను తీసుకువచ్చిందన్నారు.

### రానున్న 60 రోజులు కీలకం

రానున్న 60 రోజులు అత్యంత కీలకమని నేతలు, కార్యకర్తలు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఆధిక్యతే పదవులకు ప్రామాణికమని, కష్టపడి పనిచేసిన వారికి తగిన గుర్తింపు పదవులు ఇస్తామన్నారు. ఈ స్ఫూర్తిదాయక సమయంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండాలని, అప్పుడే అభివృద్ధి, సంక్షేమం శాశ్వతంగా జరుగుతుందన్నారు. ఈ అంశాన్ని ప్రజలకు వివరించి వారిఆదరణను పొందేలా కృషిచేయాలని నేతలకు ముఖ్యమంత్రి హితబోధ చేశారు. ఫిబ్రవరి 1న కేంద్రం బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెడుతుందని, ఆ రోజు రాష్ట్రానికి ఒక బ్లాక్ డే అని అన్నారు. ఇప్పటివరకు ఐదు బడ్జెట్లు పెట్టి రాష్ట్రానికి తీరని అన్యాయం చేశారని బీజేపీపై ముఖ్యమంత్రి ధ్వజమెత్తారు. బడ్జెట్ ప్రవేశపెట్టే రోజున రాష్ట్రవ్యాప్తంగా నల్ల బ్యాడ్జీలు, నల్ల జెండాలతో శాంతియుతంగా నిరసనలు తెలపాలని పిలుపునిచ్చారు. ఈ నిరసనలు రాష్ట్ర అభివృద్ధికి, ఆదాయానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండాలని సూచించారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో ఎమ్మెల్యేలు, రాష్ట్ర, జిల్లా పార్టీ బాధ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

---

## ఎన్టీఆర్ విగ్రహానికి సీఎం ఘన నివాళులు

**అమరావతి, ఆంధ్రప్రభ** : రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమవేశాల్లో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబునాయుడు ఉండవల్లిలోని తన నివాసం నుండి బయల్దేరిన ఆయన ఉదయం 9.05 నిమిషాలకు మార్గ మధ్యంలోని వెంకటపాలెంలో ఉన్న తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీ రామారావు విగ్రహానికి పుష్పమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అక్కడకు చేరుకున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు స్థానికులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం రాజధాని నిర్మాణానికి 33వేల ఎకరాల భూమిని ఇచ్చిన రైతులకు మరోసారి తన శిరస్సు వంచి నమస్కరిస్తున్నానన్నారు. రైతుల సహృదయంతో ఇచ్చిన వేలాది ఎకరాల భూముల వల్లే ఒక గొప్ప రాజధానిని నిర్మించుకోబోతున్నామని, భావితరాలకు ఇది ఎంతో ఉజ్వల భవిష్యత్తును అందిస్తుందని స్పష్టం చేశారు. రైతులు తనపైన ఉంచిన నమ్మకాన్ని ఎప్పటికీ వమ్ము చేయనని మరోసారి ఎన్టీఆర్ సాక్షిగా హామీ ఇస్తున్నానని చెప్పడంతో స్థానికులు, పార్టీ నేతలు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా నినాదాలు చేశారు.

### జాతిపితకు శాసనసభ ఘన నివాళులు

రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాల సందర్భంగా బుధవారం ఉదయం గవర్నర్ ప్రసంగంతో ప్రారంభమై, ఉదయం 10.43 నిమిషాలకు పూర్తయ్యింది. అనంతరం జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా రెండు నిమిషాలపాటు మౌనం పాటించేందుకు అనుమతివ్వాలని స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు గవర్నర్ నరసింహన్‌ను కోరారు. దీంతో గవర్నర్ స్వయంగా సభలో రెండు నిమిషాలపాటు మౌనం పాటించాలని సూచించారు. శాసనమండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, స్పీకర్ శివప్రసాదరావు, ముఖ్యమంత్రి చంద్ర బాబుతోపాటు మంత్రులు, ఇతర శాసనసభ సభ్యులు ఉదయం 10.44 నిమిషాలకు మౌనం పాటించి మహాత్మాగాంధీకి ఘన నివాళులు అర్పించారు.

---

## రేపు కేంద్రం దగాపై చర్చ

- బాధ్యతలేని ప్రతిపక్షం
- రాజకీయాల్లో కొనసాగే అర్హత లేదు
- మంత్రి కాల్వ శ్రీనివాసులు



**అమరావతి, ఆంధ్రప్రభ** : ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం చేసిన ద్రోహంపై ఫిబ్రవరి 1న అసెంబ్లీలో చర్చిస్తామని రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ, గృహనిర్మాణ శాఖమంత్రి కాల్వ శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం శాసనసభ స్పీకర్ కోడెల శివప్రసాద్ రావు అధ్యక్షతన శాసనసభ వ్యవహారాల కమిటీ సమావేశం అనంతరం మంత్రి కాల్వ శ్రీనివాసులు అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను వెల్లడించారు. ఫిబ్రవరి 1న ప్రత్యేక హోదా సాధన సమితి బంద్ ఉండటం వల్ల అదే రోజు చర్చ జరపాలని నిర్ణయించినట్లు మంత్రి స్పష్టంచేశారు. 31వ తేదీ(గురువారం) సిట్టింగ్ సభ్యుల మృతికి సంతాపం తెలుపుతామని, ఫిబ్రవరి 2,3,4 సెలవు దినాలని, 5న ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ఉంటుందని, 6,7,8 తేదీల్లో ప్రశ్నోత్తరాల సమయం కొనసాగుతుందన్నారు. ఈ ప్రశ్నోత్తరాల్లో వ్యవసాయం, అనుబంధ రంగాలు, సహజవనరులు, నదీజలాల వినియోగంలో సాధించిన విజయాలు, ప్రభుత్వ ప్రాధాన్యతలు, సంక్షేమ కార్యక్రమాలు, అణగారిన వర్గాల కోసం చేపట్టిన కార్యక్రమాలు, భవిష్యత్ ప్రణాళికలపై చర్చిస్తామన్నారు. చివరి రోజు నాలుగున్నరేళ్ల అభివృద్ధి కార్యక్రమాలపై ఒక విజన్ డాక్యుమెంటరీ ప్రదర్శిస్తామన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో బడుగు, బలహీనవర్గాల వారికి అనేక కార్యక్రమాలు చేపట్టామని, వ్యవసాయం, సాగునీటి రంగాల్లో అద్వితీయమైన ఫలితాలు సాధించినట్లు తెలిపారు. ప్రతిపక్షం అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకపోవడం అప్రజాస్వామికమన్నారు. బాధ్యత లేని ప్రతిపక్షపార్టీ రాజకీయాల్లో కొనసాగే అర్హత లేదన్నారు. అసెంబ్లీలో సమస్యల్ని ప్రస్తావించని వైసీపీకి ఎందుకు ఓటు వేయాలని ప్రజలు నిలదీయాలన్నారు. నాలుగున్నరేళ్ల కాలంలో రూ.64వేల కోట్లకు పైగా సాగునీటి రంగానికి ఖర్చు చేశామని, దేశంలో వ్యవసాయ 2.4శాతం వృద్ధి రేటు సాధిస్తే, రాష్ట్రంలో 11శాతం సాధించినట్లు తెలిపారు. వ్యవసాయ అనుబంధ రంగాలైన చేపలు పరిశ్రమ, ఉద్యానవన పంటలలో మంచి ఫలితాలు సాధించామన్నారు. విద్య, వైద్య రంగాల్లో అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచామన్నారు. లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, కేంద్రం ఇచ్చిన హామీలు అమలు చేసివుంటే ఇంకా అభివృద్ధి జరిగేదని, పోలవరానికి రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిన నిధులు కూడా ఇవ్వలేదని మండిపడ్డారు.

---

## కేఈతో కలిసి ప్రచారం చేస్తా!

- మా కలయిక కొత్తేమీ కాదు
- కార్యకర్తలే మాకు అండ
- కాంగ్రెస్‌లో అవమానించారు
- కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి



**కర్నూలు బ్యూరో, ప్రభ న్యూస్** : ఐదు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తే పార్టీలో పొమ్మనకుండా పొగబెట్టారని మాజీ కేంద్రమంత్రి కోట్ల జయ సూర్య ప్రకాశ్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అనంతరం అయన తొలిసారిగా బుధవారం కర్నూలుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా అయన పాత్రికేయులతో మాట్లాడుతూ గత ఐదు దశాబ్దాలుగా కోట్ల కుటుంబం కాంగ్రెస్ పార్టీలో ఉంటూ సేవలందిస్తుందన్నారు. ఇటీవల పార్టీలో సొంత నిర్ణయాలకు ప్రాధాన్యత ఎక్కువైందన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో టీడీపీతో పొత్తు ఉంటుందని ఓమారు.... మరోసారి లేదని ప్రకటించడం అయోమయానికి గురిచేసిందని, ఈ అంశాన్ని వ్యతిరేకించి సమావేశం నుంచి బయటకు వస్తే ఆ తర్వాత తనను ఎవ్వరు కలిసింది లేదన్నారు. కర్నూలు పార్లమెంట్ అభివృద్ధిని కాంక్షించి తాను ముఖ్యమంత్రితో భేటీ అయితే..తనకు వ్యతిరేకంగా పార్టీలోని వర్గాలు మాట్లాడటం తనకు బాధకలిగించిందన్నారు. నంద్యాల పార్లమెంట్ కార్యాలయం ప్రారంభోత్సవం తనకు తెలియకుండా చేశారని, ఆ సందర్భంగా తాను పార్టీ మారితే దివంగత ముఖ్యమంత్రి కోట్ల ఆత్మక్షోభిస్తుందని పీసీసీ అధ్యక్షులు రఘువీరారెడ్డి పేర్కొనడం బాధకు గురిచేసిందన్నారు. కాంగ్రెస్ నుంచి కోట్ల బయటకు వెళ్తే పార్టీకి వచ్చే నష్టం ఏమీలేదని బైరెడ్డి పేర్కొనడం మరింత బాధ కలిగించిందన్నారు. తానేమైన అవినీతికి పాల్పడినానా, జిల్లా అభివృద్ధి కాంక్షించి ముఖ్యమంత్రిని కలిస్తే ఇంత అవమానకరంగా మాట్లాడుతారా అని అయన ప్రశ్నించారు. ఏనాడు కూడా కాంగ్రెస్ అధిష్ఠానం పల్లెత్తు మాట అనలేదని, కానీ నేడు పార్టీలోని కొందరు ఇష్టానుసారంగా మాట్లాడుతూ అవమానాలకు గురిచేశారని కోట్ల వ్యాఖ్యానించారు. పార్టీనుంచి పొమ్మనకుండా పొగబెడుతున్నారన్నారు. ఇన్ని అవమానాల మధ్య ఉండటం కన్నా, తనను మొదటి నుంచి అంటిపెట్టుకున్న కార్యకర్తల క్షేమం తనకు ముఖ్యమన్నారు. అందుకే వారితో చర్చించిన పిదప పార్టీమారే అంశాన్ని పరిశీలిసామన్నారు. జిల్లాలో తనకు పట్టున్న 9 నియోజకవర్గాలో ప్రథమ, ద్వితీయ, క్షేత్రస్థాయిలో నియోజకవర్గాల వారీగా కార్యకర్తల సమావేశం నిర్వహించి పార్టీమారే విషయాన్ని ప్రకటించనున్నట్లు చెప్పారు. కర్నూలు జిల్లా అభివృద్ధిని కాంక్షించే ముఖ్యమంత్రితో సమావేశం కావడం జరిగిందన్నారు. పార్టీలో చేరేందుకు తానెటువంటి ప్రతిపాదనలు చేయలేదన్నారు.ఒకవేళ తెదేపా అధిష్టానం కర్నూలు పార్లమెంట్ టికెట్‌ను కేటాయిస్తే కేఈ కుటుంబంతో కలిసి ప్రచారంలో పాల్గొంటారా అని పాత్రికేయులు అడిగిన ప్రశ్నకు, కోట్ల, కేఈ కుటుంబాల కలయిక కొత్తేమీ కాదని, కాంగ్రెస్‌లో ఉన్నప్పుడు గతంలో కోట్ల విజయభాస్కర్‌రెడ్డి, కేఈ క్రిష్ణమూర్తిలు కలిసి ప్రచారంలో పాల్గొన్న విషయాన్ని అయన గుర్తుచేశారు. ఇక 2019 ఎన్నికల్లో కేఈ కుటుంబంతో కలిసి కోట్ల కుటుంబం ఎన్నికల ప్రచారంలో పాల్గొంటుందని, జిల్లాలో తెదేపా జెండా ఎగురవేస్తామన్నారు.

---

## 'నిధుల లెక్క చెప్పలేని బీజేపీ నేతలు'

**అమరావతి, ఆంధ్రప్రభ** : విభజన చట్టంలో పొందుపరచిన హామీలకు అనుగుణంగా ఆంధ్ర ప్రదేశ్‌కు ఎన్డీయే ప్రభుత్వం వేల కోట్ల నిధులందించిందని పదేపదే ప్రకటనలు గుప్పిస్తున్న రాష్ట్ర బీజేపీ నేతలు గత నాలుగు సంవత్సరాలుగా కేంద్ర ఖజానా నుంచి ఎంత మోతాదులో ఆర్థిక సాయం అందించారో చెప్పలేకపోతు న్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. ప్రత్యేక హోదా, విభజన హామీల అమ లుపై ఉండవల్లి అరుణకుమార్ ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న ఇతర పార్టీల నేతలంద రూ రాష్ట్రానికి కేంద్రం నుండి రావాల్సిన నిధుల వివరాలపై స్పష్టతనివ్వగా, బీజేపీ పక్షాన పాల్గొన్న విశ్రాంత ఐఏఎస్ అధి కారి ఐ.వై.ఆర్.కృష్ణారావు మాత్రం అన్నీ చేశామంటూ వ్యాఖ్యానించి మిన్నకుండి పోయార న్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ కూడా ఏం మాట్లాడుతున్నారో ఆయనకే అర్థం కావడంలేదని. ఎన్డీయే ప్రభుత్వం నుండి గత నాలుగేళ్ళల్లో రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని గుర్తుంచు కోవడం మంచిద న్నారు. ముఖ్య మంత్రి ఏర్పాటుచేసిన అఖిల పక్ష సమావేశంలో తాను పాల్గొన కపోవడని తీసుకున్న నిర్ణ యం సమంజసమైందేనని, అయితే ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు పై కేంద్రంపై ఒత్తిడి పెంచడానికి ప్రధాని మోడీని కలవడానికి ఆహ్వానిస్తే తమ పార్టీ అందుకు సిద్ధంగా ఉందని రామకృష్ణ అన్నారు.

---

## దుర్గమ్మ సేవలో 'మిస్టర్ మజ్ను' చిత్ర యూనిట్



**అమరావతి, ఆంధ్రప్రభ** : బెజవాడ ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన కనకదుర్గమ్మ ఆలయాన్ని బుధవారం 'మిస్టర్ మజ్ను' చిత్రం యూనిట్ సభ్యులు సందర్శించారు. వారికి ఆలయ ఈవో కోటేశ్వరమ్మ, పాలకమండలి చైర్మన్ గౌరంగబాబు స్వాగతం పలికి, పూజలకు సహకరించారు. చిత్రం హీరో అక్కినేని అఖిల్, హీరోయిన్ నిధి అగర్వాల్, చిత్ర నిర్మాత బి.ఎన్.వి.ప్రసాద్ తదితరులు అమ్మవారి సేవలో తరించారు. వేదపండితులు ఆశీర్వచనాలు అందించగా, పాలకమండలి చైర్మన్ గౌరంగబాబు వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

### దేవాదాయశాఖ కమిషనర్ పద్మ పూజలు

కాగా దేవాదాయ శాఖ కమిషనర్ ముద్వ పద్మ, కుటుంబ సభ్యులు కూడా అమ్మవారిని దర్శించుకున్నారు. పద్మతో పాటు అమె కుమార్తె, మనవడు ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈవో కోటేశ్వమ్మ పద్మకు అమ్మవారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలను అందించారు.

---

## గణపేశ్వరంలో కాకతీయుల శాసనం



**అమరావతి, ఆంధ్రప్రభ** : వారసత్వ సంపదను పరిరక్షించడంతో పాటు దానిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత సమాజంతోపాటు ప్రభుత్వంపై కూడా ఉందని ప్రముఖ చరిత్ర పరిశోధకులు ఈమని శివనాగిరెడ్డి అన్నారు. బుధవారం ఆయ న ఆంధ్రా ఆర్ట్స్ అకాడమీ కార్యదర్శి గోళ్ళ నారాయణరావు, ఇంజ నీర్ జీ.మనోజ్‌తో కలసి కృష్ణా జిల్లా అవనిగడ్డ మండలం గణపేశ్వరం గ్రామం లో ఉన్న జాయప సేనాని శాసనాన్ని పరిశీలించారు. ఈ గ్రామం లోని దుర్గాంబ దేవాలయ మహామండపం ప్రవేశ ద్వారం వద్ద నిలువెత్తు సంస్కృత, తెలు గు భాషల్లో ఉన్న శాసన స్థంభం భూమిలోకి కూరుకుపోవడం వల్ల తెలుగు శాసన అక్షరాలు కనిపించడంలేదని శివనాగిరెడ్డి అన్నారు. కాకతీయ సా మ్రాజ్యం లో గణపతి దేవ చక్రవర్తి గజ సైన్యాధ్యక్షుడు, నృత్త రత్నావళి రచయిత అయిన దివి సీమ ముద్దు బిడ్డ జాయప సేనాని గుణగణాలు, ఆయన దానం చేసిన భూముల వివరాలు ఈ శాసనం కుంగి పోయిన కారణంగా కనిపించకుండా పోయాయన్నారు. 13వ శతాబ్దానికి చెందిన ఈశాసన స్థంభాన్ని నిలబెట్టి శాసన పాఠాన్ని తెలుగులో సందర్శకుల కోసం ప్రదర్శించాలని, సంబంధిత ప్రభుత్వ శాఖలు ఈ విషయంలో చొరవ చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

---

## బాలికపై అత్యాచారం

- రెంటచింతల మండలం తుమ్మకోటలో ఘటన
- పోలీసుల అదుపులో నిందితుడు
- న్యాయం చేయాలంటూ బంధువుల రాస్తారోకో
- గుంటూరు జీజీహెచ్‌లో బాధితురాలికి చికిత్స
- బాధితురాలిని పరామర్శించిన మహిళా కమిషన్ చైర్‌పర్సన్, నాయకులు






నిందితుడు

**గుంటూరు బ్యూరో, ప్రభన్యూస్** : గుంటూరు జిల్లాలోని రెంటచింతల మండలంలోని తుమ్మకోటలో ఓ కామాంధుడి కామోద్రేకానికి బాలిక అత్యాచారానికి గురైన సంఘటన బుధవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఏడేళ్ల బాలికపై అదే గ్రామానికి చెందిన లారీడ్రైవర్ మిరియాల జయరావు అత్యాచారానికి పాల్పడ్డాడు. మంగళవారం రాత్రి సుమారు 8 గంటల సమయంలో బాలిక బహిర్భూమికి వెళ్లింది. మద్యం మత్తులో ఉన్న జయరాజు బాలికను సమీపంలోని రైస్‌మిల్లు సమీపంలోని గడ్డివాము వెనక్కు తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. భయాందోళనకు గురైన బాలిక కేకలు వేయడంతో స్థానికులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకునేసరికి నిందితుడు పరారయ్యాడు. బాలిక పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్య సేవల నిమిత్తం తొలుత గురజాల ఆస్పత్రికి తరలించి అనంతరం గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సంఘటన సమాచారం తెలుసుకున్న బంధువులు కోపోద్రేకులై నిందితుడిని వెంటనే అదుపులోకి తీసుకొని కఠినంగా శిక్షించి తమకు న్యాయం చేయాలంటూ పాల్వాయి జంక్షన్ వద్ద ఆందోళన నిర్వహించారు. సుమారు రెండు గంటలపాటు రాస్తారోకో నిర్వహి ంచడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పోలీసులు గ్రామానికి చేరుకుని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా భద్రతా చర్యలు చేపట్టారు. నిందితుడిని అరెస్ట్ చేయాలని తల్లిదండ్రులు, బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. రెంటచింతల పోలీసులు సంఘటనపై దర్యాప్తు చేస్తున్నారు. గుంటూరులో చికిత్స పొందుతున్న బాధిత బాలికను టీడీపీ, వైసీపీ నాయకులు, మహిళా సంఘాలు, బీసీ సంఘాల నాయకులు పరామర్శించారు. నిందితుడిపై కఠినచర్యలు తీసుకుని బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

### నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

తుమ్మకోటలో బాలికపై లైంగిక దాడిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆరా తీశారు. బాధితురాలికి చంద్రబాబునాయుడు రూ.5 లక్షల నష్టపరిహారాన్ని ప్రకటించారు. అన్ని విధాలుగా కుటుంబ సభ్యులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. నిందితునిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్ష పడేలా చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు. సంఘటనపై మంత్రులు స్పందించకపోవడంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సీరియస్ అయినట్టు తెలిసింది. బాపట్ల ఇన్‌చార్జ్, మహిళా స్త్రీ శిశు సంక్షేమశాఖా మంత్రి పరిటాల సునీత, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ షేక్ జానీమూన్, వైసీపీ నాయకులు తూర్పు ఎమ్మెల్యే ముస్తఫా, లేళ్ల అప్పిరెడ్డి,నగర అధ్యక్షుడు పాదర్తి రమేష్‌గాంధీ, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలిని పరామర్శించి, బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని చెప్పారు. సంఘటనపై నన్నపనేని స్పందిస్తూ బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి బాధిత కుటుంబానికి ఇల్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. గుంటూరు రూరల్ ఎంపీపీ బాధితురాలికి తక్షణ సహాయం కింద రూ.5000 అందజేశారు.

---

## బీసీ డిక్లరేషన్‌కు జగన్ రెడీ!

- 17న ఏలూరులో బీసీ గర్జన



**అమరావతి, ఆంధ్రప్రభ** : ఫిబ్రవరి 17న ఏలూరులో బీసీ గర్జన నిర్వహించాలని వైకాపా నిర్ణయించింది. ఈ గర్జనలో వైయస్ జగన్ బీసీ డిక్లరేషన్ ప్రకటించనున్నారు. బుధవారం విజయవాడలోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో కృష్ణా, గుంటూరు, ప్రకాశం, ఉభయ గోదావరి జిల్లాల కో ఆర్డినేటర్లతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ ముఖ్యనేతలు బీసీ అధ్యయన కమిటీ సూచనల గురించి కో ఆర్డినేటర్లతో చర్చించారు. ఫిబ్రవరి 17న జరగనున్న బీసీ గర్జన సభను విజయవంతం చేసేందుకు కావల్సిన ఏర్పాట్లపై చర్చించారు. ముఖ్యంగా రాష్ట్రంలో బీసీలు పడుతున్న ఇబ్బందులు, వాటిని అధిగమించేందుకు పార్టీ అధికారంలోకి వస్తే ఏమి చేయదలిచాము అనే అంశాలపై అధ్యయన కమిటీ రూపొందించిన నివేదికపై చర్చించారు. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న చంద్రబాబు బీసీలను అడుగడుగునా అవమానపర్చడమేకాకుండా వారికి రాజ్యాంగబద్ధంగా రావాల్సిన హక్కులను కూడా కాలరాస్తున్నారని కమిటీ నిర్ణయించింది. మత్స్యకారులను, నాయీబ్రాహ్మణులను ముఖ్యమంత్రి అవమానించి తన తీరుపై కమిటీ తీవ్ర అభ్యంతరం ప్రకటించింది. తెలుగుదేశం పార్టీ బీసీల ఓట్లతోనే అధికారంలోకి వచ్చి వారిని అణగదొక్కుతున్న వైనాన్ని ఎండగట్టేందుకు నిర్ణయించారు. జయహో బీసీ అంటూ బీసీలను మోసం చేసిన విధానాన్ని వారికి ప్రస్ఫుటంగా వివరించేందుకు కార్యాచరణ రూపొందించారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ, ఐదేళ్ల పాలనలో బీసీలకు చంద్రబాబు నాయుడు చేసిందేమీ లేదని విమర్శించారు. చంద్రబాబు ప్రభుత్వంలో ఏ వర్గానికీ న్యాయం జరగలేదని చెప్పారు. రాష్ట్రంలో బీసీల జీవితాల దుర్భర పరిస్థితిలో ఉన్నాయన్నారు. బీసీలకు న్యాయం చేయాలని పార్టీ అధినేత వైయస్ జగన్ ఆదేశాల మేరకు ఏడాదిన్నర క్రితమే బీసీ అధ్యయన కమిటీ ఏర్పాటు చేశామని తెలిపారు. బీసీల పరిస్థితిపై కమిటీ అధ్యయనం ఏసిందన్నారు. రాష్ట్రంలో అన్ని బీసీ కుల సంఘాలతో సమావేశమై నివేదిక రూపొందించిదని తెలిపారు. బీసీ సెల్ అధ్యక్షుడు జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ, ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో జయహో బీసీ అంటూ మరోసారి మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. చంద్రబాబు పాలనలో బీసీల జీవితాలు దుర్భర పరిస్థితికి వచ్చాయన్నారు. ఐదేళ్ల కాలంలో బీసీలకు చంద్రబాబు చేసిందేమీ లేదన్నారు. అందుకే బీసీలెవరూ బాబును నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నేతలు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, బొత్ససత్యానారాయణ, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సామినేని ఉదయ భాను ఐదు జిల్లాల పార్టీలీ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# ఇన్వెస్టర్లంతా నా స్నేహితులే..

## పాలసీ ప్రకారమే భూముల కేటాయింపు

- చౌకగా భూములివ్వకపోతే కంపెనీలు వస్తాయా? • మీరూ తీసుకురండి, భూములిస్తాను • స్నేహితులకు కారుచౌకగా భూములిచ్చారన్న విమర్శలపై ధీటుగా స్పందించిన మంత్రి నారా లోకేష్ • కేంద్ర మంత్రి, అధికారులతో భేటీ



**న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులతో ముందుకొచ్చి పరిశ్రమలు నెలకొల్పేవారంతా తనస్నేహితులే అంటూ మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. ఒక్క రోజు ఢిల్లీలో పర్యటనలో భాగంగా కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్‌తో భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రతిపక్షాల విమర్శలకు బదులిచ్చారు. తన స్నేహితులకు కారుచౌకగా భూములు కట్టబెడుతున్నారంటూ వచ్చిన విమర్శల నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వేల మందికి ఉపాధి కల్పిస్తూ కంపెనీలను, పరిశ్రమలను నెలకొల్పేవారికి తక్కువ ధరకు భూములిస్తే తప్పేంటి అని ప్రశ్నించారు. ఎకరం రూ. 5 కోట్లకు అమ్మితే ఎవరైనా పెట్టుబడులు పెడతారా అంటూ ఎదురు ప్రశ్నించారు? "మీరూ ఓ పది కంపెనీలు తీసుకురండి, అదే ధరకు భూములిప్పిస్తాను" అంటూ విమర్శించినవారిని ఉద్దేశించి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. తక్కువ ధరకు ఇచ్చినందుకే కియా మోటార్స్ వచ్చిందని, గతంలో హైదరాబాద్ నగరంలో హైటెక్ సిటీ నిర్మించినప్పుడు ఆ ఒక్క భవనంతో ఏమొస్తుందని చాలా ప్రశ్నించారని గుర్తుచేశారు. కానీ ఆ భవనంతో మొదలైన ప్రస్థానం ఇప్పుడు దాదాపు 7 లక్షల మందికి ఉపాధి కల్పిస్తోందని వివరించారు. రాష్ట్రాభివృద్ధి కోసం పారిశ్రామికవేత్తలతో స్నేహం చేస్తున్నామని, వారి పెట్టుబడులతో ఉపాధి సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఏ పరిశ్రమకైనా భూముల కేటాయింపు పూర్తి పారదర్శకంగా, పాలసీ ప్రకారం జరుగుతోందని వివరించారు.

మరోవైపు వైకాపా పథకాలను తెలుగుదేశం పార్టీ కాపీ కొడుతోందన్న విమర్శలపైనా నారా లోకేష్ స్పందించారు. తాము ఎవరి పథకాలనూ కాపీ కొట్టాల్సిన అవసరం లేదని, తమ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 40 ఏళ్ల అనుభవంలో ఎన్నో పథకాలు తీసుకొచ్చారని వ్యాఖ్యానించారు. సర్వేల గురించి విలేకరులు అడిగిన ప్రశ్నపై స్పందిస్తూ.. సర్వేలను తాము నమ్మమని, 2014లో కూడా అన్ని సర్వేలు తెలుగుదేశం పార్టీ ఓడిపోతుందని చెప్పాయని గుర్తుచేశారు. ఇప్పుడు కూడా వైకాపాకి ఎక్కువ ఎంపీ స్థానాలు వస్తాయంటూ వస్తున్న సర్వేలు పూర్తిగా తారుమారవుతాయని లోకేష్ పేర్కొన్నారు. తాము అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత చేరువ చేశాయని వెల్లడించారు. పెన్షన్లు పెంచినా యువనేస్తం ఇచ్చినా ప్రతిపక్షం గోల చేస్తోందన్నారు. కేంద్ర మంత్రులే రాష్ట్ర పనితీరును మెచ్చుకుంటున్నారని, అనేక అవార్డులు కూడా ఇచ్చారని, కానీ రాష్ట్రానికి చెందిన బీజేపీ నేతలకు మాత్రం రాష్ట్రాభివృద్ధి కనిపించడం లేదని ఎద్దేవా చేశారు.

## ఉపాధి హామీ బకాయిలు విడుదల చేయండి

- కేంద్ర మంత్రిని కోరిన మంత్రి నారా లోకేష్



గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి రాష్ట్రానికి విడుదల చేయాల్సిన నిధుల విషయంలో జరుగుతున్న జాప్యంపై కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్‌తో చర్చించానని తెలిపారు. బుధవారం సాయంత్రం గం. 6.45 ని.ల సమయంలో కేంద్ర మంత్రితో భేటీ అయిన నారా లోకేష్, సుమారు అర గంటపాటు మంతనాలు జరిపారు. అనంతరం కృషిభవన్‌లోనే మీడియాతో మాట్లాడుతూ.. డ్రోన్ల ద్వారా పనుల పర్యవేక్షణకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చొరవను కేంద్ర మంత్రి అభినందించారని తెలిపారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా రాష్ట్రానికి ఇవ్వాల్సిన వేతనాలు, మెటీరియల్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరినట్టు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 346 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించిందని, ఆయా మండలాల్లో ఉపాధి హామీ కూలీలను ఆదుకోడానికి కేంద్రం సహకరించాలని కోరారు. కరువు మండలాల్లో వలసలు అరికట్టేందుకు 150 రోజుల పనిదినాలు, ఎక్కువ మందికి పని కల్పిచడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. వేతనాల రూపంలో కేంద్ర ప్రభుత్వం నుంచి రూ. 500 కోట్లు బకాయి నిధులు విడుదల చేయాల్సి ఉందని తెలిపారు. మార్చితో ముగిసే ఉపాధి హామీ పథకంలో మెటీరియల్ కాంపోనెంట్ కింద రూ. 1,175 కోట్లు విడుదల చేయాల్సి ఉందని వివరించారు. బకాయిలు సకాలంలో విడుదల చేయకపోవడం వల్ల గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకం కలుగుతోందని తెలిపారు. గతంలో కేంద్ర ప్రభుత్వ అనుమతితో రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు, మెటీరియల్ రూపంలో చెల్లించిన రూ. 2,138 కోట్లు ఇంకా రావాల్సి ఉందని తెలిపారు. అలాగే తాజాగా జరిగిన పనులకు రూ. 700 కోట్లు వేతనాల రూపంలో చెల్లించేందుకు అనుమతివ్వాలని కోరినట్టు నారా లోకేష్ తెలిపారు. తమ విజ్ఞప్తులపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని వెల్లడించారు. డ్రోన్ల సహాయంతో సోషల్ ఆడిట్ నిర్వహించే పైలట్ ప్రాజెక్టు వివరాలు త్వరగా కేంద్రానికి పంపాలని, తద్వారా దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో అమలు చేస్తామని కేంద్రమంత్రి తమతో చెప్పినట్టు నారా లోకేష్ అన్నారు. మార్చిలోపు రూ. 350 కోట్లు విడుదల చేసేందుకు కేంద్ర మంత్రి అంగీకరించారని తెలిపారు.



## నుమాయిష్ బుగ్గి

### నాంపల్లి ఎగ్జిబిషన్‌లో అగ్ని ప్రమాదం భారీగా ఆస్తి నష్టం

- ప్రాణనష్టం లేదు... కోట్ల రూపాయల్లో ఆస్తి నష్టం

**హైదరాబాద్, ఆంధ్రప్రభ :** దేశవ్యాప్తంగా పేరు ప్రతిష్టలున్న నాంపల్లి ఎగ్జిబిషన్ (నుమాయిష్) గ్రౌండ్స్‌లో బుధవారం రాత్రి భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఒక్కసారిగా మంటలు ఎగిసిపడటంతో సందర్శకులంతా బయటకు పరుగులు దీశారు. ప్రమాదం జరిగినప్పుడు దాదాపు 20 వేల మంది సందర్శకులు గ్రౌండ్స్‌లో ఉండగా వారంతా ఒక్కసారిగా బయటకు వచ్చేందుకు ప్రయత్నించడంతో స్వల్ప తొక్కిసలాట జరిగింది. భారీఎత్తున ఎగసిన అగ్నికీలల్లో స్టాల్స్ అన్నీ దగ్ధమై బూడిదికుప్పలుగా మారిపోయాయి. కోట్లలో ఆస్తినష్టం సంభవించగా అదృష్టవశాత్తు ప్రాణ నష్టం సంభవించలేదు. ఎగ్జిబిషన్‌లోని ఆంధ్రాబ్యాంక్ స్టాల్‌లో షార్ట్ సర్క్యూట్‌తో మొదలైన మంటలు క్షణాల్లో చుట్టుపక్కల షాపులకు వ్యాపించాయి. అగ్నిప్రమాద వార్త తెలిసిన వెంటనే నాలుగు ఫైరింజన్లు ఘటనా స్థలికి చేరుకుని మంటలను ఆర్పే పనిలో పడ్డాయి. కొద్దిసేపటి తరువాత మరో ఆరు ఫైరింజన్లు అక్కడకు చేరుకుని పనిలోపడ్డాయి. ఈలోగా దాదాపు అన్ని స్టాల్స్ ఆహుతయ్యాయి. ప్రమాద వార్త తెలుసుకున్న జీహెచ్‌ఎంసీ డిజార్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు వచ్చారు. గ్రౌండ్‌లో ఉన్నవారిని బయటకు పంపేందుకు అధికారులు కృషి చేశారు. వీలైనన్ని ప్రవేశ ద్వారాల కల్పన ద్వారా వారిని బయటకు పంపేశారు. పక్కపక్కనే షాపులుండటం, గడ్డి కూడా ఉండటంతో మంటలు ఉవ్వెతున ఎగిసిపడ్డాయి. ప్రమాదం సంభవించి ఒకవైపు భారీస్థాయిలో మంటలు ఎగిసిపడుతున్న తరుణంలోనే సందర్శకులను బయటకు సురక్షితంగా వెళ్లడంతో పెను ప్రమాదమే తప్పినట్లయింది. ఆ తరువాత కొద్దిసేపటికే ఎగ్జిబిషన్ గ్రౌండ్ మొత్తం పూర్తిగా అగ్నికి ఆహుతైంది. ఘటనాస్థలానికి హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ అంజనీకుమార్ చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఎంతలా మంటలను అదుపులోకి తెద్దా మనుకున్నా మంటలు విస్తరిస్తున్న క్రమంలో వాటిని అదుపులోకి తేవడం అగ్ని మాపక సిబ్బందికి సాధ్యపడటం లేదు. తొలుత నాలుగు ఫైరింజన్లు మాత్రమే మంటలను ఆర్పేందుకు ఘటనాస్థలికి చేరుకోగా.. అనంతర కాలంలో మరో ఆరు ఫైరింజన్లు వచ్చాయి. ఈ లోపు మంటలు చుట్టుపక్కల షాపులకు విస్తరించి అవి కూడా పూర్తిగా కాలి బూడిదయ్యాయి. మొత్తంగా మంటలు వ్యాపిస్తున్న క్రమంలో అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పుతున్నా మళ్లీ ఎగిసిపడుతుండటంతో అగ్నిమాపకసిబ్బంది పూర్తిగా శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు. కాగా, పూర్తిస్థాయిలో మంటలను అదుపు చేసే దిశగా అగ్నిమాపక సిబ్బంది కృషి చేస్తున్నారు. కాగా, నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకోవడం ఇదే తొలిసారి అని చెబుతున్నారు. ఈ స్థాయిలో అగ్ని ప్రమాదం సంభవించడం ఇదే ప్రథమమని అక్కడి స్థానికులు సైతం చెబుతున్నారు.

## ఇకపై ఫార్మాలిన్ ఫ్రీ సర్టిఫికెట్ తప్పనిసరి

- చేపల ప్యాకేజింగ్‌లో కట్టుదిట్టమైన ప్రమాణాలు
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్ర పునేఠ

**అమరావతి, ఆంధ్రప్రభ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి బీహార్, కోల్‌కత్తాతో పాటు మేఘాలయ తదితర ఈశాన్య రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్న మత్స్య ఉత్పత్తుల్లో ప్యాకింగ్‌లో 'ఫార్మాలిన్-ఫ్రీ' సర్టిఫికేషన్ జారీ చేసిన తరువాతనే సరఫరలా అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి అనిల్‌చంద్ర పునేఠ ఆదేశాలు జారీ చేశారు. ఏపీ నుండి బీహార్ తదితర ప్రాంతాలకు చేపల సరఫరాకు సంబంధించిన అంశంపై సీఎస్ అమరావతి సచివాలయంలో మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్‌తో పాటు మత్స్యశాఖ ఉన్నతాధికారులు, చేపల ఉత్పత్తి, ఎగుమతిదారులతో కలిసి ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఇటీవల వివిధ రాష్ట్రాలకు చెందిన మత్స్యశాఖ అధికారులు రాష్ట్రం నుండి ఎగుమతి అయ్యే చేపలు, రొయ్యలల్లో 'ఫార్మాలిన్' అధికశాతం ఉన్నట్లు గుర్తించి, వాటిని ఎగుమతులు, దిగుమతులను నిషేధించిన నేపథ్యంలో సీఎస్ పునేఠ ఈసమావేశాన్ని నిర్వహించారు. ఏపీలో మత్స్య ఎగుమతుల సమయంలో ప్యాకింగ్‌లో ఫార్మాలిన్ వాడుతున్నారని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో క్వాలిటీ చెక్‌కు సాంకేతిక బృందాలను పంపాల్సిందిగా బీహార్, అస్సాం, నాగాలాండ్, మణిపూర్ రాష్ట్రాల ప్రభుత్వప్రధాన కార్యదర్శులకు లేఖలు రాయగా, వారిలో బీహార్‌నుండి అధికారుల బృందం రాష్ట్రంలో పర్యటించిందని సీఎస్ తెలిపారు. బీహార్ ప్రభుత్వం గతంలో ఏపీ మత్స్య ఉత్పత్తుల సరఫరాను నిషేధించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. బీహార్ ప్రతినిధుల బృందం రాష్ట్రంలో పర్యటించిన అనంతరం క్షేత్రపరిశీలనలో ఎక్కడా ఫార్మాలిన్ వంటి రసాయనాలు వినియోగించడం లేదని నిర్ధారించుకున్నాక ఆ నిషేధాన్ని ఎత్తివేస్తున్నట్లు ఆరాష్ట్రప్రభుత్వం ప్రకటించడం అభినందనీయమన్నారు. చేపల ప్యాకేజింగ్‌లో కల్తీకి ఆస్కారం లేకుండా ఆరోగ్య భద్రతా ప్రమాణాలను పాటించేందుకు ప్రభుత్వం పరంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

## తడిసిన ధాన్యం కొనండి

### కేంద్ర మంత్రులు, అధికారులతో... రాష్ట్ర మంత్రుల మంతనాలు

- కరవు, తుఫాను సహాయం, పాడైన ధాన్యం కొనుగోలుపై చర్చలు



**న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఓవైపు కరవు, మరోవైపు తుఫాను కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ మంత్రి పత్తిపాటి పుల్లారావు కేంద్ర వ్యవసాయశాఖ సహాయ మంత్రి కృష్ణరాజ్‌ను కలిశారు. బుధవారం ఢిల్లీ చేరుకున్న ఈ ఇద్దరు మంత్రులు, పార్టీకి చెందిన పార్లమెంట్ సభ్యులు కే.రామ్మోహన్ నాయుడు, సీతారామ లక్ష్మి, మాగంటి వెంకటేశ్వర రావు (బాబు), గల్లా జయదేవ్, సీఎం రమేశ్, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి, రాజశేఖర్ తో కలిసి ఒక బృందంగా ఢిల్లీలోని కృషిభవన్‌కు వెళ్లారు. కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి రాధామోహన్ సింగ్‌ను కలవాలని తొలుత నిర్ణయించినా, ఆయన అందుబాటులో లేకపోవడంతో ఆ శాఖ సహాయ మంత్రిని కలిశారు. అనంతరం ఆహారం, పౌరసరఫరాల శాఖ కార్యదర్శి రవికాంత్ ను కలిసి మెమో రాండం అందజేశారు. వరుస వైపరీత్యాల కారణంగా రాష్ట్ర రైతులు ఏ విధంగా నష్టపోయారో ఆయనకు వివరించారు. అనంతరం అక్కడే ఉన్న మీడియాతో మాట్లా డిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నిబంధనలు సడలించి తడిచిన ధాన్యాన్ని కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరినట్టు వెల్లడించారు. ఫుడ్ కార్పొ రేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్.సీ.ఐ) ద్వారా ఈ ధాన్యాన్ని సేకరించి రైతులను ఆదుకో వాలని విజ్ఞప్తి చేశారు. పెథాయ్ తుఫాను కారణంగా ధాన్యం బాగా దెబ్బతిన్నదని తెలిపారు. పాత నిబంధనలు సడలించి ఈ ధాన్యాన్ని కొనుగోలు చేస్తే రైతులను ఆదు కున్నట్టవుతుందని తెలిపారు. దీంతో పాటు పంట బీమా క్లెయిముల పరిష్కారంలో జరుగుతున్న జాప్యం గురించి కూడా కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు.



## కోడికత్తి కేసు విచారణ 12కు వాయిదా

**అమరావతి, ఆంధ్రప్రభ :** వైసీపీ అధినేత జగన్మోహనరెడ్డిపై దాడి చేసులో జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ) విచారణపై రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను వచ్చే నెల 12వ తేదీకి హైకోర్టు వాయిదా వేసింది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జగన్‌పై దాడి కేసును ఎన్ఐఏ విచారించడంపై స్టే కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం పిటిషన్ దాఖలు చేయగా కౌంటర్ దాఖలుకు కేంద్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. హైకోర్టు ఆదేశాల మేరకు బుధవారం కేంద్రం కౌంటర్ దాఖలు చేసింది. కౌంటర్‌పై వాదనలు వినిపించేందుకు కొంత వ్యవధి కావాలంటూ రాష్ట్రప్రభుత్వం కోరడంతో విచారణను ఫిబ్రవరి 12కు వాయిదా వేస్తూ హైకోర్టు ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది.

### వెయ్యి కాళ్ల మండపంపై రోజా పిల్

తిరుమల తిరుపతి దేవస్థానంలో వెయ్యి కాళ్ల మండపం పునర్నిర్మాణంలో ఉల్లంఘనలు చోటు చేసుకుంటున్నాయంటూ నగరి ఎమ్మెల్యే ఆర్కే రోజా హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. స్థలం అందుబాటులో లేదని చెపుతూ వెయ్యి కాళ్ల మండపాన్ని వేరే చోటుకు మార్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు ఆమె తన పిటిషన్‌లో పేర్కొన్నారు. టీటీడీ చర్యల వలన భక్తుల మనోభావాలు దెబ్బతింటాయని ఆమె తెలిపారు. రోజా దాఖలు చేసిన పిటిషన్‌పై సమాధానం ఇచ్చేందుకు టీటీడీ, రాష్ట్ర ప్రభుత్వానికి వారం రోజుల వ్యవధి ఇస్తూ తదుపరి విచారణను ఫిబ్రవరి 6వ తేదీకి హైకోర్టు వాయిదా వేసింది.

## ఆయేషా కేసులో సిట్ విచారణ నిలిపివేత

- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**అమరావతి, ఆంధ్రప్రభ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన బీఫార్మసీ విద్యార్థిని ఆయేషా మీరా హత్య కేసులో సిట్ విచారణను నిలిపేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయేషా మీరా హత్య కేసును సీబీఐ విచారణ జరుపుతున్న నేపథ్యంలో సిట్ విచారణను నిలిపేయడంతో పాటు కేసును సీబీఐకి బదిలీ చేస్తూ హోంశాఖ ముఖ్య కార్యదర్శి ఎఆర్ అనురాధ ఉత్తర్వులు జారీ చేశారు. 2007 అక్టోబర్ 27న జరిగిన ఆయేషా మీరా హత్యపై విజయవాడ పోలీసు కమిషనరేట్ పరిధిలోని ఇబ్రహీంపట్నం పోలీసు స్టేషన్‌లో సెక్షన్ 302(హత్య), 376(అత్యాచారం) ఐపీసీ కింద కేసు నమోదైంది. పోలీసులు అరెస్టు చేసిన సత్యం బాబు విడుదల సమయంలో హైకోర్టు ఆదేశాల మేరకు కేసు పునర్విచారణకు రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) ఏర్పాటు చేసింది. విశాఖ రేంజ్ డీఐజీ శ్రీకాంత్ నేతృత్వంలో ముగ్గురు మహిళా పోలీసు అధికారులతో సిట్‌ను ఏర్పాటు చేశారు. ఇటీవల ఆయేషా మీరా హత్య కేసు దర్యాప్తు బాధ్యతలను హైకోర్టు సీబీఐకి అప్పగించిన విషయాన్ని పేర్కొంటూ విశాఖ డీఐజీ రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనరల్‌కు లేఖ రాశారు. దీనిపై సిట్ విచారణను నిలిపివేతకు ప్రభుత్వ ఆదేశాల కోసం డీజీపీ ఠాకూర్ లేఖ రాశారు. దీనిని పరిశీలించిన ప్రభుత్వం ఆయేషా మీరా హత్య కేసు దర్యాప్తు బాధ్యతలను సిట్ నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## బస్సు యాత్రలకు కాంగ్రెస్ రెడీ

- ఫిబ్రవరిలో అన్ని పార్లమెంట్ నియోజకవర్గాల్లో యాత్రలు • రాహుల్ లేదా ప్రియాంక హాజరయ్యే అవకాశం
- పూర్వవైభవం తీసుకొస్తాం: తులసిరెడ్డి



**అమరావతి, ఆంధ్రప్రభ :** రాష్ట్రంలో త్వరలో జరుగబోతున్న సార్వత్రిక ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సన్నద్ధమౌతోంది. ఈమేరకు ప్రధాన రాజకీయ పక్షాలకు ధీటుగా ప్రచారం హోరెత్తించేందుకు సమాయత్తమవుతోంది. అందులో భాగంగా ఫిబ్రవరి మొదటి లేదా రెండో వారంలో బస్ యాత్రను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ బస్ యాత్రకు ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ లేదా ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీలను ఆహ్వానించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నారు. గురువారం అమరావతిలోని విజయవాడలో 175 నియోజకవర్గాల కోఆర్డినేటర్లతో సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో బస్ యాత్రపై తుది నిర్ణయానికి వచ్చే అవకాశం ఉంది. ఎక్కడ పోగొట్టుకున్నామో అక్కడే వెతికే పనిని కాంగ్రెస్ అధిష్టానం చేపట్టిందనడానికి ఇదే నిదర్శనంగా నిలుస్తుంది. గురువారం జరిగే కీలక సమావేశంలో ఇంతకు ముందు కాంగ్రెస్ పార్టీ ఏపీ ఇన్‌ఛార్జి ఊమెన్‌చాందీ నేతృత్వంలో జరిగిన కోర్ కమిటీలో తీసుకున్న నిర్ణయాలపై అభ్యర్థులకు దిశానిర్దేశం చేయనున్నారు. తక్కువలో తక్కువగా కనీసం 50 వేల ఓట్లను ప్రభావితం చేయగలిగిన వారిని ఈసారి పోటీలో దింపేందుకు అధిష్టానం కసరత్తు చేసిన అంశంపై ముఖ్యంగా చర్చించనున్నారు. ఇదే తరుణంలో నియోకవర్గాలవారీగా పార్టీ పరిస్థితిపై ఆరా తీయనున్నారు. ఒకవైపు పార్టీ సీనియర్లు వలస బాట పడుతున్నప్పటికీ మొక్కవోని ఆత్మస్థైర్యంతో కాంగ్రెస్ పార్టీ ముందడుగు వేస్తోంది. ఇప్పటికే ఎన్నికల బరిలోకి కాంగ్రెస్ ఒంటరిగా దిగబోతోన్నట్లు ప్రకటించిన నేపథ్యంలో గురువారం జరగబోయే సమావేశం కీలకం కానుంది. ఇప్పటికే వైకాపా కూడా బస్సు యాత్రకు ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్న తరుణంలో కాంగ్రెస్ అంతే ధీటుగా ఎన్నికల బరి లోకి దిగేందుకు అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకుంటోంది. సీనియర్లు పార్టీలు మారుతున్నప్పటికీ దానికి వెరవకుండా ముందుకు నడిపించడంలో ఏపిసిసి అధ్యక్షుడు రఘువీరారెడ్డి టీమ్ తమ వంతు ప్రయత్నాలను చేసుకుంటూ ముందుకు సాగుతోంది. ఈ సందర్భంగా ఏపిసిసి ఉపాధ్యక్షుడు తులసిరెడ్డి ఆంధ్రప్రభతో మాట్లాడుతూ, ఫిబ్రవరిలో బస్‌యాత్రకు సన్నాహాలు చేస్తున్నమాట వాస్తవమేనని చెప్పారు.

ఏపి అంతటా సాగే ఈ బస్సు యాత్రను విజయవంతం చేసేందుకు ఏపీసీసీ ఛీఫ్ రఘువీరా నేతృత్వంలో అన్నిఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలంటే అది ఒకే ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని తెలిపారు. ఈ అంశాన్ని ప్రజలకు వివరించేం దుకు అనేక రకాలుగా వారి మధ్యకు వెళ్తామని వివరించారు. బస్ యాత్ర పేరిట రాహుల్, ప్రియాంకలను ఏపీకి తీసుకొచ్చి అధికారంలోకి వస్తే తాము ఏమి చేయబోతున్నామనే అంశంపై స్పష్టత ఇప్పిస్తామన్నారు. రైతు సంక్షేమం కోసం తాము కట్టుబడి ఉన్నామని చెప్పారు. ఈపరిస్థితుల్లో గురువారం 175 మంది అసెంబ్లీకో ఆర్డినేటర్లు, 25 మంది పార్లమెంటు కో ఆర్డినేటర్లతో కలిసి పటిష్టమైన కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో ప్రధాన పార్టీలకు ధీటుగా కాంగ్రెస్ నిలచి పూర్వ వైభవం సాధించి తీరుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



## కాంగ్రెస్ హయాంలోనే మహిళలకు రక్షణ

- రమణీకుమారి బాధ్యతల స్వీకార సభలో రఘువీరారెడ్డి

**అమరావతి, ఆంధ్రప్రభ :** మహిళలకు రక్షణ కల్పించేది కాంగ్రెస్ పార్టీయేనని, మహిళా పక్షపాత ప్రభుత్వం రావాలంటే మహిళలందరు కాంగ్రెస్‌కు ఓటేయాలని ఏపిసిసి అధ్యక్షుడు డాక్టర్ ఎన్ రఘువీరారెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పోటీ చేయాలన్న ఆసక్తి ఉన్న మహిళలకు 25 స్థానాలు కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కొత్త అధ్యక్షురాలిగా పేడాడ రమణీకుమారి బుధవారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆంధ్రరత్నభవన్‌లో ఏర్పాటు చేసిన సభలో రఘువీరారెడ్డి మాట్లాడుతు రాహుల్‌గాంధీ ప్రధాని కాగానే డ్వాక్రా సంఘాలకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ లభించేలా మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్ ముందుకు తీసుకు వస్తామన్నారు. ఈసందర్భంగా రమణీకుమారి మాట్లాడుతూ, త్వరలో రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి మహిళల్లో చైతన్యాన్ని తీసుకు వస్తానని, రాహుల్‌ను ప్రధాని చేసేందుకు తన వంతుగా శాయశక్తులా కృషి చేస్తానన్నారు. ఏఐసిసి కార్యదర్శులు మెయ్యప్పన్, క్రిస్టఫర్ తిలక్, మహిళా కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ, రాష్ట్ర మహిళా ఇన్‌చార్జి సుధ, జేడి శీలం, గంగాభవానీ తదితరులు కూడా సభలో ప్రసంగించారు.

## అభివృద్ధిని జీర్ణించులేకే అక్కసు

### ప్రభుత్వ చీఫ్ విప్ పల్లె



**అమరావతి, ఆంధ్రప్రభ :** ఆనాడు రాజధానిని ఇంద్రుడు కట్టి పాలించగా, ఈనాడు చంద్రుడు కట్టి పాలిస్తున్నాడని ప్రభుత్వ చీఫ్ విప్ పల్లె రఘునాధ్ రెడ్డి అన్నారు. బుధవారం గవర్నర్ ప్రసంగం అనంతరం మీడియా పాయింట్ మాట్లాడుతూ దేశంలో ఏరాష్ట్రంలో అమలు కాని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ఏపీలో అమలవుతున్నాయని, అభివృద్ధిని జీర్ణించుకోలేని వైసీపీ గవర్నర్ ప్రసంగంపై విషం కక్కుతోందని మండిపడ్డారు. దేశంలో వ్యవసాయ వృద్ధి 2.4శాతం ఉంటే రాష్ట్రంలో 11శాతం నమోదయిందని, పెన్షన్లు రెట్టింపు, రైతు రుణమాఫీ, డ్వాక్రా రుణమాఫీ, ఎన్టీఆర్ వైద్యసేవ, 24గంటల కరెంట్, బీసీ సంక్షేమానికి రూ.40వేల కోట్లు, ఎస్సీ సంక్షేమానికి రూ.40,254కోట్లు, ఎస్టీసంక్షేమానికి రూ.14,200 కోట్లు ఖర్చు చేయటం జరిగిందన్నారు.

### వైసీపీ ఎందుకు రావటంలేదు : ఎమ్మెల్యే గోరంట్ల, ఎమ్మెల్సీ బచ్చుల

చట్టసభలకు వైసీపీ ఎందుకు రావటంలేదని టీడీపీ ఎమ్మెల్యే గోరంట్ల బచ్చయ్య చౌదరి మండిపడ్డారు. అసెంబ్లీ వద్ద మీడియాతో మాట్లాడుతూ గవర్నర్ ప్రసంగం రాష్ట్ర ప్రగతికి నిదర్శనమన్నారు. బాబును నమ్మవద్దని చెప్పేవారికి ఇదొక గుణపాఠమని, పట్టిసీమ ద్వారే రైతులకు ఆదాయం సమకూరిందన్నారు. చిత్తశుద్ధిలేని వాని వారే అఖిలపక్షం మీద ఆరోపణలు చేస్తున్నారని, పోలవరం, పట్టిసీమ, రాజధానికి ఓడూ అడ్డుపడుతోందన్నారు.

### జగన్ వ్యాఖ్యలు నిజం కాదు : ఎమ్మెల్యే మృణాళిని

డ్వాక్రా మహిళలకు అప్పుకింద రూ.10వేల చెక్కులు ఇస్తున్నారని ప్రతిపక్షనేత జగన్ అనటాన్ని మాజీమంత్రి మృణాళిని ఖండించారు. 94లక్షల మంది మహిళలకు రూ.9400కోట్లు ఇవ్వనున్నారని గతంలో రూ.11 వేలకోట్లకుపైగా ఇచ్చారని, మొత్తం రూ.21వేలకోట్లు ఇస్తున్నామన్నారు. ప్రతి నెల మహిళలు రూ.5వేల నుండి రూ.10వేలు సంపాదించాలని ప్రభుత్వం ఆర్థిక చేయూతను ఇస్తోందన్నారు.

### రోడ్లవెంట తిరుగుతున్న వైకాపా

తెలుగు మహిళా అధ్యక్షురాలు పోతుల సునీత, ఎమ్మెల్యేలు సుగుణమ్మ, యామినీ బాల మాట్లాడుతూ, ప్రతిపక్షపార్టీ వైసీపీ అసెంబ్లీ, పార్లమెంట్ వెళ్లకుండా రోడ్ల మీద తిరుగుతున్నారని అన్నారు. మహిళలు, బీసీల గురించి ఆలోచించే పార్టీ ఒక్క తెలుగుదేశం పార్టీయేనని స్పష్టంచేశారు. తిరుపతి నగరం స్వచ్ఛతతో 6వస్థానం, నివాసయోగ్యంలో 4వ స్థానం, నేరరహిత నగరంలో 2వ స్థానం ఉందని ఎమ్మెల్యే సుగుణమ్మ పేర్కొన్నారు. తిరుపతి చుట్టూ ఎలక్రానిక్ పరికరాలు కంపెనీలు వస్తున్నాయని, సిలికాన్ సిటీగా తిరుపతి తీర్చిదిద్దారన్నారు. ప్రతిపక్షాల గవర్నర్ ప్రసంగమే సమాధానమని ఎమ్మెల్యే యామినీ బాల పేర్కొన్నారు.

# క్రీడాప్రభ

# ఈ సారి.. గెలుపు మాదే

"ఒక జట్టు లేదా ఆటగాడి ఆత్మ విశ్వాసాన్ని ప్రభావితం చేయడంలో గెలుపు లేదా ఓటమి కీలకం. ఓటమి పొందితే దిగజారడం సాధారణమే..వరుస ఓటమిల బారినపడ్డ ఆతిథ్య న్యూజిలాండ్ జట్టు ప్రస్తుతం ఇదే పరిస్థితిని ఎదుర్కొంటోంది. 2014-15 నుంచి చూస్తే.. సొంత గడ్డపై దక్షిణాఫ్రికాపై రెండు వన్డేలు ఓడిన తర్వాత మళ్లీ భారత్ చేతిలో వరుసగా మూడు వన్డేలు ఓడటం ఆ జట్టు ఆత్మ విశ్వాసాన్ని ఢీలాపడేలా చేసింది. సిరీస్‌ను ఇప్పటికే కోల్పోయిన న్యూజిలాండ్ సొంత గడ్డపై మునపటి పటిమను అందుకోవడానికి ప్రయత్నిస్తోంది. ఒకవైపు కోహ్లీకి విశ్రాంతి ఇవ్వడంతో రోహిత్ శర్మ నేతృత్వంలో జట్టు మరో విజయంకోసం ఉరకలు వేస్తోండగా, మరోవైపు మిగిలిన రెండు వన్డేల్లో గెలవడానికి ప్రయత్నిస్తామని కెప్టెన్ విలియమ్సన్ అంటున్న నేపథ్యంలో నేటి మ్యాచ్ పోటాపోటీగా సాగే అవకాశాలున్నాయి."

## రోహిత్ సేన ధీమా

- నేడు భారత్-న్యూజిలాండ్ నాలుగో వన్డే
- ఉ. 7.30 నుంచి ప్రారంభం

**హామిల్టన్:** వన్డేల్లో డబుల్ సెంచరీ చేయడంతో ప్రసిద్ధి పొందిన రోహిత్ శర్మ ఆధ్వర్యంలో భారత జట్టు న్యూజిలాండ్‌తో నేడు నాలుగో వన్డేకు సిద్ధమైంది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను భారత్ ఇప్పటికే 3-0తో సొంతం చేసుకుంది. చివరి రెండు వన్డేలకు కెప్టెన్ కోహ్లీకి విశ్రాంతినివ్వడంతో జట్టు పగ్గాలను రోహిత్ శర్మ చేపట్టాడు. కెప్టెన్‌గా రోహిత్‌కు మంచి రికార్డు ఉంది. మూడు సార్లు డబుల్ సెంచరీ చేసిన ఘనత పొందిన రోహిత్ న్యూజిలాండ్‌కు చుక్కలు చూపించడానికి సమాయత్తమ య్యాడు. సెడాన్ పార్క్ పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటుందని క్యురేటర్లు చెపుతుండటంతో రోహిత్ మరో భారీ ఇన్నింగ్స్ ఆడే అవకాశముంది. నేటి మ్యాచ్ గెలిస్తే భారత్ 4-0తో లీడ్‌ను పొంది.. 1967లో భారత జట్టు తొలిసారిగా న్యూజిలాండ్‌లో పర్యటించినప్పటినుంచి అన్ని ఫార్మాట్లలో ఇదే అది పెద్ద విజయంగా నమోదు అవుతుంది. ఆదివారం జరిగే ఐదో వన్డే కూడా గెలిస్తే అదో సరికొత్త రికార్డుగా మారుతుంది. తొడ కండరం గాయం కారణంగా మూడో వన్డేలో ఆడలేకపోయిన వికెట్ కీపర్ మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ నేటి వన్డేలో బరిలోకి దిగేది లేనిది గురువారం టాస్‌కు ముందు తేలనుంది. కోహ్లీ విశ్రాంతి పొందటంతో ధోనీ అతని స్థానంలో రావచ్చు. మరోవైపు యువ కిశోరం 19 ఏళ్ల శుభ్‌మన్ గిల్‌కు కూడా ఈసారి అవకాశం దక్కవచ్చు. భారత్ భవిష్యత్తు క్రికెట్ స్టార్ గిల్ అని పరిశీలకులు అభివర్ణిస్తున్న నేపథ్యంలో ప్రపంచ కప్ దృష్ట్యా అతనికి టీం మేనేజ్‌మెంట్ నాలుగో వన్డేలో అవకాశం కల్పించే అవకాశాలున్నాయి. ఇటీవల కోహ్లీ కూడా గిల్‌ను ప్రశంసిస్తూ.. తాను అతని వయసులోఉన్నప్పుడు నా ఆట గిల్ ఆడిన ఆటలో 10 శాతం కూడా లేదని ఆకాశానికెత్తేయడంతో గిల్‌కు ఈ వన్డేలో చోటు ఖాయమని చెప్పవచ్చు. ఒకవేళ గిల్ జట్టులోకి వస్తే.. అతన్ని నెంబర్ 4 బ్యాట్స్‌మన్‌గా బరిలోకి దిగవచ్చు. అంబటి రాయుడు ఆ స్థానంలో ఉన్నప్పటికి.. అతన్ని కిందికి జరిపే అవకాశముంది. ఒకవేళ గిల్, ధోనీ ఇద్దరు జట్టులోకి వస్తే.. దినేష్ కార్తీక్‌కు విశ్రాంతి ఇచ్చే అవకాశముంది.

### జట్లు

భారత్: రోహిత్ శర్మ(కెప్టెన్), శిఖర్ ధావన్, అంబటి రాయుడు, కేదార్ జాదవ్, ఎంఎస్ ధోనీ(వి.కీ), దినేష్ కార్తీక్, హార్దిక్ పాండ్యా, కుల్దీప్ యాదవ్, భువనేశ్వర్ కుమార్, మహ్మద్ షమీ, యజువేంద్ర చాహల్, శుభ్‌మన్ గిల్, ఖలీల్ అహ్మద్, మహ్మద్ సిరాజ్, రవీంద్ర జడేజా. **న్యూజిలాండ్:** కేన్ విలియమ్సన్(కెప్టెన్), టాడ్ ఆస్లే, ట్రెంట్ బోల్ట్, కోలిన్ డి గ్రాండొమ్మి, లాకి ఫెర్గుసన్, మార్టిన్ గుప్టిల్, మాట్ హెన్రీ, టామ్ లాథమ్(వి.కీ), కోలిన్ మన్రో, జిమ్మీ నీషమ్, హెన్రీ నికోలస్, మిచెల్ సాంట్నర్, టిమ్ సోథీ, రాస్ టేలర్



### కివీస్ బ్యాట్స్‌మెన్‌ను వణికిస్తున్న స్పిన్నర్లు

స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్, యజువేంద్ర చాహల్ బౌలింగ్ ఆడటంలో న్యూజిలాండ్ బ్యాట్స్‌మెన్ ఇబ్బంది పడుతున్నారు. కుల్దీప్ గత మూడు మ్యాచుల్లో 8 వికెట్లు పడగొట్టగా, చాహల్ 6 వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. మొత్తానికి స్పిన్ విభాగం ఈ సిరీస్‌లో ఇప్పటివరకు 14 వికెట్లు తీసింది. ఈ సిరీస్‌లో రెండు సార్లు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డులను గెలుచుకున్న పేసర్ మహ్మద్ షమీకి విశ్రాంతి లభించే అవకాశముంది. ఆస్ట్రేలియా పర్యటన నుంచి నిరంతరాయంగా ఆడుతున్న షమీ రానున్న ప్రపంచకప్ దృష్ట్యా విశ్రాంతి కల్పించాలని టీమ్ మేనేజ్‌మెంట్ యోచిస్తోంది. ఒకవేళ షమీని తప్పిస్తే...ఖలీల్ అహ్మద్ లేదా మహ్మద్ సిరాజ్ ఇద్దరిలో ఎవరో ఒకరిని ఎంపిక చేసే అవకాశ ముంది. స్పిన్నర్లను ఎదుర్కో వడంలో కివీస్ బ్యాట్స్‌మెన్‌లో రాస్ టేలర్ మినహా ఎవరూ ప్రతిభను చాటలేకపోయారు. కెప్టెన్ కేన్ విలియమ్సన్ తొలి వన్డే మినహా మిగతా రెండు వన్డేల్లో అతని స్కోరు 30 పరుగులను దాటలేదు. ప్రమాదకరమైన బ్యాట్స్‌మన్ గుప్టిల్ కొత్త బంతిని ఎదుర్కోవడంలో విఫలమవుతున్నాడు. టామ్ లాథమ్ లో నిలకడ లోపించడంతో జట్టు కష్టాలను ఎదుర్కొం టోంది. వికెట్లు తీయడం లో విఫలమ వుతున్న లెగ్ స్పిన్నర్ ఐష్ సోఢీ, మీడియం పేసర్ డోగ్ బ్రేస్‌వెల్ స్థానాల్లో లెగ్ స్పిన్నర్ ఆల్ రౌండర్ టాడ్ అస్లే, సీమ్ బౌలింగ్ ఆల్ రౌండర్ జిమ్మి నీషమ్‌లకు జట్టులో స్థానాలు లభించాయి. వన్డేల్లో ఆస్లే ఇప్పటివరకు కేవలం ఏడు వికెట్లు పడగొట్టాడు. ఆస్లే గతంలో ఒత్తిడి పరిస్థితులను చక్కగా అధిగమించిన నేపథ్యముంది. అతని రాకతో జట్టు బౌలింగ్ బలోపేతం అవుతుందని కివీ స్ టీం మేనేజ్‌మెంట్ విశ్వసిస్తోంది. కివీస్ బౌలింగ్ విభాగంలో ట్రెంట్ బోల్ట్‌కు సహచరుల నుంచి మద్దతు కరువైంది. లాకీ ఫెర్గుసన్ కూడా అంతంత మాత్రమే ప్రభావం చూపుతున్న నేప థ్యంలో న్యూజిలాండ్ పర్యాటక భారత్‌కు గట్టి సవాల్ విసురు తుందనేది సందేహమే.

## భారత ఆటగాళ్ల ఫీల్డింగ్ ప్రాక్టీస్

- టీమ్మేట్ యంత్రంతో క్యాచ్‌ల శిక్షణ
- బ్లైండ్‌ఫోల్డ్ టెక్నిక్ మాకు సులువే
- ఫీల్డింగ్ కోచ్ శ్రీధర్



**హామిల్టన్:** న్యూజిలాండ్‌తో నాలుగో వన్డేకు సిద్ధమవుతున్న భారత జట్టు ఫీల్డింగ్‌లో మెళుకువలను నేర్చుకోవడంలో నిమగ్నమైంది. బుధవారం స్థానిక మైదానంలో ఫీల్డింగ్ కోచ్ ఆర్ శ్రీధర్ ఆధ్వర్యంలో ఆటగాళ్లు ఫీల్డింగ్‌ను ప్రాక్టీస్ చేశారు. లెదర్‌తో తయారు చేసిన విభిన్న బరువున్న బంతులను అందుకుంటూ క్యాచ్‌లను ప్రాక్టీస్ చేశారు. స్టిములేషన్ యంత్రం విసిరిన బంతులను అందుకుంటూ స్లిప్స్‌లో క్యాచులను పట్టడంలో మెళుకువలను తెలుసుకు న్నారు. బ్లైండ్ ఫోల్డ్ టెక్నిక్ ఇంగ్లండ్‌తో ఎర్ర బంతులతో ఆడుతున్న సమయంలో ఉపయోగిస్తారు. ఆస్ట్రేలియా పర్యటనలో స్లిప్స్‌లో క్యాచ్‌లను ప్రాక్టీస్ చేసేందుకు స్టిములేషన్ యంత్రం టీమ్మేట్‌ను ప్రాక్టీస్‌లో ఉపయోగించారు.

### బ్లైండ్‌ఫోల్డ్ టెక్నిక్ అంటే..

ఒక తెర వెనుక నుంచి బంతులను విసిరేలా యంత్రాన్ని అమరుస్తారు. బంతులు ఏదిశలో వస్తాయో ఫీల్డర్లకు తెలియదు. ఈ ప్రాక్టీస్ అచ్చం మైదానంలో బ్యాట్స్‌మెన్ కొట్టే షాట్ల మాదిరిగా ఉంటుంది. ఫీల్డర్లు సదా అప్రమత్తతో ఉండి క్యాచులు పట్టే విధంగా తర్ఫీదు ఈ యంత్రంతో లభిస్తుంది. ఈ తరహా ఫీల్డింగ్ శిక్షణను ఇంగ్లండ్‌లో టెస్ట్ సిరీస్ పర్యటన పర్యంతం నిర్వహించాము అని కోచ్ శ్రీధర్ చెప్పాడు. ప్రస్తుతం న్యూజిలాండ్ పర్యటనలో వన్డే సిరీస్‌కోసం విభిన్న బరువులున్న బంతులతో ప్రాక్టీస్ చేస్తున్నాము. వాతావరణంలో గాలి, తేమ ఉన్న పరిస్థితుల్లో.. ఎత్తులో వచ్చే క్యాచ్‌లను ఒడిసి పట్టే విధంగా ప్రాక్టీస్ చేశాము అని తెలిపాడు. టీమ్మేట్ యంత్రం ప్రత్యేకమైనది. స్లిప్స్‌లో క్యాచ్‌లు పట్టడానికేకాక, బ్లైండ్‌ఫోల్డ్ టెక్నిక్‌ను కూడా దీని ద్వారా ప్రాక్టీస్‌చేయవచ్చు. ఆస్ట్రేలియా పర్యటనలో ఇదే రకంగా ప్రాక్టీస్ చేశాము. విరాట్ కోహ్లీ కొన్ని అద్భుతమైన క్యాచ్‌లను అందుకున్నాడు. అని కోచ్ శ్రీధర్ వెల్లడించాడు. బుధవారం శ్రీధర్ ప్రాక్టీస్ అనంతరం మీడియాతో ముచ్చటించాడు. స్కైయర్స్(ఎత్తులో వచ్చే బంతులు) ఎలా పట్టుకునేందుకు ఆటగాళ్లను ఎలా సమాయత్తం చేస్తున్నారన్న ప్రశ్నకు శ్రీధర్ బదులిస్తూ.. వేగంగా వీచే గాలులు బ్యాటింగ్, బౌలింగ్ వ్యూహాలను మార్పు చేస్తాయన్నాడు. గాలి కారణంగా బంతులు దిశ మారతాయని ఫలితంగా అటు బౌలర్లకే కాక, బ్యాట్స్‌మెన్‌కు ఇబ్బందులు ఏర్పడతాయన్నాడు. వేరు వేరు బరువులున్న బంతులతో ప్రాక్టీస్ చేస్తే.. ఇలాంటి పరిస్థితులను ఎదుర్కోవచ్చని తెలిపాడు. ఐపీఎల్ జట్లలోని ఆటగాళ్లు కూడా ఇలాంటి ప్రాక్టీసును చేయాలని కోరాడు. ఇటీవల జరిగిన వన్డేలో చాహల్ బౌలింగ్‌లో కేన్ విలియమ్సన్ ఇచ్చిన క్యాచ్‌ను హార్దిక్ పాండ్యా అందుకున్న తీరును శ్రీధర్ ప్రశంసించాడు. పాండ్యా మంచి ఉత్సాహంతో తిరిగి ఆటలోకి వచ్చాడన్నాడు. ఆట పట్ల అతనికున్న తపన ఏమాత్రం తగ్గలేదు. అతను మంచి ఫీల్డర్. చాలా కష్టమైన క్యాచ్‌ను అలవోకగా పట్టేశాడు. అది అతనికే సాధ్యం. అందువల్లే అతను మంచి అత్యుత్తమ ఫీల్డర్‌గా పేరుపొందాడు. పాండ్యా రాకతో జట్టులో సమతూకం ఏర్పడింది అని కోచ్ శ్రీధర్ తెలిపాడు.



టీమ్మేట్ యంత్రం

### రిజర్వు ఆటగాళ్లకు ప్రాక్టీస్ తప్పనిసరి

రానున్న ప్రపంచకప్ దృష్ట్యా రిజర్వు ఆటగాళ్లు కూడా ఫీల్డింగ్ ప్రాక్టీస్ చేయాలని భారత జట్టు ఫీల్డింగ్ కోచ్ ఆర్ శ్రీధర్ పేర్కొన్నాడు. ప్రపంచకప్‌కు ముందు భారత్ కొన్ని అంతర్జాతీయ వన్డేలు మాత్రమే ఆడనున్న నేపథ్యంలో రిజర్వు ఆటగాళ్లతో సహా ఆటగాళ్లందరూ ఫీల్డింగ్‌లో రాటుదేలాల్సి ఉందన్నాడు. ప్రస్తుత భారత జాతీయ జట్టు అన్ని విధాల రాణిస్తుండటం పట్ల శ్రీధర్ సంతృప్తి వ్యక్తం చేశాడు. గెలుపే అలవాటుగా సాగుతున్న భారత్ అలాగే ముందుకు సాగాలి. పట్టును సడలనివ్వకూడదు. ప్రపంచకప్‌కు ముందు భారత్ ఏడు వన్డేలు ఆడుతుంది. కీలకమైన 11మంది ఆటగాళ్లు మాత్రమే ఆడుతూ.. మిగతా రిజర్వు ఆటగాళ్లు దూరంగా ఉంటే.. జట్టుకు ప్రతికూలంగా మారుతుంది. రిజర్వు ఆటగాళ్లు అకస్మాత్తుగా ప్రపంచకప్‌లో ఆడాల్సి వస్తే.. రాణించలేకపోతారు. దీన్ని నివారించడానికి వారికి కూడా తగిన ప్రాక్టీస్‌ను కల్పించి ఆడించాల్సి ఉందని శ్రీధర్ పేర్కొన్నాడు. ప్రపంచకప్ జరిగే ఇంగ్లండ్‌లో పరిస్థితులను ఎదుర్కొనేందుకు న్యూజిలాండ్ పరిస్థితులు సరిపోతాయని అన్నాడు. ఇక్కడ మ్యాచులు ఆటగాళ్లకు మంచి ప్రాక్టీస్‌గా ఉంటాయన్నాడు. ప్రస్తుత జట్టులోని టాప్ ఆరుగురు ఆటగాళ్లు 2013 ఇంగ్లండ్‌లో జరిగిన చాంపియన్స్ ట్రోఫీలో పాల్గొన్నావారేనని తెలిపాడు. భారత్ బ్యాటింగ్‌లో అద్భుతమైన పటిమ కలది. ప్రస్తుతం బౌలింగ్‌లో అదే స్థాయిలో రాణిస్తోంది. భువనేశ్వర్ కుమార్, షమీ, కుల్దీప్, చాహల్, బుమ్రాలు జట్టు బౌలింగ్ వనరుల్లో ప్రధానంగా మారారని చెప్పాడు.



## భారత్ టీ20 సిరీస్‌కు న్యూజిలాండ్ జట్టు ప్రకటన



జట్టులో ఇద్దరు కొత్త ఆటగాళ్లు

**వెల్లింగ్టన్:** త్వరలో భారత్‌తో ప్రారంభం కానున్న టీ20 సిరీస్‌కోసం న్యూజిలాండ్ జట్టుకు ఇద్దరు కొత్త ఆటగాళ్లను సెలెక్టర్లు ఎంపిక చేశారు. ఆల్ రౌండర్ డెరిల్ మిచెల్, పేసర్ బ్లేయర్ టిక్‌నెర్ ఈ సిరీస్‌కు ఎంపికయ్యారు. కేన్ విలియమ్సన్ జట్టుకు సారథ్యం వహించనున్నాడు. ఇటీవల శ్రీలంకతో ఆడిన ఒకే ఒక్క టీ20కి విలియమ్సన్‌ను పక్కన బెట్టారు. గాయపడ్డ జిమ్మీ నీశమ్ స్థానంలో బ్రేస్‌వెల్‌ను జట్టులోకి తీసుకున్నాము. శ్రీలంకతో ఆడిన జట్టులో కూడా జిమ్మీ ఉన్నాడు. భారత్‌తో ఆడే జట్టులో తన స్థానాన్ని అతను నిలబెట్టుకున్నాడు అని బుధవారం న్యూజిలాండ్ క్రికెట్ ఒక ప్రకటన చేసింది. భారత జట్టుకు రోహిత్ శర్మ నేతృత్వం వహించనున్నాడు. నిరంతరమైన ఆటతో ఒత్తిడికి గురవుతున్న కోహ్లీకి విశ్రాంతి నివ్వడంతో టీ20 సిరీస్‌లో రోహిత్ జట్టుకు కెప్టెన్‌గా కొనసాగనున్నాడు. మిచెల్, టిక్‌నెర్‌లు దేశీయ క్రికెట్ టీ20 లీగ్ సూపర్ స్మాష్‌లో అద్భుతంగా రాణించారు. నార్తర్న్ నైట్స్ తరపున ఆడుతూ సెంట్రల్ స్టాగ్స్‌పై మిచెల్ 23 బంతుల్లో 61 పరుగులు చేశాడు. న్యూజిలాండ్ ఎ జట్టులో భాగంగా వన్డే క్రికెట్లో కూడా రాణించాడు. లాకి ఫెర్గుసన్ స్థానంలో జట్టులోకి వచ్చిన టిక్‌నెర్ చివరి 11మందిలో ఉండనున్నాడు. భారత్- న్యూజిలాండ్ మధ్య టీ 20 సిరీస్ ఫిబ్రవరి 6న ఆడే తొలి మ్యాచ్‌తో ప్రారంభం కానుంది. రెండో టీ20 ఫిబ్రవరి 8న ఆక్‌లాండ్‌లో మూడో టీ20 ఫిబ్రవరి 10న హామిల్టన్‌లో జరుగనుంది.

**న్యూజిలాండ్ జట్టు:** కేన్ విలియమ్సన్(కెప్టెన్), డోగ్ బ్రేస్‌వెల్, కోలిన్ డి గ్రాండొమ్మి, లాకీ ఫెర్గుసన్ (తొలి, చివరి మ్యాచ్‌కు), మార్టిన్ గుప్టిల్, స్కాట్ కుగ్గెలిజిన్, డెరిల్ మిచెల్, కోలిన్ మన్రో, మిచెల్ సాంట్నర్, టిమ్ సీఫెర్ట్ (వి.కీ), ఐష్ సోఢీ, టిమ్ సౌథీ, రాస్ టేలర్, బ్లేర్ టిక్‌నెర్ (చివరి మ్యాచ్‌కు)

## ఫ్రాన్స్‌తో హాకీ సిరీస్‌కు జూనియర్ క్రీడాకారిణుల జట్టు



**న్యూఢిల్లీ:** ఫ్రాన్స్‌తో నాలుగు మ్యాచుల హాకీ సిరీస్ ఆడనున్న జూనియర్ బాలికల జట్టును హాకీ ఇండియా ప్రకటించింది. జూనియర్ జట్టు ఫిబ్రవరి 8 నుంచి 13 వరకు ఈ సిరీస్ లక్నో, గోరక్‌పూర్‌లు వేదికగా ఈ మ్యాచులు ఆడనుంది. బుధవారం హాకీ ఇండియా 20 మంది క్రీడాకారిణులతో కూడిన జాబితాను మీడియాకు విడుదల చేసింది. తొలి మ్యాచ్ ఫిబ్రవరి 8న, రెండో మ్యాచ్ 9న లక్నోలోని మహ్మద్ షహీద్ సింథటిక్ హాకీ స్టేడియంలో జరుగనున్నాయి. 11న జరుగనున్న మూడో మ్యాచ్ గోరక్‌పూర్‌లోని వీర బహదూర్ సింగ్ స్పోర్ట్స్ కాలేజ్ మైదానంలో జరుగనుంది. నాలుగో మ్యాచ్ తిరిగి లక్నోలో 13న నిర్వహిస్తారు. భారత జట్టుకు సలీమా టెటె కెప్టెన్‌గా వ్యవహరించనుంది. ప్రస్తుత సీనియర్ జట్టుతో స్పెయిన్ పర్యటనలో ఉన్న యువ క్రీడాకారిణి లాల్‌రెమ్‌సియామి వైస్ కెప్టెన్‌గా త్వరలో జట్టుతో త్వరలో కలువనుంది. ఫ్రాన్స్‌తో ఆడే మ్యాచులు భారత జూనియర్ క్రీడాకారిణులకు ఫిట్‌నెస్‌ను అందించడమేకాక, విభిన్న మ్యాచ్ పరిస్థితుల్లో ఏవిధంగా ఆడాల్సి ఉంటుందన్న అనుభ వాన్ని కూడా వారికి నేర్పుతుంది. అంతేకాక, పెద్ద సవాళ్లను ఎదుర్కొనేందుకు క్రీడాకారిణుల్లో ఆత్మ విశ్వా సాన్ని పెంపొందిస్తుదని కోచ్ బల్జీత్ సింగ్ అన్నాడు.

### జట్టు

**గోల్ కీపర్స్:** బిచు దేవి ఖారిభం, కుష్బూ

**డిఫెండర్స్:** ఫిలిసియా టొప్పొ, గగన్‌దీప్ కౌర్, సలీమా టెటె, ప్రియాంక, సుమన్ దేవి తౌడమ్, ఇషికా చౌదరీ. **మిడ్ ఫీల్డర్స్:** మహిమా చౌదరీ, ప్రభ్‌లీన్ కౌర్, మారియానా కుజుర్, రీట్, బల్జీత్ కౌర్, ప్రీతి

**ఫార్వార్డ్ క్రీడాకారిణులు:** లాల్‌రెమ్ సియామి, షర్మిలా దేవి, ముంతాజ్ ఖాన్, జీవన్ కిషోరి టొప్పొ, అజ్మీనా కుజుర్, జ్యోతి.

### మాజీ టెస్ట్ అంపైర్ దోతీవాలా కన్నుమూత

**ముంబై:** మాజీ అంపైర్ దారా దోతీవాలా(85 ఏళ్లు) బుధవారం కన్నుమూశారు. 1986లో చెన్నై వేదికగా భారత్- ఆస్ట్రేలియా మధ్య సాగిన టెస్ట్‌మ్యాచ్‌కు దోతీవాలా అంపైర్‌గా వ్యవహరించాడు. 1930, అక్టోబర్ 30న జన్మించిన దోతీవాలా 1982 నుంచి 1987వరకు ఆరు టెస్టులకు అంపైర్‌గా పనిచేశాడు. వయోభారంతో దోతీవాలా తన నివాసంలో బుధవారం సాయంత్రం కన్నుమూశాడు అని అతని అల్లుడు ఆది మిస్త్రీ మీడియాకు తెలిపాడు.



Printed & Published by MOOTHA GOUTAM on behalf of Andhra Prabha Publications Ltd., and Printed at Andhra Prabha Publications Ltd., Part no 75, Opp: Time Hospital, Ashok Nagar, Vijayawada - 520010.
Editor: Mootha Goutam, Responsible for News selection under PRB ACT. RNI Regd No. 3464/59.